Email:prajamantalu@gmail.com
www.prajamantalu.com
ప్రజా మంటలు
సంపుటి : 4 సంచిక : 142
పేజీలు - 8 వెల- రూ 5:00
తెలంగాణ జాతీయ దినపత్రిక
ఎడిటర్ : సిహెచ్.వి. ప్రభాకర్ రావు
గురువారం 23, నవంబర్-2023

అధికారంలోకి వచ్చాక జాబ్ క్యాలెండర్



2లో..

Published From Jagithyal, Circulated to Jagtial, Jangaon,Jayashankar Bhoopalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak,Medchal, Nagarkurnool, Nalgonda, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla,Rangareddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal (Rural), Warangal (Urban), Yadadri Bhuvanagiri

ప్రజల చేతిలో విలువైన ఆయుధం ఓటు

- కాంగ్రెస్ పార్టీ 58 ఏళ్లు గోస పెట్టింది
- ఆర్ఎస్ పార్టీ పుట్టిందే తెలంగాణ కోసమే
- మహబూబ్‌నగర్ ప్రజా ఆశీర్వాద సభలో కేసీఆర్



మహబూబ్‌నగర్,నవంబర్22 : కాంగ్రెస్ అధికారంలోకి వస్తే 24 గంటల కరెంటును కాంగ్రెస్ కాకి ఎత్తుకుపోతుందని ముఖ్యమంత్రి కేసీఆర్ ఎద్దేవా చేశారు. మహబూబ్‌నగర్‌లో జరిగిన బీఆర్ఎస్ ప్రజా ఆశీర్వాద సభలో పాల్గొన్న కేసీఆర్.. తాను మహబూబ్‌నగర్ నుంచే ఎంపీగా ఉన్నప్పుడే తెలంగాణ సాధించామని గుర్తు చేసుకున్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే 24 గంటల కరెంటును కాంగ్రెస్ కాకి ఎత్తుకుపోతుందని బీఆర్ఎస్ అధినేత, సీఎం కేసీఆర్ ఎద్దేవా చేశారు. ధరణి పోర్టల్ తీసేస్తామని.. దాని స్థానంలో భూమేత తెస్తామని అంటున్నారని విమర్శించారు. మహబూబ్‌నగర్‌లో జరిగిన బీఆర్ఎస్ ప్రజా ఆశీర్వాద సభ లో కేసీఆర్ పాల్గొని.. ప్రసంగించారు. తాను మహబూబ్‌నగర్ నుంచే ఎంపీగా ఉన్నప్పుడే తెలంగాణ సాధించామని సీఎం కేసీఆర్ అన్నారు. పాలమూరు ప్రజలు వివేకవంతులన్నారు. ఉద్యమంలో భాగంగా మహబూబ్‌నగర్‌లో పోటీ చేస్తే.. గెలిపించారని హర్షించారు. ప్రజాస్వామ్యంలో ప్రజల చేతిలో ఉండే విలువైన ఆయుధం ఓటు మాత్రమేనని తెలిపారు. ఓటువేసే ముందు అభ్యర్థితో పాటు వారి పార్టీ చరిత్రను కూడా చూడాలని ఓటర్లకు సూచించారు. బీఆర్ఎస్ పార్టీ పుట్టిందే తెలంగాణ కోసమని చెప్పారు. తెలంగాణను కాంగ్రెస్ పార్టీ 58 ఏళ్ల పాటు గోసలు పెట్టిందన్నారు. తెలంగాణ రాగానే ఒక్కో సమస్యను పరిష్కరించుకుంటూ వచ్చామని పేర్కొన్నారు. తెలంగాణ రాగానే ఒక్కో సమస్యను పరిష్కరించుకుంటూ వచ్చామని.. ఆదాయం పెరుగుతున్న కొద్దీ.. సంక్షేమ పథకాలు పెంచుకున్నామని సీఎం కేసీఆర్ వివరించారు. మూడు కోట్ల మందికి కంటి పరీక్షలు చేయించి.. 80 లక్షల మందికి కళ్లద్దాలు ఇచ్చామన్నారు. రైతుబంధు) అనే పథకాన్ని పుట్టించిందే కేసీఆర్.. రైతులకు 24 గంటల నాణ్యమైన, ఉచిత విద్యుత్ ఇస్తున్నామని ఆనందం వ్యక్తం చేశారు. రైతులకు ఇస్తున్న ఈ 24 గంటల కరెంటు వృథా అని పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి అంటున్నారని దుయ్యబట్టారు. ధరణి పోర్టల్ తీసేస్తామని కాంగ్రెస్ నేతలు చెబుతున్నారు.. ధరణి తీసేస్తే.. రైతుబంధు ఎలా వస్తుందని సభకు విచ్చేసిన ఓటర్లను సీఎం కేసీఆర్ ప్రశ్నించారు. కాంగ్రెస్ గెలిస్తే.. రాష్ట్రంలో మళ్లీ దళారుల రాజ్యం కావడమని ధ్వజమెత్తారు. ఇప్పటికే పాలమూరు జిల్లాకు 5 మెడికల్ కాలేజీ లు వచ్చాయని చెప్పారు.

చరిత్ర సృష్టించే అవకాశం
ఇక్కడి ప్రజలది

- రేవంత్ నమ్ముకుంటే ఆగంకాక తప్పదు
- కామారెడ్డి,కొడంగ్‌లో తుక్కుగా ఓడించాలి
- రేవంత్, కాంగ్రెస్‌లను ఓడిస్తేనే దరిద్రం పోతది
- కొడంగల్ సభలో సిఎం కెసిఆర్ విమర్శలు



కొడంగల్,నవంబర్22 : రేవంత్ రెడ్డి లాంటి దొంగలతో రాష్ట్రానికి తీరని నష్టం జరుగుతందని., ఆయన ముఖ్యమంత్రి అయ్యేది లేదు..పొయేద్ది లేదని పీసీసీ చీఫ్ రేవంత్‌రెడ్డిపై సీఎం కేసీఆర్ నిప్పులు చెరిగారు. రేవంత్, కాంగ్రెస్ లాంటి వారిని తరిమితే తప్ప దరిద్రం వదలదని అన్నారు. కొడంగల్‌లో జరిగిన ప్రజా ఆశీర్వాద ఎన్నికల ప్రచార సభలో కేసీఆర్ మాట్లాడుతూ రేవంత్ టార్గెట్‌గా మండిపడ్డారు. కామారెడ్డిలో కూడా పోటీకి వచ్చాడని, అక్కడ తుక్కుతుక్కుగా ఓడించబోతున్నారని, ఇక్కడా ఓడిస్తేనే కొడంగల్ బాగుపడుతుందని అన్నారు. కొడంగల్‌లో రేవంత్ రెడ్డి పెద్ద భూకబ్జాదారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ధరణి తీసేస్తామంటున్నారు. రేవంత్ రెడ్డి కొడంగల్ ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు ఎలాంటి పనులు చేయలేదు. రేవంత్ నోరు తెరిస్తే గబ్బు. ఆయన టికెట్లు అమ్ముకున్నారని కాంగ్రెస్ నేతలే అంటున్నారు. తెలంగాణ ఉద్యమకారులపైకి రేవంత్ తుపాకీ పట్టుకొని వెళ్లారు. కాంగ్రెస్ నేతలకు వ్యవసాయం గురించి ఏమీ తెలియదు. రేవంత్ రెడ్డి ఏనాడైనా వ్యవసాయం చేశారా? పొలం దున్నారా? అందుకే ఇలా నోటికొచ్చినట్లు మాట్లాడుతున్నారని ధ్వజమెత్తారు. నీతి నియమం లేని వ్యక్తి రేవంత్ రెడ్డి. రూ.50 లక్షలతో ఎమ్మెల్యేలను కొంటూ పట్టుబడిన ఆయన తీరును ప్రజలంతా టీవీల్లో చూశారు. ఇవన్నీ చేసినా రేవంత్ రెడ్డి మళ్లీ సత్యహరిశ్చంద్రుడిలా మాట్లాడటం విడ్డూరంగా ఉంది. రేవంత్ సీఎం అవుతాడని ఓట్లేస్తే కొడంగల్ పరిస్థితి మళ్లీ మొదటికే వస్తుందని అన్నారు. కొడంగల్‌లో పనులన్నీ చేసి పెట్టే నరేందర్ రెడ్డి కావాలా? ఉత్త మాటలు చెప్పే రేవంత్ రెడ్డి కావాలా? ప్రజలే తేల్చుకోవాలని పిలుపు ఇచ్చారు.ఇప్పుడు కొడంగల్‌లో సరిపోలేదని.. కామారెడ్డిలో నాపై పోటీకి వస్తున్నారు. రేవంత్ రెడ్డిని కొడంగల్‌లో చిత్తుగా ఓడించాలి. నేనే సీఎం అనేవాళ్లు కాంగ్రెస్‌లో 15 మంది ఉన్నారు. అయినా కాంగ్రెస్ గెలిస్తే కదా.. రేవంత్ సీఎం అయ్యేది.

మిగతా 3లో..

ఓటమి భయంతో కాంగ్రెస్ దాడులు
షకీల్‌పై దాడి దుర్మార్గం: కవిత



నిజామాబాద్,నవంబర్22 : బోధన్‌లో బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి ఎమ్మెల్యే షకీల్, బీఆర్ఎస్ కార్యకర్తలపై కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల దాడిని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా కవిత మీడియాతో మాట్లాడుతూ...ఓటమికి భయపడే బీఆర్ఎస్ శ్రేణులపై కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు దాడులు చేస్తున్నారు. బీఆర్ఎస్ నేతలపై దాడి చేసిన వారిపై పోలీసులు కఠిన చర్యలు తీసుకోవాలి. 60 లక్షల గులాబీ సైన్యం ముందు మీరెంత. సత్తా కలిగిన బీఆర్ఎస్ కార్యకర్తలు దాడులను ప్రజాక్షేత్రంలో దీటుగా ఎదుర్కొంటారు. ఇలాంటి దాడులకు తెగబడితే కాంగ్రెస్ పార్టీకి ప్రజలే తగిన బుద్ధి చెబుతారని కవిత తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కాగా.. ఎడపల్లి మండలం సాటాపూర్ గేట్‌లో కాంగ్రెస్ నాయకులపై పోలీసులు స్వల్ప లాఠీచార్జ్ చేశారు. దీంతో ఎమ్మెల్యే షకీల్ ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్ కార్యకర్తలు తీవ్ర నిరసన వ్యక్తం చేశారు. దీంతో కాంగ్రెస్, బీఆర్ఎస్ నాయకుల మధ్య ఘర్షణ నెలకొంది. దీంతో అక్కడ తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. అయితే పోలీసులు మాత్రం కాంగ్రెస్ నేతలను అదుపులోకి తీసుకోవడంతో వారు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

ఆలోచించే ప్రతి ఒక్కరి ఓటు
గులాబీ పార్టీకే

- అన్ని వర్గాల వారు బీఆర్ఎస్ వైపు ఉన్నారు
- కాంగ్రెస్ హవా అనేది కేవలం అపోహ మాత్రమే
- యువతకు బీఆర్ఎస్ పట్ల పూర్తి విశ్వాసం
- విజయం సాధించిన వెంటనే ఉద్యోగాల భర్తీ
- జాబ్ క్యాలెండర్‌పై దృష్టి సారిస్తాం
- 80కి పైగా సీట్లతో మళ్లీ అధికారంలోకి బీఆర్ఎస్
- మీడియా ప్రతినిధులతో ఇష్టాగోష్టిలో కేటీఆర్



హైదరాబాద్,నవంబర్22 : రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో అన్ని వర్గాల వారు బీఆర్ఎస్ వైపు ఉన్నారని కేటీఆర్ ధీమా వ్యక్తం చేశారు. రాష్ట్రంలో ప్రస్తుతం కాంగ్రెస్ హవా నడుస్తోందన్నది కేవలం అపోహ మాత్రమే అన్నారు. యువతకు బీఆర్ఎస్ పట్ల పూర్తి విశ్వాసం ఉందన్నారు. ఎన్నికల్లో విజయం సాధించిన వెంటనే ఉద్యోగాల భర్తీ, జాబ్ క్యాలెండర్‌పై దృష్టి సారిస్తామని తెలిపారు. రాబోయే తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో యువత, మహిళలు, మైనార్టీలు సహా అన్ని వర్గాల వారు తమ వైపే ఉన్నారని కేటీఆర్ తెలిపారు. ఎన్నికల్లో 80కి పైగా సీట్లతో బీఆర్?ఎస్ మళ్లీ అధికారాన్ని కైవసం చేసుకుంటుందని ఆ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు, మంత్రి కేటీఆర్ విశ్వాసం వ్యక్తం చేశారు. పలు అంశాలపై మీడియా ప్రతినిధులతో కేటీఆర్ ఇష్టాగోష్టిగా మాట్లాడారు. కాంగ్రెస్ హవా అనేది ఉట్టి ప్రచారం మాత్రమే అన్న ఆయన.. అదంతా సామాజిక మాధ్యమాల్లో మాత్రమే సాధ్యం అని పేర్కొన్నారు. క్షేత్రస్థాయిలో బీఆర్ఎస్‌కు ప్రజల నుంచి పూర్తి మద్దతు ఉందన్న కేటీఆర్.. ఆలోచించే ప్రతి ఒక్కరూ గులాబీ పార్టీకే ఓటు వేస్తారని ధీమా వ్యక్తం చేశారు. ఆరెస్సెస్ మూలాలు ఉన్న పీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి బీజేపీ సిద్ధాంతాలను.. కాంగ్రెస్‌లో అమలు చేస్తున్నారని కేటీఆర్ ఆరోపించారు. ప్రధాని మోదీ గురించి రేవంత్ ఒక్కరోజు కూడా ఎందుకు విమర్శలు చేయడం లేదని ప్రశ్నించారు. కాంగ్రెస్, బీజేపీ రెండు ఒక్కటే అని కేటీఆర్? తెలిపారు. యువతకు ఉద్యోగ, ఉపాధి కల్పనకు కట్టుబడి ఉన్నామన్న

మిగతా 3లో..



బిజెపితో ఒరిగిందేమీ లేదు

- దేశానికి ఆ పార్టీ నష్టం చేస్తోంది
- అలంపూర్ సభలో ఖర్గే ఆరోపణలు

ఆలంపూర్,నవంబర్22 : సీఎం కేసీఆర్, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, ఎంఐఎం అధినేత అసదుద్దీన్ ఓవైసీ ముగ్గురు తోడు దొంగలేనని ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే వ్యాఖ్యానించారు. బిజెపితో దేశానికి ఒరిగిందేమీ లేకపోగా తీవ్ర అన్యాయాలు జరుగుతున్నాయని అన్నారు. బుధవారం నాడు ఆలంపూర్‌లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మల్లికార్జున ఖర్గే మాట్లాడుతూ...' తెలంగాణ ప్రజలు ఇచ్చే విజయ కానుకను భారతదేశం మొత్తం ప్రతిబింబిస్తుందన్నారు.. ఆలంపూర్ చాలా పవిత్రమైన ప్రాంతం.. కృష్ణ మరియు తుంగభద్రాల సంగమ ప్రాంతం. దేశంలో ఉన్న మూడు పత్రికల సుమారు 780 కోట్ల ఆస్తులను బీజేపీ ప్రభుత్వం జప్తు చేసింది. ఈ మూడు పత్రికలు నెహ్రూ సొంత ఆస్తి. నెహ్రూ స్థాపించిన ఈ మూడు పత్రికలు స్వతంత్ర పోరాటానికి ముఖ్య భూమికను పోషించాయని మల్లికార్జున ఖర్గే తెలిపారు. నిరుపేదలను ఆదుకోవడంలో బీజేపీ, బీఆర్ఎస్ నిర్లక్షం చేస్తున్నాయి. ఇందిరాగాంధీ నీ విమర్శిస్తున్నావు ఇందిరాగాంధీ ఎక్కడ.. మరి కేసీఆర్ ఎక్కడ.. ఫామ్ హౌస్‌లో కూర్చొని పరిపాలిస్తున్నావు. 2017లో ఇచ్చిన నీ హామీలు ఏమయ్యాయి..

మిగతా 3లో..

అధికారంలోకి వచ్చాక అసైన్డ్ భూములకు హక్కులు
దుబ్బాక ప్రచారంలో మంత్రి హరీష్ హామీ



సిద్దిపేట,నవంబర్22: బీఆర్ఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అసైన్డ్ భూములను పట్టా హక్కులు కల్పిస్తామని మంత్రి హరీష్ రావు అన్నారు. బీజేపీ ఎమ్మెల్యే రఘునందన్‌రావు ఇక్కడ రూపాయి పని చేయలేదు. ఢిల్లీ నుంచి ఏమీ తెలేదని మంత్రి హరీశ్ రావు విమర్శించారు. దుబ్బాక బీఆర్ఎస్ అభ్యర్థి కొత్త ప్రభాకర్ రెడ్డి గెలుపును కాంక్షిస్తూ బుధవారం దుబ్బాక, మిరుదొడ్డిలో నిర్వహించిన రోడ్ షోలో మంత్రి పాల్గొని మాట్లాడారు. బీజేపీ వాడు గెలిస్తే బోరుబాయి కాడ మోటర్ వస్తది అని అనాడే చెప్పాను. నిన్న కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్ రూ. 25 వేల కోట్లు ఇవ్వలేదని

మిగతా 3లో..

ప్రజానాడి



కెసిఆర్ పెద్ద కొడుకు సతీష్ అన్న - భారీ మెజారిటీతో గెలిపించాలి

- ముల్కనూరు లో కేటీఆర్ సుడిగాలి పర్యటన
- 24 గంటలు కరెంటు ఇచ్చే పార్టీ కావాలా? మూడు గంటలు ఇచ్చే పార్టీ కావాలా?
- పండ్లు ఇచ్చే చెట్టును వదిలి ముండ్ల చెట్టును పట్టుకుంటే ఏమవుతుందో ప్రజలు గ్రహించాలి
- కాంగ్రెస్ పై తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తిన కేటీఆర్





భీమదేవరపల్లి నవంబర్ 22 (ప్రజామంటలు) : హుస్నాబాద్ నియోజకవర్గంలో బిఆర్ఎస్ పార్టీ ప్రచారంలో జోరుగా ముందుకు సాగుతుంది. బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మంత్రి కేటీఆర్ ముల్కనూర్ లో సుడిగాలి పర్యటన చేశారు. ఈ సందర్భంగా సతీష్ బాబు మాట్లాడుతూ, హుస్నాబాద్ నియోజకవర్గ అభివృద్ధి బిఆర్ఎస్ తోనే సాధ్యమని మీ అందరి ఆశీర్వాదంతో భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. అనంతరం ఇనుగాల పెద్దిరెడ్డి మాట్లాడుతూ, కాంగ్రెస్, బిజెపిలు కల్లీబొల్లి కబుర్లు చెబుతున్నారని ఆగం కావద్దని ప్రజలకు పిలుపునిచ్చారు. మంచి మనసున్న సతీష్ బాబును గెలిపించి హుస్నాబాద్ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని కోరారు. ఈ సందర్భంగా మంత్రి కేటీఆర్ ప్రసంగిస్తూ కాంగ్రెస్ పై ప్రశ్నల వర్షం కురిపిస్తూ ఓటర్లను ప్రసన్నం చేశాడు. గతంలో ఎన్నడూ లేనివిధంగా రోడ్ షోలో కేటీఆర్ కాంగ్రెస్ పార్టీపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. కాంగ్రెస్ తో పాటు రేవంత్ రెడ్డి పై విమర్శలు గుప్పించారు. కాంగ్రెస్ పార్టీ ప్రజలను మోసం చేసేందుకు కొత్త హామీలతో ముందుకు వస్తుందని అన్నారు.

అధికారంలోకి వచ్చాక జాబ్ క్యాలెండర్

చౌటుప్పల్ సభలో కెటిఆర్ హామీ



భువనగిరి,నవంబర్22 : ఎన్నికల ఫలితాలు వెలువడిన తర్వాత జాబ్ క్యాలెండర్‌పై దృష్టి పెడుతామని మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు ప్రకటించారు. యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్‌లో బీఆర్ఎస్ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డికి మద్దతుగా ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మునుగోడు దుస్థితికి కారణమైన కాంగ్రెస్‌పై మండిపడ్డారు. 60 ఏళ్ల పాటు మనుగోడు ప్రజలను ఇబ్బందులకు గురి చేసింది ఎవరి ప్రశ్నించారు.గతంలో ఆ పార్టీకి 11 ఛాన్స్‌లు ఇచ్చినా ఏం చేశారంటూ మండిపడ్డారు. టీపీసీసీ అధ్యక్షుడు మూడు గంటలు పొలాలకు కరెంట్ చాలని చెబుతున్నాడని.. మరి మూడు గంటలు కరెంట్ సరిపోతుందో.. లేదో చెప్పాల్సింది ప్రజలేనన్నారు. కరెంటు కావాలో.. కాంగ్రెస్ కావాలో తేల్చుకోవాలన్నారు. మళ్లీ బీఆర్ఎస్ అధికారంలోకి వస్తే పింఛన్‌ను రూ.5వేలకు పెంచుతామన్నారు. సౌభాగ్యలక్ష్మి పథకం కింద 18ఏళ్లు నిండిన మహిళలకు రూ.3వేలు అందించనున్నట్లు తెలిపారు. అలాగే అసైన్డ్ భూముల ఉన్న వారికి యాజమాన్య హక్కులు కల్పించనున్నట్లు చెప్పారు. టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి బీజేపీ సిద్ధాంతాలను కాంగ్రెస్‌లో అమలు చేస్తున్నారన్నారు. ప్రధాని నరేంద్ర మోదీని ఒక్కసారి సైతం విమర్శించలేదన్నారు. కాంగ్రెస్ హవా అనేది సామాజిక మాధ్యమాల్లో ప్రచారం మాత్రమేనంటూ సెటైర్లు వేశారు. బీఆర్ఎస్ 80 సీట్లలో విజయం సాధించి అధికారంలోకి వస్తుందని స్పష్టం చేశారు. తొమ్మిదేళ్ల పాలనలో మైనారిటీలకు సీఎం కేసీఆర్ ప్రభుత్వం చాలా చేసిందని, వారి మద్దతు తమకే కుంటుందని పేర్కొన్నారు. రైతుబంధు రైతుల ఖాతాల్లో జమ చేసేందుకు అనుమతి ఇవ్వాలని ఈసీని రెండుసార్లు కోరామని కేసీఆర్ పేర్కొన్నారు. పీఎం కిసాన్ సమ్మాన్‌కు లేని అడ్డంకి రైతుబంధుకు ఎందుకు అంటూ ప్రశ్నించారు.

వేముల సమక్షంలో పలువురు చేరిక

బిఆర్ఎస్‌తోనే సంక్షేమం అన్న మంత్రి



నిజామాబాద్,నవంబర్22 : సీఎం కేసిఆర్ జనరంజక పాలన, బాల్కొండ నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్షితులై నియోజకవర్గంలోని వివిధ గ్రామాలకు చెందిన పలు పార్టీల నాయకులు, కార్యకర్తలు బాల్కొండ బీఆర్ఎస్ అభ్యర్థి, మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి సమక్షంలో బుధవారం బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి గులాబీ కండువాలు కప్పి మంత్రి పార్టీలోకి ఆహ్వానించారు. కాగా, బాల్కొండ నియోజకవర్గంలోని అన్ని గ్రామాల నుంచి పలు కుల సంఘాలు, యువజన సంఘాలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి ఎన్నికల్లో మంత్రి వేములకు సంపూర్ణ మద్దతు తెలుపుతూ ఏకగ్రీవ తీర్మానాలు చేస్తున్నారు.ందులో భాగంగా? వేల్పూర్ మండల కేంద్రానికి చేసిన కేసీఆర్ కాలనీ, వెంకటాపూర్ యాదవ సంఘం సభ్యులు ఏకగ్రీవ తీర్మానం చేశారు. అభివృద్ధి ప్రదాత వేముల ప్రశాంత్ రెడ్డికే మా ఓటు అంటూ ముక్త కంఠంతో నినదించారు. అందుకు సంబంధించిన తీర్మాన పత్రాలు మంత్రికి అందజేశారు. తనకు మద్దతుగా ఏకగ్రీవ తీర్మానం చేయడం పట్ల మంత్రి వేముల వారికి ధన్యవాదాలు తెలియజేశారు.

యూపీ తరహాలో తెలంగాణలోనూ బీఎస్పీని ఆదరించాలి

ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్‌ను ముఖ్యమంత్రిని చేయాలి

బీఎస్పీ జాతీయ అధ్యక్షురాలు మాయావతి



హైదరాబాద్,నవంబర్22 : ఉత్తర్‌ప్రదేశ్ తరహాలో తెలంగాణలోనూ బీఎస్పీని ఆదరించాలని ఆ పార్టీ జాతీయ అధ్యక్షురాలు మాయావతి రాష్ట్ర ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. సూర్యాపేటలో ఏర్పాటు చేసిన భారీ బహిరంగ సభలో పాల్గొన్న మాయవతి.. బీఎస్పీని గెలిపించి ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్‌ను ముఖ్యమంత్రిని చేయాలని ఓటర్లకు సూచించారు. రాష్ట్రంలో ఎన్నికల ప్రచారానికి ఇంకా వారం రోజులే గడువు ఉండడంతో.. రాజకీయ పార్టీలన్ని ప్రచారాన్ని ముమ్మరం చేశాయి. ప్రతి నాయకుడు ఇంటి ఇంటికి వెళ్లి ఓట్లు వేయాలని అభ్యర్థిస్తున్నారు. జాతీయ పార్టీ నాయకులు రాష్ట్రంలో ఎన్నికల ప్రచారంలో మునిగిపోయారు. బీఎస్పీ జాతీయ అధ్యక్షురాలు మాయావతి సూర్యాపేటలో నిర్వహించిన ఆ పార్టీ బహిరంగ సభలో పాల్గొన్నారు. ఉత్తరప్రదేశ్ మాదిరి తెలంగాణలో కూడా బహుజన సమాజ్ పార్టీని ఆదరించాలని మాయావతి కోరారు. అసెంబ్లీ ఎన్నికల్లో బీఎస్పీని గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. కొన్ని పార్టీలు ఎన్నికల మేనిఫెస్టోలు ప్రకటించినా.. వాటిని అమలు చేయట్లేదని విమర్శించారు. అంబేద్కర్, కాన్షీరామ్ కలలను మనం సాకారం చేయాలని గుర్తు చేశారు. బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ ఐపీఎస్‌ను వదిలి.. ప్రజల సేవ కోసం వచ్చారని తెలిపారు. పార్టీని గెలిపించి.. ఆయనను ముఖ్యమంత్రిని చేయాలని సూచించారు. బీఎస్పీని దక్షిణాదిలోనూ విస్తరించేందుకు ప్రయత్నిస్తున్నామని పేర్కొన్నారు. తెలంగాణ ప్రజలు విమూత్న తీర్పు ఇస్తారని ఆశిస్తున్నానని అన్నారు.

రాజేష్ పైలట్ లేరు.. అందుకు కాంగ్రెస్ అతని కుమారుడిని శిక్షిస్తోంది

ప్రధాని నరేంద్రమోడీ



రాజస్థాన్,నవంబర్22 : రాజస్థాన్ అసెంబ్లీ ఎన్నికలు ఈ నెల 25న జరగబోతున్నాయి. దీంతో అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బీజేపీలు రాష్ట్రవ్యాప్తంగా విస్తృత పర్యటన చేస్తున్నాయి. ఈ సారి అధికారమే ధ్యేయంగా బీజేపీ వ్యూహాత్మకంగా వ్యవహరిస్తోంది. ప్రధాని నరేంద్రమోడీతో పాటు కీలక నేతలు ప్రచారంలో పాల్గొంటున్నారు. రాజస్థాన్ రాష్ట్రంలో కాంగ్రెస్ అవినీతి చేసిందని, తాము అధికారంలోకి వస్తే అన్నీ బయటకు తీసుకువస్తామని ప్రజలకు హామీ ఇస్తున్నారు. ఇదిలా ఉంటే బుధవారం రోజు ప్రధాని నరేంద్రమోడీ ఆ రాష్ట్రంలోని భిల్వారాలోని షాపురాలో జరిగిన బహిరంగ సభలో పాల్గొన్నారు. కాంగ్రెస్ పార్టీలో వర్గపోరును ఉద్దేశిస్తూ కీలక వ్యాఖ్యలు చేశారు. సచిన్ పైలెట్‌పై కాంగ్రెస్ పార్టీ ద్వేషాన్ని పెంచుకుందని, కాంగ్రెస్ చరిత్ర మీకు తెలుసని, పార్టీలో తప్పుడు చర్యలకు వ్యతిరేకంగా ఎవరు గొంతు పెంచినా ఢిల్లీ హైకమాండ్ వల్ల రాజకీయంగా నష్టపోతారని ప్రధాని ఆ పార్టీపై విమర్శలు గుప్పించారు. రాజేష్ పైలట్ ఒక్కసారి మాత్రమే కాంగ్రెస్‌కి వ్యతిరేకంగా మాట్లాడారని, అది కూడా కాంగ్రెస్ అభ్యున్నతి కోసమని, కానీ పార్టీ ఇప్పటి వరకు సచిన్ పైలట్‌ని శిక్షిస్తోందని, రాజేష్ పైలట్ ఇక లేరు, కానీ ఆయన కొడుకు సచిన్ పైలట్ పట్ల కాంగ్రెస్ ద్వేషం ప్రదర్శిస్తోంది" అని ప్రధాని మోడీ అన్నారు.సోనియా గాంధీని ప్రధానిగా ప్రతిపాదించడంపై ఆ పార్టీ నాయకుల్లో ఒకరైన దివంగత రాజేష్ పైలట్ అభ్యంతరం వ్యక్తం చేశారు. 1996లో కాంగ్రెస్ చీఫ్ పదవి కోసం సీతారాం కేసరిపై పోటీ చేసిన ఇద్దరు నేతల్లో రాజేష్ పైలట్ ఒకరు. ఈ ఎన్నికల్లో ఆయనతో పాటు శరద్ పవార్ కూడా ఓడిపోయారు. రాజేష్ పైలట్ 2000లో మరణించారు. ఆయన కుమారుడు సచిన్ పైలట్ 2004లో రాజకీయాల్లోకి వచ్చారు. రాజస్థాన్‌లో 2018లో కాంగ్రెస్ విజయం సాధించిన తర్వాత పైలట్, సీఎం అశోక్ గెహ్లాట్ మధ్య విభేదాలు బయటపడ్డాయి. 2020లో సచిన్ పైలట్ తిరుగుబాటు సీఎం గెహ్లాట్ ప్రభుత్వాన్ని పతనం అంచుకు తీసుకువచ్చింది.

బలిదానాలతో ఏర్పడ్డ తెలంగాణలో అవినీతి

అవినీతి రహిత తెలంగాణ రావాలి

వరంగల్ ఎన్నికల ప్రచారంలో పవన్ ఆవేదన



హన్మకొండ,నవంబర్ 22 : బలిదానాలపై ఏర్పడిన తెలంగాణ ఇంత అవినీతిమయం కావడం బాధాకరమని జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నికల ప్రచారం సందర్భంగా బుధవారం వరంగల్‌లో ఏర్పాటు చేసిన విజయ సంకల్ప సభకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. 12 వందల మంది అమరవీరుల స్ఫూర్తితో తెలంగాణ నుంచి పుట్టిన పార్టీ అధికారంలో ఉండాలని ఆకాంక్షించానని చెప్పారు. ప్రభుత్వాన్ని ఎందుకు విమర్శించలేదని అంటున్నారని చెప్పారు. అవినీతి రహిత సామాజిక తెలంగాణ కావాలని పవన్ కళ్యాణ్ అన్నారు. 2009లోనే ఈ ఆకాంక్షతో ఉన్నానని ప్రజాయుద్ధం నౌక, గాయపడ్డ ప్రజల పాట గద్దర్‌తోఈ విషయాలు చర్చించానని వివరించారు. అప్పుడే ఆదిలాబాద్ మారుమూల తండాలలో పరిస్థితిని చూసి తల్లడిల్ల అని వివరించారు. కాకపోతే ఆరోజు సాధ్యం కాలేదని చెప్పారు.తెలంగాణలో అవినీతి ఏ స్థాయిలో ఉందో మీకు తెలుసన్నారు. కాళోజి, దాశరధి తనకు స్ఫూరిదాయకమన్నారు. ఆంధ్రాలో ఎలా తిరుగుతాను తెలంగాణలో అలా తిరుగుతానని హామీ ఇచ్చారు.తెలంగాణలో అవినీతి ఏ స్థాయిలో ఉందో మీకు బాగా తెలుసు, బలిదానాలతో ఏర్పడిన రాష్ట్రంలో ఇంత అవినీతి జరగడం దారుణమన్నారు.మొన్ననే పార్టీ మారిన ఒక నాయకుడు బహిరంగంగానే మాట్లాడుతూ తెలంగాణలో 6? నుంచి 8? పర్సంటేజ్ ఇస్తున్నామని నాయకుడు చెప్పడం బాధాకరమని అన్నారు. తెలంగాణ గురించి మాట్లాడితే నా రోమం రోమం నిక్కబడుతుంది, నాలో గుండె ధైర్యం పెరుగుతుందని పవన్ కళ్యాణ్ అన్నారు. అందుకే తెలంగాణకు మద్దతు ఇచ్చానని చెప్పారు. ఏపీలో రౌడీలు రాజ్యమేలుతున్నా, గుండాలు బెదిరిస్తున్నా, డబ్బు లేకపోయినా అంతమందిని తట్టుకొని నిలబడుతున్నా నంటే, ఏ బలం లేకపోయినా గుండె ధైర్యంతో పోరాటం చేసే స్ఫూర్తిని తెలంగాణ నుంచే నేర్చుకుంటున్నాను... నా పోరాటానికి తెలంగాణ యువత అండగా ఉంటుందన్నారు. తెలంగాణ అమరవీరులు, పోరాట యోధుల మీద గౌరవం, నాలుగు కోట్ల ప్రజల మీద గౌరవంతో దశాబ్ద కాలం పాటు నోరు విప్పలేదన్నారు. ఉగ్రవాదానికి వ్యతిరేకంగా పోరాడే ప్రధానమంత్రికి, దేశ ఆర్థిక శక్తిని 10వ స్థానానికి తీసుకెళ్లిన ప్రధానమంత్రి పై నాకు అపార గౌరవమని పవన్ కళ్యాణ్ అన్నారు. ఆంధ్రాలో అధికార పార్టీల ప్రశ్నిస్తున్న వాణ్ణి తెలంగాణలో మార్పు కోరుకుంటానన్నారు. బీసీలు ముఖ్యమంత్రి కావాలని కోరారు. బీసీ ముఖ్యమంత్రి కావాలని కోరుకునే వారిలో తాను ఒక్కడినన్నారు. తెలంగాణలో జనసేన ఉంటుందని.. తెలంగాణలో బీజేపీతో కలిసి పనిచేస్తామని వెల్లడించారు. తెలంగాణ పోరాట స్ఫూర్తితోనే జనసేన స్థాపించామని తెలిపారు. 2009లో స్థాపించిన పార్టీ ఎన్నో ఆటుపోట్లను తట్టుకుని నిలబడటానికి తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటమే కారణమని చెప్పుకొచ్చారు. నాడు తెలంగాణకు మద్దతు ఇచ్చిన వారిలో తాను ఒకడిని అని అన్నారు. బీజేపీ అభ్యర్థులు రావుపద్మ, ప్రదీప్ రావును గెలిపించాలని కోరారు. సమస్యలొస్తే తాను అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. తెలంగాణలో దళిత ముఖ్యమంత్రిని చూడలేకపోయామని.. బీసీ ముఖ్యమంత్రినైనా చూడాలని అందుకే బీజేపీతో కలిసినట్లు తెలిపారు. జనసేన - బీజేపీ అభ్యర్థులను గెలిపించాలని పవన్ కళ్యాణ్ కోరారు. అద్భుతాలు చేస్తానని చెప్పనుగానీ మోడీ ప్రవేశపెట్టిన పథకాలను వినియోగించుకునేందుకు సిద్ధం కావాలన్నారు. గెలిచిన ప్రజాప్రతినిధులతో పని చేయించుకోవడానికి కృషి చేయాలన్నారు. తెలంగాణలో బీసీ ముఖ్యమంత్రిని చేసుకునే అవకాశం నరేంద్ర మోడీ వల్ల వచ్చిందని, దాన్ని వినియోగించుకోవాలన్నారు.

ఎమ్మెల్యేల అభ్యర్థుల్లో అధికుల్లో నేర చరితులే

- 360 మందిలో 226మందిపై వివిధ కేసులు
- ఫోరమ్ ఫర్ గుడ్ గవర్నెన్స్ ప్రకటన

హైదరాబాద్,నవంబర్22 : అసెంబ్లీ ఎన్నికల బరిలో పోటీచేస్తున్న ప్రధాన పార్టీల అభ్యర్థుల్లో నేర చరితులే ఎక్కువ సంఖ్యలో ఉన్నారు. మొత్తం 119 అసెంబ్లీ స్థానాల్లో కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్, ఎంఐఎం పార్టీలకు చెందిన అభ్యర్థులు 360 మంది పోటీచేస్తున్నారు. వీరిలో 226 మంది నేరచరిత్ర గలవారేనని ఫోరమ్ ఫర్ గుడ్ గవర్నెన్స్ ప్రకటించింది. ఎన్నికల సందర్భంగా ఆయా పార్టీల అభ్యర్థులు దాఖలు చేసిన అఫిడవిట్లలోని నేరచరిత్రను పరిగణనలోకి తీసుకున్నారు. ఇతర పార్టీల్లోని అభ్యర్థులపైనా చిన్నా, చితకా కేసులు ఉన్నా, ప్రధాన పార్టీల అభ్యర్థులపైనే ఎక్కువ కేసులు ఉన్నాయి. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ప్రతిపక్షాలపై పెట్టిన కేసులే అధికంగా ఉన్నట్లు గణాంకాలు చెప్తున్నాయి. అదే సమయంలో బీఆర్ఎస్ అభ్యర్థులపై గతంలో పెట్టిన కేసులు కూడా ఉన్నాయి. కాంగ్రెస్‌పార్టీ 118 స్థానాల్లో పోటీ చేస్తోంది. ఈ అభ్యర్థుల్లో 84 మందిపై క్రిమినల్ కేసులు ఉన్నాయి. ఆ తర్వాతి స్థానంలోని బీజేపీ 111 స్థానాల్లో పోటీచేస్తుంది. ఆ అభ్యర్థుల్లో 78 మంది పై క్రిమినల్ కేసులు ఉన్నాయి. ఇక 12 స్థానాల్లోనే పోటీచేస్తున్న ఎంఐఎంపార్టీలో ఆరుగురిపై క్రిమినల్ కేసులు ఉన్నాయి. అధికార బీఆర్ఎస్ పార్టీ 119 స్థానాల్లో పోటీచేస్తుండగా, వారిలో 58 మంది పై క్రిమినల్ కేసులు ఉన్నాయి. వీరిలో అనేకమందిపై ఏండ్ల తరబడి కేసులు కోర్టుల్లో పెండింగ్‌లో ఉన్నాయి. బీఆర్ఎస్‌లో కరీంనగర్ స్థానం నుంచి పోటీ చేస్తున్న మంత్రి గంగుల కమలాకర్‌పై అత్యధికంగా పది క్రిమినల్ కేసులు ఉన్నాయి. ఆ తర్వాతి స్థానం గజ్వేల్, కామారెడ్డి నుంచి పోటీచేస్తున్న ముఖ్యమంత్రి కే చంద్రశేఖరరావుపై 9 క్రిమినల్ కేసులు ఉన్నాయి. సీఎం కేసీఆర్ కుమారుడు, రాష్ట్ర మంత్రి, సిరిసిల్ల అభ్యర్థి కే తారక రామారావుపై 8 క్రిమినల్ కేసులు ఉన్నాయి. ఆ తర్వాత వరుసగా ఒక్కోక్కరిపై ఐదు క్రిమినల్ కేసులు నమోదైన వారిలో నర్సాపూర్ అభ్యర్థి వాకిటి సునీత, మహేశ్వరం అభ్యర్థి, రాష్ట్ర మంత్రి పీ సబితా ఇంద్రారెడ్డి, హూజూర్‌నగర్ అభ్యర్థి శానంపూడి సైదిరెడ్డి ఉన్నారు. బీఆర్ఎస్ పార్టీకి చెందిన 58 మంది అభ్యర్థులపై 120 కేసులు నమోదై ఉన్నాయి. కాంగ్రెస్‌పార్టీ తరపున పోటీచేస్తున్న 84 మంది అభ్యర్థులపై మొత్తం 540 కేసులు నమోదై ఉన్నాయి. వీటిలో అత్యధికంగా ఆపార్టీ రాష్ట్ర శాఖ అధ్యక్షులు రేవంత్‌రెడ్డిపై 89 క్రిమినల్ కేసులు ఉన్నాయి. వీటిలో అత్యధికం బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే ఉన్నాయి. ఆ తర్వాత ఖానాపూర్ నియోజకవర్గం నుంచి పోటీచేస్తున్న ఆపార్టీ అభ్యర్థి వెడ్మా బొజ్జుపై 52కేసులు ఉన్నాయి. మంచిర్యాల నుంచి పోటీచేస్తున్న కొక్కిరాల ప్రేంసాగర్‌రావుపై 32 క్రిమినల్ కేసులు నమోదయ్యాయి. బీజేపీ తరపున పోటీచేస్తున్న అభ్యర్థుల్లో 78 మందిపై 549 క్రిమినల్ కేసులు నమోదై ఉన్నాయి. ఆపార్టీ అభ్యర్థిగా గోషామహల్ నుంచి పోటీచేస్తున్న రాజాసింగ్‌పై 89 క్రిమినల్ కేసులు ఉన్నాయి. ఆ తర్వాత కరీంనగర్ నుంచి పోటీచేస్తున్న బండి సంజరుకుమార్‌పై 59 కేసులు, బోథ్ నుంచి పోటీచేస్తున్న సోయం బాపూరావుపై 55 కేసులు నమోదై ఉన్నాయి.

కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ఆరు నెలలకో సీఎం

- కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ఆరు నెలలకో సీఎం
- బీసీని ముఖ్యమంత్రిని చేస్తాం
- ప్రకటించే దమ్ము కాంగ్రెస్ కు ఉందా?
- కేటీఆర్ సీఎం అవుతాడని కేసీఆర్ కలలు కంటున్నారు
- డబుల్ ఇంజిన్ సర్కారుతోనే తెలంగాణ అభివృద్ధి
- బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి



హైదరాబాద్,నవంబర్22 : రాష్ట్రంలో ఎన్నికల ప్రచారంలో మరింత జోరుగా చేయనున్నామని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి తెలిపారు. రాష్ట్రంలో బీజేపీ అభ్యర్థుల తరుపున ప్రచారం చేసేందుకు జాతీయ నాయకులు రాష్ట్రానికి రానున్నారని.. వారు పాల్గొనే బహిరంగ సభల వివరాలను వెల్లడించారు. అనంతరం బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలపై పలు విమర్శలు చేశారు. రాష్ట్రంలో ఎన్నికల ప్రచారాన్ని మరింత ఉధృతం చేస్తామని.. ప్రధాని మోదీ, కేంద్ర మంత్రి అమిత్ షా, జేపీ నడ్డా, ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్య నాథ్ ప్రచారంలో పాల్గొంటారని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి తెలిపారు. రాష్ట్రంలో మోదీ మూడు రోజుల పాటు ఎన్నికల ప్రచారంలో పాల్గొంటారని అన్నారు. ఈ నెల 25, 26, 27 తేదీల్లో తుప్రాన్, నిర్మల్, కామారెడ్డి, మహేశ్వరం, కరీంనగర్, మహబూబ్ బాద్ జిల్లాల్లో నిర్వహించే బహిరంగ సభలకు రానున్నారని చెప్పారు. అనంతరం హైదరాబాద్‌లో నిర్వహించే రోడ్? షో)కు హాజరవుతారని పేర్కొన్నారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి కాంగ్రెస్, బీఆర్ఎస్‌లపై ధ్వజమెత్తారు. బీసీని ముఖ్యమంత్రిని చేస్తామని ప్రకటించే దమ్ము కాంగ్రెస్(కు ఉందా అని ప్రశ్నించారు. కేసీఆర్ తన కుమారుడు సీఎం అవుతాడని కలలు కంటున్నారని ఎద్దేవా చేశారు. తెలంగాణ అభివృద్ధి చెందాలంటూ రాష్ట్రంలో డబుల్ ఇంజిన్ సర్కారు రావాలని.. ప్రజలు బీజేపీకి అవకాశం ఇస్తారని భావిస్తున్నట్లు తెలిపారు. కేసీఆర్ కుటుంబానికి అబద్దాలు చెప్పడం వెన్నతో పెట్టిన విద్యగా పేర్కొన్నారు. రీజినల్ రింగ్ రోడ్డు ఎందుకు ఆలస్యమవుతుందో కేసీఆర్ చెప్పాలన్నారు. 2014 హామీకి కట్టుబడి బీఆర్ఎస్ అధికారంలోకి వస్తే దళితుడిని ముఖ్యమంత్రిని చేస్తుందా అని ప్రశ్నించారు. ఒక మహిళా కేంద్రమంత్రిపై అనుచిత వ్యాఖ్యలు చేయడాన్ని ఘాటుగా విమర్శించారు. రాష్ట్రంలో బీజేపీకి రోజు రోజుకు ప్రజల నుంచి ఆదరణ పెరుగుతోందని కిషన్‌రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. కేసీఆర్ కుటుంబ పాలనకు వ్యతిరేకంగా ప్రజలు ఏకమవుతున్నారన్నారు. బీసీ సంఘాలు కలిసి తమ పార్టీకు మద్దతు ఇస్తున్నాయని చెప్పారు. బీసీ వర్గాల ఆకాంక్షలకు విరుద్ధంగా బీఆర్ఎస్ సర్కారు పని చేస్తోందని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ సామాజిక న్యాయం కోసం పని చేయలేదని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ అనేక రకాలుగా ఈ రాష్ట్రాన్ని దోచుకుందని మండిపడ్డారు. కర్ణాటక తరువాత తెలంగాణలో గెలుస్తామని కలలు కంటోందని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ పార్టీకి తెలంగాణ ప్రజలు అవకాశం ఇవ్వరు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ఆరు నెలలకు ఒక ముఖ్యమంత్రి మారుతారు. బొగ్గు నుంచి హెలికాప్టర్ల వరకు కాంగ్రెస్ కుంభకోణాలకు పాల్పడింది. తెలంగాణ అభివృద్ధి చెందాలంటే రాష్ట్రంలో డబుల్ ఇంజన్ సర్కారు రావాలి. రీజినల్ రింగ్ రోడ్డు ఎందుకు ఆలస్యం అవుతుంది కేసీఆర్ చెప్పాలి. మహిళా కేంద్ర మంత్రిని అనుచిత వ్యాఖ్యలు చేయడం మంచిది కాదని అన్నారు.

గందరగోళంగా ఓటర్ల జాబితా!

తప్పుల తడకగా ఓటరు లిస్టు

లిస్టు గజిబిజితో ఓటర్లకు తప్పని తిప్పలు

హైదరాబాద్,నవంబర్22 : రాష్ట్రంలో శాసనసభ ఎన్నికల సందర్భంగా విడుదల చేసిన ఓటర్ల జాబితా గందరగోళంగా మారింది. ఓవైపు ఓటర్ల జాబితాలో పేర్లు లేక కొందరు.. మరోవైపు ఒకే కుటుంబంలోని ఓట్లు వేర్వేరు పోలింగ్ కేంద్రాల్లో ఉన్నవారు మరికొందరు. వెరసి ఓటరు జాబితా ప్రక్షాళన తప్పుల తడకగా మారిందనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. శాసనసభ ఎన్నికల సందర్భంగా.. ఎంత ప్రక్షాళన చేసినా ఓటరు జాబితా తప్పుల తడకగానే ఉందనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఓటరు స్లిప్పుల పంపిణీలో భాగంగా లోపాలు అడుగడుగునా వెలుగులోకి వస్తున్నాయి. దాదాపు ప్రతి పోలింగ్ కేంద్రంలో సమస్యలు ఉత్పన్నమవుతున్నాయి. ఎన్నికలకు సమయం సమీపిస్తుండటంతో.. సమస్య ఇదంటూ ఓటర్లు ఒక్కొక్కరుగా బయటకు వస్తున్నారు. ఓ ఇంట్లో ఐదుగురు ఓటర్లుంటే.. మూడు పోలింగ్ కేంద్రాలకు వెళ్లి ఓట్లు వేయాల్సి వస్తోందని ఎల్బీనగర్ నియోజకవర్గ ఓటర్లు గగ్గోలు పెడుతున్నారు. తమ ఓట్లు గల్లంతయ్యాయని, బతికుండగానే రద్దు చేశారని చింతలబస్తీ ఓటర్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దాని వల్ల ఏం జరుగుతుందంటే.. ఈనెల 30న జరిగే పోలింగ్ రోజున .. ఓ ఇంట్లోని ఓటర్లందరూ ఒకే పోలింగ్ కేంద్రంలో వేయవచ్చని అధికారులు ప్రకటించారు. కానీ వేర్వేరు పోలింగ్ కేంద్రాలకు వెళ్లాల్సి వస్తే కొందరు బద్దకించి ఓటు వేసేందుకు వెళ్లకపోవచ్చని అధికారులు అభిప్రాయపడ్డారు. మరోవైపు.. 2018 ఎన్నికల్లో మేడ్చల్, హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాల్లోని 6 లక్షల ఓటర్లకు ఈ సమస్య ఉండేదని .. అందులో హైదరాబాద్‌లోనే ఒక కుటుంబం లేదా ఒక అపార్ట్‌మెంట్‌లో ఉండి ఇలాంటి సమస్య ఎదుర్కొంటున్న వారు 4 లక్షల మంది ఉన్నట్లు అధికారులు లెక్క తేల్చారు. అప్పట్నుంచి జరిగిన ఓటరు సవరణల్లో తప్పిదాలను సరిదిద్దామని తెలిపారు. కానీ క్షేత్రస్థాయిలో మాత్రం సమస్యలు అలాగే ఉన్నాయి. మూడు జిల్లాల పరిధిలో 7,000 ల పోలింగ్ కేంద్రాలు ఉన్నాయి. దీనికి ఏడువేల మంది బీఎల్ఓ (బూత్ లెవల్ ఆఫీసర్)లు ఉంటారు. వీరిలో చాలామంది నిరక్షరాసులు. ఈ క్రమంలో ఓటరు దరఖాస్తుల పరిశీలన, జాబితా సవరణ సవ్యంగా జరగలేదు. ఓవైపు ఇష్టానుసారంగా ఓటర్లను చేర్చారు. మరోవైపు ఓటర్లను తొలగించారు. ఒక కుటుంబం, అపార్ట్‌మెంట్ల ఓటర్లను ఒకే పోలింగ్ కేంద్రంలోకి మార్చేందుకు ఫారం-8 నింపాలి. ఓటరు స్వయంగా దరఖాస్తు చేసుకుంటే అధికారులు విచారించి ఆమోదం తెలుపుతారు.

తెలంగాణలో పతంజలి భారీ ప్రాజెక్టు

- పతంజలి యోగా పీఠ్ విస్తరణ ప్రణాళికలను ప్రకటించిన సంస్థ

హైదరాబాద్,నవంబర్22 : తెలంగాణలో త్వరలో భారీ ప్రాజెక్టులు చేపట్టనున్నట్లు పతంజలి సంస్థ తెలిపింది. పతంజలి యోగా పీఠ్ విస్తరణ ప్రణాళికలను ప్రకటించింది. అలోపతి వైద్యులు నయం చేయలేని రోగాలను.. ఆయుర్వేదంతో నయం చేసినట్లు ఈ సందర్భంగా బాబా రామ్‌దేవ్ తెలిపారు. దక్షిణ భారత్‌లో పతంజలిని విస్తరించాలని ప్రణాళికలు సిద్ధం చేసుకున్నట్లు పంతంజలి యోగా పీఠ్ సహవ్యవస్థాపకుడు బాబా రామ్‌దేవ్ తెలిపారు. త్వరలో తెలంగాణ, కర్ణాటక పరిసర రాష్ట్రాల్లో పెద్ద ప్రాజెక్టులు ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు. దీనివల్ల ఉపాధి అవకాశాలు ఏర్పడటమే కాకుండా యోగా, ఆయుర్వేదం ద్వారా ప్రజలకు ఆరోగ్యంపై అవగాహన వస్తుందన్నారు. మంగళవారం.. ఆచార్య బాలకృష్ణతో కలిసి బాబా రామ్‌దేవ్ మీడియాతో మాట్లాడారు. 5 కోట్ల మంది రోగాలు నయం తాము ఇప్పటివరకు తాము చేసిన 3వేల అధ్యయనాల్లో.. చనిపోయిన కణాలను యోగా, ఆయుర్వేదం ద్వారా పునరుజ్జీవింపజేయవచ్చని తేలినట్లు బాబా రామ్‌దేవ్ చెప్పారు. కణాలతోపాటు శరీరంలోని వ్యవస్థలను బాగు చేయగలమన్నారు. ఇప్పటివరకు తీవ్రమైన వ్యాధులతో బాధపడుతున్న 5కోట్ల మందికి రోగాలు నయం చేసినట్లు తెలిపారు. అలోపతి వైద్యులు వారి రోగాన్ని నయం చేయలేమని చెప్పినట్లు బాబా రామ్?దేవ్ పేర్కొన్నారు. ఇప్పటివరకు మందులకే ఆధారాలు లేవు. యోగంలో ఆ విషయం గురించి ఎవరూ ఆలోచించ నేలేదు. కణాలను రిపేర్ చేయటంతోపాటు పునరుజ్జీవింపజేసి రోగాన్ని నయం చేయాలి. కాలేయ కణాలను రిపేర్ చేస్తే కాలేయ సంబంధిత ప్యాటీ లివర్, హెపటైటీస్‌ను నయం చేయవ చ్చు. ఇది మేం రోజూ చేసే పని. మూత్రపిండాల కణాలను రిపేర్ చేయటంతోపాటు పునరుజ్జీవింపజేయవచ్చు. అప్పుడు మూత్రపిండాలు, కాలేయ మార్పిడి అవసరమే ఉండదు. గుండెకణాలను పునరుజ్జీవింపజేస్తే పేస్ మేకర్ అవసరం ఉండదు. హార్ట్ బ్లాకేజ్‌ను రివర్స్ చేస్తే యాంజియో ప్లా

ఆలోచించే ప్రతి ఒక్కరి ఓటు గులాబీ పార్టీకే

ఆయన..ఇప్పటికేభారీగాఉద్యోగ నియామకాలు చేపట్టామని,వెబ్ సైట్‌లో అన్ని వివరాలు పొందుపరిచినట్లు వివరించారు. హామీలో ఇచ్చిన వాటికంటే ఎక్కువ ఉద్యోగాలు భర్తీ చేశామని చెప్పారు. యువతకు తమ పట్ల విశ్వాసం ఉందని కేటీఆర్ తెలిపారు. ఎన్నికల ఫలితాలు రాగానే ఉద్యోగాల భర్తీ, జాబ్ క్యాలెండర్‌పై దృష్టి సారిస్తామని అన్నారు. తొమ్మిది న్నరే ళ్లలో మైనార్టీలకు చాలా చేశామని, వారి మద్ధతు తమకే ఉంటుందని కేటీఆర్ ధీమా వ్యక్తం చేశారు. రైతుబంధు చెల్లింపులకు అనుమతించాలని ఈసీని ఇప్పటికే రెండు సార్లు కోరినట్లు తెలిపారు. రైతుబంధు చెల్లింపులకు వెంటనే అనుమతి ఇవ్వాలన్న ఆయన.. పీఎం కిసాన్ సమ్మాన్ నిధి(విడుదలకు లేని అడ్డంకి రైతుబంధుకు ఎందుకని ప్రశ్నించారు. ఈసీ అనుమతించకపోతే ఎన్నికల ఫలితాలు వచ్చిన వెంటనే రైతుబంధు చెల్లింపులు చేస్తామని కేటీఆర్ తెలిపారు.

చరిత్ర సృష్టించే అవకాశం ఇక్కడి ప్రజలది

రేవంత్ సీఎం అవుతాడని ఓట్లేస్తే కొడంగల్ పరిస్థితి మళ్లీ మొదటికే. ప్రజలు ఇవన్నీ గమనించాలి. కొడంగల్‌లో పనిచేసే నరేందర్ రెడ్డి కావాలా? వట్టిమాటలు చెప్పే రేవంత్ రెడ్డి కావాలా? ప్రజలే తేల్చుకోవాలి. ఎమ్మెల్యేగా ఎవరుంటే కొడంగల్ గౌరవం పెరుగుతుందో ప్రజలే నిర్ణయం తీసుకోవాలని కేసీఆర్ ప్రజలకు పిలుపునిచ్చారు. కొడంగల్‌లో రేవంత్ రెడ్డి పెద్ద భూకబ్జాదారు అని.. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ధరణి తీసేస్తామంటు న్నారని సీఎం కేసీఆర్ విమర్శించారు. రేవంత్ రెడ్డి కొడంగల్ ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు ఎలాంటి పనులు చేయలేదని.. రేవంత్ నోరు తెరిస్తే గబ్బు అని ఎద్దేవా చేశారు. నీతి నియమం లేని వ్యక్తి రేవంత్ అని ఆరోపించారు. ఎమ్మెల్యేలను రూ.50 లక్షల డబ్బుల బ్యాగుతో కొంటూ పట్టుబడ్డా రని గుర్తు చేశారు. కొడంగల్‌లో నిర్వహించిన ప్రజా ఆశీర్వాద సభలో సీఎం కేసీఆర్ పాల్గొ న్నారు. పీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డిపై నిప్పులు చెరిగారు. రేవంత్ రెడ్డిని కొడంగల్‌లో చిత్తు చిత్తుగా ఓడించాలని కోరారు. ఎవరికి వారు నేనే సీఎం అని కాంగ్రెస్ లో దాదాపు 15 మంది తిరుగుతూఉంటారని అన్నారు. కాంగ్రెస్ గెలిస్తే కదా.. రేవంత్ రెడ్డి సీఎం అయ్యేదని అన్నారు.

బిజెపితో ఒరిగిందేమో లేదు

ఏ ఒక్కటి పూర్తి చేయలేదు. తెలంగాణ కోసం అప్పట్లో ఎంపీగా ఉన్న విజయశాంతి ఢిల్లీలో పార్లమెంట్‌లో సభ జరిగినప్పుడు తెలంగాణ కోసం స్పీకర్ పోడియంలోకి వెళ్లి 4, 5 గంటలు పోట్లాడింది.. ఆ సమయంలో నువ్వు ఎక్కడున్నావ్ కేసీఆర్.. కేసీఆర్,కొడుకు, కూతురు, అల్లుడు తెలంగాణను దోచుకుంటున్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అధికారంలోకి వచ్చిన వెంటనే అమలు చేస్తామని మల్లికార్జున ఖర్గే స్పష్టం చేశారు. స్థానికి కాంగ్రెస్ అభ్యర్థి సంపత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

అధికారంలోకి వచ్చాక అసైన్డ్ భూములకు హక్కులు

ఒప్పుకున్నారు. ఇప్పుడు రఘునందన్ ఎక్కడ తలకాయ పెట్టుకుంటావని మంత్రి సూటిగా ప్రశ్నించారు. మీ మంత్రి స్వయంగా చెప్పారు. కేసీఆర్ వచ్చాక 24 గంటల కరెంట్ వచ్చిందా లేదా? కర్ణాటక డిప్యూటీ సీఎం ఇక్కడ మాట్లాడాడు. అక్కడ 5 గంటల కరెంట్ ఇస్తున్నామని గొప్పగా చెప్పాడు. దీంతో బీజేపీ, కాంగ్రెస్ పార్టీల అసలు రంగు బయట పడిందన్నారు. ఇక్కడ ప్రభాకర్ రెడ్డి గెలవాలి. అక్కడ కేసీఆర్ గెలవాలి. మంచి నీళ్లు ఇంటింటికీ ఇచ్చింది కేసీఆర్ అని గుర్తు చేశారు.కలలో కూడా కననిది, బ్రహ్మం సైతం చెప్పనిది కేసీఆర్ చేసి చూపెట్టారని మంత్రి తెలిపారు. మేనిఫెస్టోతో పాటు రామక్క పాటను కూడా కాంగ్రెస్, బీజేపీలు నఖల్ కొట్టాయని ఎద్దేవా చేశారు. రామక్క పాట తెలంగాణలో దుమ్ము రేపుతున్నది. పార్టీ కాదు, కేసీఆర్ మీద ప్రేమతో కల్వకుర్తికి చెందిన ఒక చెల్లి రాసిన పాటకు కాంగ్రెస్, బీజేపీల గుండెలు జల్లుమంటున్నాయని పేర్కొన్నారు. మన ప్రభుత్వం వస్తుంది. కొత్త ఏడాది జనవరి నుంచి రేషన్ మీద పాత సోనా మసూరి సన్నబియ్యం ఇవ్వబోతున్నం.

బర్రెలక్క సోదరుడిపై కత్తులతో దాడి

కొల్లాపూర్,నవంబర్22 : బర్రెలక్క ఈ పేరు ప్రస్తుతం తెలంగాణ రాజకీయాల్లో కొత్తగా.. పెద్దగా వినిపిస్తోంది. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల వేళ హేమాహేమీలు రకరకాల పార్టీల నుంచి బరిలో దిగుతున్నారు. ఇదే క్రమంలో స్వతంత్ర అభ్యర్థులు కూడా రాజకీయ నాయకులను ఢీ కొట్టేందుకు ప్రచారంలో వేగం పెంచారు. నామినేషన్ మొదలు ప్రచారం వరకూ ఎక్కడా తగ్గడం లేదు. ప్రస్తుత తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో నాగర్ కర్నూల్ జిల్లా కొల్లాపూర్ నుంచి ఇండిపెండెంట్ అభ్యర్థిగా బర్రెలక్క రంగంలో దిగారు. ఈమె పేరు శిరీష. సామాజిక మాధ్యమాల్లో మంచి ఆదరణ కలిగిన యువ మహిళ. ఇక్కడి వరకూ చూసేందుకు బాగానే ఉంది. అయితే నిన్న మన్నటి వరకూ ఒక పార్టీ నాయకులు అంటే మరొకరికి పడరేమో అని అనుకునేవాళ్ళు. కానీ తమకు ఎవరు అడ్డొచ్చినా అడ్డం తొలగించుకుంటాం అనే విధంగా మారిపోయాయి నేటి రాజకీయాలు. గెలుపు కోసం ఎంతటి నీచానికైనా ఒడిగడతారనేందుకు అద్దం పడుతోంది ఈ సంఘటన.కొల్లాపూర్ నియోజకవర్గంలోని పెద్ద కొత్తపల్లి మండలం వెనచర్లలో ఈమె ప్రచార కార్యక్రమాన్ని చేపట్టారు. శిరీషతో పాటూ ఆమె సోదరుడు కూడా ఉన్నాడు. ఇంటింటికి వెళ్లి నాకు ఓటు వేయాలని అభ్యర్థించారు. ఈ క్రమంలోనే గుర్తు తెలియని దుండగులు ఆమె సోదరుడిపై కత్తులతో దాడికి పాల్పడ్డారు. ఈ సంఘటన సామాన్యుల మొదలు సెలబ్రిటీల వరకూ అందరినీ ఆలోచింపజేసింది. అందుకే ఆమెకు పెద్ద ఎత్తున మద్దతుగా నిలిచారు. మన్న మాజీ మంత్రి ఆర్థిక సహాయం చేస్తానని ప్రకటిస్తే.. నేడు సీబీఐ ఈడీగా పనిచేసి పదవీవిరమణ పొందిన జేడీ లక్ష్మీ నారాయణ స్పందించారు. శిరీష సోదరుడిపై జరిగిన దాడిని తీవ్రంగా ఖండించారు. ఎక్స్ వేదికగా (ట్విట్టర్) ఆమెకు, ఆమె కుటుంబానికి రక్షణ కల్పించాలని తెలంగాణ డీజీపీ, ఎన్నికల కమిషన్, సీఈవో ను కోరుతూ ట్యాగ్ చేశారు. దీనిపై అధికారులు ఎలాంటి చర్యలు తీసుకుంటారో వేచి చూడాలి.

రైతుబంధు ఇచ్చి మిగతావి బందు చేశారు

ఎమ్మెల్యే, బీజేపీ నేత ఈటెల రాజేందర్

భద్రాద్రి,నవంబర్22 : రైతులకు రైతుబంధు ఇచ్చి మిగతావి బంధు చేశారన్నారు ఎమ్మెల్యే, బీజేపీ నేత ఈటెల రాజేందర్. బుధవారం ఇల్లందులో జరిగిన బీజేపీ విజయసంకల్ప సభలో ఈటెల పాల్గొని ప్రసంగించారు. సింగరేణి గనులకు పుట్టినిల్లు ఇల్లందు.. బీజేపీ అధికారంలోకి రాగానే సింగరేణి కార్మికులకు ఇన్‌కం ట్యాక్స్ రద్దు చేస్తామన్నారు. తెలంగాణ ప్రజల ఆశీర్వాదం ప్రధాని మోదీకి ఉండాలన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం రైతులకు రైతుబంధు ఇచ్చి మిగతావి బంధు చేశారన్నారు. ఐకేపీ సెంటర్లలో ధాన్యం కొనడం లేదని, కింటాకు ఐదు నుంచి పది కేజీల తరుగు తీసి రైతులకు నష్టం చేస్తున్నారని ఆరోపించారు. తాము అధికారంలోకి వచ్చిన వెంటనే కింటా ధాన్యంకు 3100 చెల్లిస్తామని చెప్పారు. మిర్చి రైతులకు ఖమ్మంలో బేడీలు వేసి జైలుకు పంపిన ఘనత కేసీఆర్‌ది అని ధ్వజమెత్తారు. రైతుల కీర్తిని బీజేపీ చాటుతుందన్నారు. రైతులకు ఇచ్చే సబ్సిడీలు అన్ని రాష్ట్ర ప్రభుత్వం రద్దు చేసిందని, కానీ బీజేపీ అలా కాదన్నారు. పేదరికంలో ఉన్న వారికి ఆర్థిక చేయూతనిస్తామన్నారు. రైతు కూలీలకు ఐదు లక్షల ఇన్సూరెన్స్ చెల్లిస్తామన్నారు. అలాగే పెట్రోల్ డీజిల్ పై వ్యాట్‌ను తగ్గిస్తామని చెప్పారు. తెలంగాణలో బిజెపి ప్రభుత్వం రాబోతుందని, లక్ష కోట్ల కాళేశ్వరం ప్రాజెక్టు పగిలిపోయింది ముఖ్యమంత్రి కేసీఆర్ డిజైన్ లోపం మూలంగానే ప్రాజెక్టు కుంగింది. తెలంగాణ రాగానే దళిత ముఖ్యమంత్రిని చేస్తానని చెప్పిన కేసీఆర్ ఇన్ని సంవత్సరాల్లో తెలంగాణలో ఏనాడైనా దళితులను ముఖ్యమంత్రి చేశారా? అని ప్రశ్నించారు. కాంగ్రెస్ బీఆర్ఎస్‌లు బీసీలను విస్మరిస్తున్నాయని ఈటెల పేర్కొన్నారు.

పోలీసులను బెదిరించిన అక్బరుద్దీన్ ఓవైసీ!!

పలు సెక్షన్ల కింద కేసు నమోదు

హైదరాబాద్,నవంబర్22 : ఎంఐఎం ఎమ్మెల్యే అక్బరుద్దీన్ ఓవైసీ మరో వివాదంలో ఇరుకు న్నారు. హైదరాబాద్‌లో జరిగిన ర్యాలీలో పోలీసులను బెదిరించాడు. దీనికి సంబంధించిన వీడియో ప్రస్తుతం వైరల్ గా మారింది. అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో సమయానికి మించి ప్రచారం చేయడం, ఎన్నికల నియమావళిని ఉల్లంఘించడంపై పోలీసులు అభ్యంతరం చెప్పడంతో అక్బరుద్దీన్ ఓవైసీ పోలీస్ ఇన్‌స్పెక్టర్‌ని బెదిరించాడు. ఇన్‌స్పెక్టర్ సాబ్, నా దగ్గర వాచ్ ఉంది. దయచేసి ఇక్కడి నుండి వెళ్లండి" అంటూ పోడియం నుంచి వేదిక వైపు వెళ్లి పోలీస్ అధికారిని వెళ్లమని హెచ్చరిక చేశాడు. తను మాట్లాడకుంటా ఎవరు ఆపలేరని, నేను ఒక్క సిగ్నల్ ఇస్తే, ప్రజలు పోలీసు అధికారిని పరిగెత్తిస్తారని వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. కత్తులు, బుల్లెట్లు ఎదుర్కొంటే నేను బలహీనుడిని అయ్యానని అనుకుంటున్నావా..నాలో చాలా ధైర్యం ఉంది. ఐదు నిమిషాలు మిగిలి ఉన్నాయి. ఐదు నిమిషాలు మాట్లాడుతాను. నన్ను ఎవరూ ఆపలేరు. నేను సిగ్నల్ ఇస్తే మీరు ఇక్కడి నుంచి పారిపోతారు. అలా చేద్దామా..?' అని అన్నారు. అక్బరుద్దీన్ చాంద్రాయనగుట్ట నియోజకవర్గం నుంచి పోటీ చేస్తున్నారు. ఈ బెదిరింపులపై అక్బరుద్దీన్ ఓవైసీపై ఐపీసీ 06,153 , 505(2) 506 మరియు ప్రజాప్రాతినిధ్య చట్టం, 1951లోని సెక్షన్ 125 కింద కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు. అయితే దీనిపై ఎంఐఎం చీఫ్ అసదుద్దీన్ ఓవైసీ స్పందించారు. తన సోదరుడిని ఎందుకు మాట్లాడనీయకుండా చేశారని ప్రశ్నించారు. దీనిపై ఈసీ విచారణ చేయాలని డిమాండ్ చేశారు. దీనిపై తెలంగాణ బీజేపీ స్పందిస్తూ.. రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి వస్తే అక్బరుద్దీన్‌పై బుల్డోజర్ యాక్షన్ ఉంటుందని ట్వీట్ చేసింది. దశాబ్దాలుగా కాంగ్రెస్, బీఆర్ఎస్ మద్దతుతో ఎంఐఎం ఓల్డ్ సిటీని నాశనం చేస్తోందని, నేరాలకు అడ్డాగా మార్చిందని బీజేపీ ఆరోపించింది.

జనసేన-బీజేపీ అభ్యర్థులను గెలిపించండి

- బీసీని ముఖ్యమంత్రిగా చేస్తాం
- తెలంగాణలో అవినీతి పెరిగిపోవడం బాధ కలిగించింది
- దశాబ్ద కాలం తరవాత తెలంగాణలో పోటీకి దిగుతున్నా
- జనసేన పార్టీ అధినేత పవన్ కల్యాణ్



హైదరాబాద్,నవంబర్22 : బలిదానాల పైన ఏర్పడిన తెలం గాణ రాష్ట్రంలో అవినీతి పెరిగిపోవడం బాధ కలిగించిందని.. అందుకే దశాబ్ద కాలం తరవాత తెలంగాణలో పోటీకి దిగుతు న్నానని జనసేన పార్టీ అధినేత పవన్ కల్యాణ్ పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో బీజేపీతో కలిసి శాసనసభ ఎన్నికల పోరుకు సంసిద్ధమైనట్లు తెలిపారు. ప్రచారంలో భాగంగా వరంగల్‌లో ఏర్పాటు చేసిన సకల జనుల విజయ సంకల్ప సభలో పవన్ పాల్గొని.. పార్టీ తరఫున నియోజకవర్గ అభ్యర్థులకు మద్దతుగా నిలిచారు. రాష్ట్రంలో బీసీ ముఖ్యమంత్రిని చూడాలంటే.. జనసేన-బీజేపీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. బలిదా నాల పైన ఏర్పడిన తెలంగాణ రాష్ట్రం అవినీతిమయం కావడం బాధ కలిగించిందని.. అందుకే దశాబ్ద కాలం తరవాత తెలంగాణలో పోటీకి దిగుతున్నానని జనసేన పార్టీ అధినేత పవన్ కల్యాణ్ పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో భారతీయ జనతా పార్టీతో కలిసి శాసనసభ ఎన్నికల పోరుకు సంసిద్ధమైనట్లు తెలిపారు. జనసేన అభ్యర్థులతో పాటు కూటమిలో ఉన్న బీజేపీ అభ్యర్థుల తరఫున కూడా ప్రచారం చేసేందుకు ఆయన ఇవాళ ఓరుగల్లు చేరుకున్నారు. ఎన్నికల ప్రచార షెడ్యూల్?లో భాగంగా.. హనుమకొండలో ఆ పార్టీ నాయకులు ఏర్పాటు చేసిన సకల జనుల విజయ సంకల్ప సభలో పవన్ పాల్గొని ప్రసంగించారు. ఆంధ్రాలో రౌడీలు రాజ్యమేలుతున్నారని.. గుండాల పాలన నడుస్తోందని.. అలాంటి పరిస్థితుల్లోనూ తట్టుకుని నిలబడుతున్నానంటే.. దానికి వరంగల్ పోరాటస్ఫూర్తే కారణమని పవన్ అన్నారు. తన పోరాటానికి తెలంగాణ యువత అండగా నిలుస్తున్నారని వ్యాఖ్యానించారు. ఆంధ్రాలో ఎలా తిరుగుతున్నానో.. అదేవిధంగా వచ్చే ఏడాది నుంచి తెలంగాణలోనూ తిరుగుతానని తెలిపారు. ఏ మార్పు కోసం తెలంగాణ బిడ్డలు చనిపోయారో అది సాధిస్తామని.. తెలంగాణ ఇచ్చిన స్ఫూర్తితోనే పదేళ్లుగా పార్టీ నడుపుతున్నానని పవన్ పేర్కొన్నారు. తెలంగాణలో నేను అధికారం చూడట్లే.. మార్పు చూస్తున్నాను. యువత, బీసీల తాలుకా సాధికారత చూస్తు న్నాను. బీసీలు ముఖ్యమంత్రిగా కూర్చోవాలని ఆశిస్తున్నవారిలో నేనూ ఒకడిని. దానికోసం నా ప్రయత్నం తప్ప ఇక్కడేదో కూర్చోవాలని కాదు. తెలంగాణ బలిదానాలపై వచ్చిన రాష్ట్రం.. ఇప్పుడు ఇంత అవినీతి పాలవుతుందని నేనెప్పుడు ఊహిం చలేదు. కొందరు అవినీతిని లెక్కల్లో ధైర్యంగా బయట చెప్తుంటే చాలా బాధగా ఉంది. అదే పోరాట తెలంగాణ యువత బలంగా ఉంటే టీవీల్లో వాళ్లు మాట్లాడడానికి కూడా భయపడాలని అన్నారు. ఆంధ్రా జన్మనిస్తే.. తెలంగాణ పునర్జన్మనిచ్చింది : పరోక్షంగా అధికారం పార్టీపై విమర్శలు చేసిన జనసేనాని.. తెలంగాణలో దళిత ముఖ్యమంత్రిని చూడలేకపోయామన్నారు. బీసీ ముఖ్యమంత్రినైనా చూడాలని బీజేపీతో కలిసినట్లు వివరి ంచారు. తనకు ఆంధ్రా జన్మనిస్తే.. తెలంగాణ పునర్జన్మ ఇచ్చిం దని పేర్కొన్నారు. నాడు తెలంగాణకు మద్దతు ఇచ్చిన వారిలో తానూ ఒకడినని ఉద్ఘాటించారు. తెలంగాణ పోరాట స్ఫూర్తితోనే జనసేన స్థాపించామని.. 2009లో స్థాపించిన పార్టీ ఎన్నో ఆటు పోట్లను తట్టుకుని నిలబడటానికి తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటమే కారణమన్నారు. రాష్ట్రంలో కమీషన్ల రాజ్యం నడు స్తోందన్న పవన్.. తెలంగాణలో జనసేన పార్టీ ఉంటుందని స్పష్టం చేశారు. వచ్చే ఏడాది నుంచి తెలంగాణలోనూ పర్యటి స్తానని..కమలంగుర్తుకుఓటువేసి..రావు పద్మ, ఎర్రబెల్లి ప్రదీప్‌ను గెలిపించాలి అని ఓటర్లకు పవన్ కల్యాణ్ విజ్ఞప్తి చేశారు.

మానవసేవే మాధవ సేవగా నమ్మిన సత్యసాయి

మానవతా విలువలకు కట్టుబడి పనిచేసిన సాయి
డీమ్డ్ వర్సిటీ స్నాతకోత్సవంలో రాష్ట్రపతి ముర్ము

పుట్టపర్తి, నవంబర్ 22 : మానవసేవే మాధవసేవ అని బోధించిన శ్రీ సత్య సాయి సేవలు అందరికీ ఆదర్శనీయమని భారత రాష్ట్రపతి ద్రౌపతి ముర్ము పేర్కొన్నారు.బుధవారం ప్రశాంతి నిలయంలోని సాయి హీరా గ్లోబల్ కన్వెన్షన్ సెంటర్ లో శ్రీ సత్య సాయి బాబా యూనివ ర్సిటీ 42 వ స్నాతకోత్సవంలో భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ముఖ్య అతిథి గా హాజరవ్వగా రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ గౌరవ అతిథి గా హాజరయ్యారు.ఈ కార్యక్రమంలో శ్రీసత్య సాయి ఇన్స్టిట్యూట్ ఆఫ్ హైయర్ లర్నింగ్ (ఎస్.ఎస్.ఎస్. ఐ.హెచ్ ఎల్) చాన్స్.లర్ కే చక్రవర్తి రిటైర్ ఐఏఎస్, వైస్ ఛాన్స్ లర్ ప్రొఫెసర్ బి రాఘవేంద్ర ప్రసాద్,రాష్ట్ర మహిళా, పిల్లలు, వికలాంగులు మరియు సీనియర్ సిటిజన్స్ సంక్షేమ శాఖ మంత్రి కె.వి ఉష శ్రీ చరణ్, సత్యసాయి సెంటర్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ ఆర్జే రత్నాకర్, సత్యసాయి సెంట్రల్ ట్రస్ట్ సభ్యులు ఎస్ ఎస్ నాగానంద్ , పాల్గొన్నారు. ఈ సందర్భంగా ద్రౌపది ముర్ము విద్యార్థులనుద్దేశించి ప్రసంగిస్తూ... పుట్టపర్తిలో శ్రీసత్యసాయి 98వ జయంతి వేడుకల్లో పాల్గొనడం సంతోషంగా ఉందన్నారు.నేడు భగవాన్ సత్య సాయి బాబా సమాధిని దర్శించే సౌభాగ్యం కలిగిందన్నారు. ప్రశాంతి అనగా ఆధ్యాత్మిక శాంతి అని అన్నారు. సదా సత్యం పలకాలని, సదా ధర్మాన్ని ఆచరించాలన్న బాబా వాక్కులను నిజ జీవితంలో అలవరుచుకొని విద్యార్థులు ముందుకు సాగాలన్నారు. భగవాన్ సత్యసాయిబాబా తాను బోధించిన మానవతా విలువలు, ఆధ్యా త్మికత కలగలిపి ఆధునిక విజ్ఞానాన్ని అందించేందుకు చక్కటి విద్యా వ్యవస్థను నెలకొల్పారన్నారు. మనమం దరం ఆధ్యాత్మిక చింతన ,కరుణ,పరోపకారం కలిగి సత్యసాయిబాబా అడుగుజాడల్లో నడవాలన్నారు. సత్యసాయి భారతీయ విద్యావిధానంలో అనాదిగా అమలవుతున్న గురుకుల విద్యా విధానానికి మెరుగులుదిద్దు తూ, నేటి సమాజ అవసరాల మేరకు మార్పులు చేసి నూతన గురుకుల విధానాన్ని అమలయ్యేలా విద్యా వ్యవస్థలను రూపొందిం చారన్నారు. మానవతా విలువలు, ఆధ్యాత్మికత, శాస్త్ర సాంకేతిక అంశాలతో కూడిన సమ్మిళిత విద్యను బోధిస్తూ అత్యద్భుతమైన ఫలితాలతో ప్రపంచంలోనే మేటి విద్యాసంస్థల సరసన నిలిపారన్నారు. సత్యసాయి విద్యాసంస్థలు ఉత్తమ ప్రమాణాలతో కూడిన ఆదర్శ విద్యను అందిస్తున్నాయన్నారు. అందువల్లే సత్యసాయి విద్యాసంస్థలు విలువల నిలయాలుగా నిలచాయన్నారు. భగవాన్ సత్యసాయి బాబా ప్రజలకు వైద్య, విద్యా,మంచినీరు వంటి ఎన్నో సేవలు అందించారాన్నారు.భగవాన్ సత్యసాయిబాబా సేవలను ఆదర్శంగా తీసుకొని విద్యార్థులు వారి అడుగుజాడల్లో నడవాలని సూచించారు. గోల్డ్ మెడల్ సాధించిన, కాన్వకేషన్ పొందిన విద్యార్థులకు ఆమె శు భాకాంక్షలు తెలిపారురాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ మాట్లాడుతూ... బాబా సత్యసాయిబాబా 42 వ స్నాతకోత్సవం లో పాల్గొనడం సంతోషంగా ఉందన్నారు. విద్యార్థులు క్రమశిక్షణ, ప్రేమ,సాధన వంటి వాటిని అలవర్చుకొని జీవితంలో అభివృద్ధి చెంది దేశానికి సేవలు అందించాలన్నారు శ్రీ సత్య సాయి బాబా విద్యాసంస్థల్లో నేటి ఆధునిక విద్యతోపాటు సమగ్ర సమైక్యతను నెలకొల్పే ప్రాచీన కాల గురుకుల విద్య వ్యవస్థను కూడా పాటిస్తూ విద్యార్థుల జీవితంలో విలువలతో కూడిన విద్యను అందిస్తున్నారన్నారు. ప్రపంచమంతా వసుదైక కుటుంబమని ప్రతి ఒక్కరూ సేవా గుణం కలిగి జీవించాలని సూచించారు. అలాగే విద్యార్థులు అందరూ ధర్మం సత్యాన్ని పాటించి ధర్మో రక్షిత రక్షితః అనే సిద్ధాంతాన్ని పాటిస్తూ జీవితంలో ఉన్న స్థాయికి చేరాలని విద్యార్థులకు సూచించారు. కార్యక్రమానికి ముందు ట్రస్ట్ సభ్యులు ముఖ్య అతిథులను సన్మానించారు.వైస్ ఛాన్స్ లర్ ప్రొఫెసర్ బి రాఘవేంద్ర ప్రసాద్ కాన్వకేషన్ పొందిన విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు.అంతకుముందు భారత రాష్ట్రపతి ద్రౌపతి ముర్ము భారత వాయుసేన విమానంలో ఒడిశా నుంచి బుధవారం మధ్యాహ్నం సత్యసాయి విమానాశ్రయానికి ద్రౌపది ముర్ముచేరుకున్నారు.అనంతరం రాష్ట్రపతి సాయి కుల్వంత్ హాలు లో సత్యసాయి మహాసమాధిని దర్శించుకున్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీ గోరంట్ల మాధవ , ఎమ్మెల్యేలు దుద్దుగుంట శ్రీధర్ రెడ్డి, తిప్పేస్వామి, జిల్లా కలెక్టర్ పి అరుణ్ బాబు, సత్యసాయి సెంట్రల్ ట్రస్ట్ సభ్యులు,వివిధ విద్యా సంస్థల అధికారులు, విద్యార్థులు,తదితరులు పాల్గొన్నారు. భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము సత్యసాయి జిల్లాలో పర్యటించారు. ఢిల్లీ నుంచి పుట్టపర్తి విమానాశ్రయానికి చేరుకున్న ద్రౌపది ముర్ము అక్కడి నుంచి రోడ్డు మార్గంలో సత్యసాయి ఆశ్రమం వద్దకు వెళ్లారు.

కెనడా పౌరులకు రెండు నెలల ఈ-వీసాలు జారీ

హైదరాబాద్,నవంబర్22 : రెండు నెలల విరామం తర్వాత కెనడా పౌరులకు వీసా సేవలను భారత్ పునరుద్ధరించింది. 'ఈ-వీసా' సేవలను తిరిగి ప్రారంభించినట్లు సంబంధిత వర్గాలు వెల్లడించాయి. ఖలిస్థానీ సానుభూతిపరుడు హర్దీప్ సింగ్ నిజ్జర్ హత్య తర్వాత తలెత్తిన పరిణామాల నేపథ్యంలో.. కెనడా పౌరులకు వీసా సేవలను భారత్ నిలిపివేసింది. తదుపరి నోటీసులు జారీ అయ్యేంత వరకు సేవలు అందుబాటులో ఉండవని అప్పట్లో స్పష్టం చేసింది. తాజాగా, ఈ సేవలను ప్రారంభించినట్లు సంబంధిత వర్గాల సమాచారం.కెనడాలోని భారత రాయబార కార్యాలయం సెప్టెంబర్‌లో అక్కడి పౌరులకు వీసా సేవలను నిలిపివేసింది . పలు కారణాల వల్ల సేవలను నిలిపివేస్తున్నట్లు బీఎల్ఎస్ ఇంటర్నేషనల్ వెల్లడించింది. వివిధ దేశాల్లో వీసా సర్వీసుల విషయంలో భారత ప్రభుత్వానికి ఈ సంస్థ అవుట్‌సోర్సింగ్ సేవలు అందిస్తుంది. వీసా, పాస్‌పోర్ట్, కాన్సులర్, అటెస్టేషన్, పౌరులకు సంబం ధించిన సేవల్లో ఇది భారత ప్రభుత్వంతో కలిసి పనిచేస్తుంది. సెప్టెంబర్ 21 నుంచి కెనడా పౌరులకు వీసా సేవలను నిలిపివేస్తున్నామని.. అప్పట్లో బీఎల్ఎస్ సంస్థ తన వెబ్‌సైట్‌లో పేర్కొంది. అనంతరం, అక్టోబర్‌లో కొన్ని సేవలను పునరుద్ధరించింది. నాలుగు కేటగిరీలకు చెందిన వీసా సేవల ను తిరిగి ప్రారంభించింది. కెనడాలోని తమ దౌత్యవేత్తలకు భద్రత విషయంలో ట్రూడో సర్కారు తీసుకున్న చర్యలను దృష్టిలో పెట్టుకొని నాలుగు కేటగిరీల వీసా సేవలను తిరిగి ప్రారంభిస్తున్నట్లు భారత్ వివరించింది. ఈ మేరకు ఎంట్రీ వీసా, బిజినెస్ వీసా, మెడికల్ వీసా, కాన్ఫరెన్స్ వీసాలను అక్టోబర్ 26న పునరుద్ధరించింది. ఈ నిర్ణయాన్ని కెనడా స్వాగతించింది. వీసాలు తిరిగి ప్రారంభం కావడం మంచి సంకేతమని పేర్కొంది. కెనడా ప్రధానమంత్రి జస్టిన్ ట్రూడో చేసిన వ్యాఖ్యల తర్వాత భారత్, కెనడా మధ్య దౌత్య వివాదం తలెత్తింది. భారత్‌లో ఉగ్రవాదిగా గుర్తింపు ఉన్న హర్దీప్ సింగ్ నిజ్జర్ జూన్ 18న హత్యకు గురయ్యాడు. బ్రిటీష్ కొలంబియాలోని సర్రేలో ఓ గురుద్వారా ఎదుట ఈ ఘటన జరిగింది. కెనడా పార్లమెంట్‌లో మాట్లాడుతూ.. ఈ ఘటన వెనక భారత ప్రభుత్వ ఏజెంట్ల హస్తం ఉందని ట్రూడో వ్యాఖ్యానించారు. నిజ్జర్‌ను కెనడా పౌరుడిగా పేర్కొన్నారు. ఈ ఆరోపణలకు సంబంధించి తమ నిఘా వర్గాల వద్ద కచ్చితమైన సమాచారం ఉందని తెలిపారు. ఈ క్రమంలోనే భారత్‌కు చెందిన ఓ దౌత్యవేత్తను కెనడా.. తమ దేశం నుంచి పంపించేసింది. కెనడాకు స్ట్రాంగ్ కౌంటర్ అయితే, ట్రూడో ఆరోపణలను భారత్ పూర్తిగా ఖండించింది. అవన్నీ అసంబద్ధ ఆరోపణలేనని కొట్టిపారేసింది. కెనడా చర్యలకు దీటుగా.. ఆ దేశానికి చెందిన దౌత్యవేత్తను భారత్ నుంచి బహిష్కరించింది. కెనడాలో జరిగిన హింసాత్మక ఘటనల్లో భారత్ ప్రమేయం ఉందని అనడం తగదని బదులిచ్చింది.

కెసిఆర్‌ను ఓడిస్తే దేశమంతి ఇటే చూపు

నిజామాబాద్ ప్రచారంలో రేవంత్ పిలుపు



నిజామాబాద్,నవంబర్22 : సీఎం కేసీఆర్ రాసిపెట్టుకో కాంగ్రెస్ పార్టీకి 80 సీట్ల కంటే ఒక్క సీటు తగ్గదని టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. పదేళ్లపాటు కుటుంబం అంతా కలసి దోచుకుందని అన్నారు. వారికి ఓటుతో బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. కెసిఆర్‌ను ఓడించడం ద్వారా నిజామాబాద్ ప్రజలు చరిత్ర సృష్టించాలన్నారు. బుధ వారం ఉమ్మడి జిల్లాలో రేవంత్‌రెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. రేవంత్‌రెడ్డి నిజామాబాద్ జిల్లాలో మాట్లాడుతూ...'డిసెంబర్ 3వ తేదీన లెక్క చూసుకో కేసీఆర్.. 80 కంటే ఒక్కటి తక్కువున్నా ఏ చర్యకైనా సిద్ధం. కేసీఆర్‌కు పదేళ్లు అవకాశం ఇచ్చారు. ఇక్కడ పోడు భూముల సమస్య తీరలేదు. గిరిజనులను బీఆర్ఎస్ ప్రభుత్వం పట్టించుకోలేదు. నిజాం షుగర్ ఫ్యాక్టరీని 100 రోజుల్లో తీరుస్తానని పదేళ్లయినా తెరువలేదు. ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితను ఇక్కడి రైతులు ఓడించారు. ఈ ప్రాంత రైతుల సమస్యలను బీఆర్ఎస్ నేతలు పట్టించుకోలేదు. బాజిరెడ్డి గోవర్ధన్ ఆర్టీసీ కార్మికులను నిర్లక్ష్యం చేసి వారి హక్కులను కాలరాశారు. అయ్య బక్కోడు.. కొడుకు తిరుగుబోతోడు. ప్రజలను ఆదుకోవాలంటే ఒక్కరూ ముందుకు రారు.ఎ

నాలుగు ట్రిలియన్ల అబద్ధపు ప్రచారం!

అదిగో పులి అంటే..ఇదిగో తోక అన్నట్టు బీజేపీ సంఘ్ పరివార్ దేన్నయినా సునాయాసంగా ప్రచా రం చేయగలరు. వెనకా ముందూ ఆలోచించకుండా ఒకరి తరువాత ఒకరు నేతలు సామాజిక మాధ్య మాలలో అదరగొడతారు. ఇప్పుడు కూడా అదే జరిగింది. జీడీపీ పరంగా భారత్ 4 ట్రిలియన్ డాల ర్లను దాటి వేసిందంటూ బీజేపీ ప్రచారం చేసింది. అయితే ఇదంతా బోగస్ అని తేలింది. ప్రజలను భ్రమల్లో పెట్టటానికి, మీడియా హెడ్‌లైన్లలో నిలవటానికే ఆ ప్రచారం చేశారని ప్రతిపక్ష కాంగ్రెస్ పే ర్కొంది. బీజేపీ నేతల ప్రచారానికి తగినట్లుగానే కేంద్ర ఆర్థికశాఖగానీ, జాతీయ గణాంకాల కార్యాల యంగానీ ఈ వార్తలను ధ్రువీకరిస్తూ ఎటువంటి ప్రకటన చేయలేదు. భారత్ ఇంకా నాలుగు ట్రిలియ న్ డాలర్ల జీడీపీ స్థాయికి చేరుకోలేదని సంబంధిత ఉన్నతస్థాయి వర్గాలు వెల్లడించాయి. దీనిని బట్టి తాము విన్న సమాచారం నిజమో, అబద్ధమో తెలుసుకోకుండా ప్రచార బాకాలు ఊదారు బీజేపీ నే తలు. భారత ఆర్థిక వ్యవస్థ మొట్టమొదటి సారిగా 4 ట్రిలియన్ డాలర్లు దాటిపోయిందన్న పుకారును బిజెపి వర్గాలు ఈ విధంగానే ప్రచారంలో పెట్టారు. అంతర్జాతీయ ద్రవ్యనిధి సంస్థ (ఐఎంఎఫ్) సమా చారం అంటూ ఇది బయటకు పొక్కగానే అంతర్జాతీయంగా భారత ఖ్యాతిని పెంచుతున్న అసాధా రణ పరి ణామం అంటూ కేంద్ర మంత్రి అర్జున్ రామ్ మేఘ్వాల్ 'ఎక్స్' (మాజీ ట్విట్టర్)లో ఒక సందే శం పోస్టు చేశారు. ఆ వదంతి స్క్రీన్ షాట్‌ను జత చేశారు. మహారాష్ట్ర ఉప ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్ ఈయనకు గొంతు కలిపారు. దార్శనికుడైన, చైతన్యవంతుడైన నాయకుని సారథ్యంలోనే ఇది సాధ్య మని ప్రధాని మోడీని ఉద్దేశిస్తూ ఫడ్నవీస్ అందులో శ్లాఘించారు. ప్రధాని మోడీని అ భినందించారు. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి కూడా ఇదే పని చేశారు. మనం 5 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థ వైపు అడుగులు వేస్తున్నాం ఇది మోడీ గ్యారంటీ అని ఆయన పేర్కొన్నారు. ఇంకా మరి కొంత మంది బిజెపి నాయకులూ ఇదే విధంగా ఆత్మస్తుతికి పాల్పడ్డారు. ప్రధాని మోడీని పైకెత్తి వేశారు.ప్రధాని మోడీకి అత్యంత సన్నిహితుడనిపించుకొంటున్న గౌతమ్ అదానీ ఈ సందర్భంగా భారత దేశాన్ని అభినందించారు. మరి రెండేళ్ళలో ఇండియా ప్రపంచంలో మూడవ అతి పెద్ద ఆర్థిక వ్యవస్థ కాను న్నదని ప్రకటించారు. ముప్పన్నెల జెండా అదే పనిగా వెలుగులు చిమ్ముతున్నదని అన్నారు. అయితే ఇందులో ఏమాత్రం నిజంలేదని లెక్కలు చెబుతున్నాయి. 2023-24 ఆర్థిక సంవ త్సరంలో దేశం 10.5 శాతం జిడిపి (స్థూల దేశీయోత్పత్తి)ని సాధిస్తే ఆర్థిక వ్య వస్థ 3.7 ట్రిలియన్ డాలర్లకు చేరుకొంటుందని నిపుణులు చెబుతున్నారు. అలాగే 2024-25లో మా త్రమే మన ఆర్థిక వ్యవస్థ 4.2 ట్రిలియన్ డాలర్లకు చేరుకొనే అవకాశముంది. ప్రస్తుతం అతి పెద్ద ఆ ర్థిక వ్యవస్థల్లో ఇండియా 5వ స్థానంలో వుంది. 4వ స్థానంలో వున్న జపాన్‌ను మించిపోవాలంటే కనీ సం మరి మూ డేళ్ళు పడుతుందని ఐఎంఎఫ్ నిపుణులు చెబుతున్నారు. అలాగే ప్రస్తుతం మూడో స్థానంలో గల జర్మనీని దాటాలంటే ఆ తర్వాత మరొక ఏడాది పడుతుందని అంచనా వేస్తున్నారు. 2027 నాటికి ఇండియా మూడవ ఆర్థిక శక్తిగా ఎదగాలంటే వచ్చే కొద్ది సంవత్సరాల్లో సగటున సాలీ నా 9.19 శా తం వృద్ధిని సాధించవలసి వుంటుంది. 2013-2018 మధ్య 11.8 శాతం, 2019 2023 మ ధ్య 10 శాతం సగటు వృద్ధిని భారత ఆర్థిక వ్యవస్థ సాధించింది. 202324 మొదటి త్రైమ్రాసికంలో ఈ వృద్ధి 8 శాతంగానే నమోదైంది. వాస్తవాలు ఇలా వుండగా వున్నపళంగా 4 ట్రిలియన్ డాలర్లను దాటి పోయామనే సమాచారం ఎక్కడి నుంచి వచ్చింది? దీనిని ఒక యూ ట్యూబ్ వీడియో నుంచి తీసుకొ ని ప్రచారంలో పెట్టినట్టు రూఢి అవుతున్నది. ఎన్నికలు జరుగుతున్న తెలంగాణ, రాజస్థాన్‌లలో ప్ర ధాని మోడీ గొప్పతనాన్ని చాట డానికి ఈ తప్పుడు సమాచార వ్యాప్తి అసాధారణ స్థాయిలో జరుగు తున్నట్టు తెలుస్తున్నది. ఇందుకు సామాజిక మాధ్యమాన్ని విశేషంగా వాడుకొంటున్నారు. ఇంతకు ముందు చత్తీస్‌గఢ్‌లో కూడా ఇదే పని చేశారు. ఇండియా 4 ట్రిలియన్ డాలర్లకు చేరుకొన్నదని న మ్మించడానికి 190 దేశాల జిడిపి అంకెలను తప్పుడుగా పేర్కొంటూ ప్రచారం చేస్తున్నారని తెలి సింది. నిజానికి, భారత ఖ్యాతి వెలిగిపోతున్న సంపదలో కాదు...పేదలు అత్యధిక సంఖ్యలో గల దేశంగా భారతదేశ ఖ్యాతి మార్మోగిపోతోంది. 2011 జనాభా లెక్కల ప్రకారం దేశంలో 81.35 కోట్ల మంది పేదరికంలో మగ్గుతున్నారు. వీరిలో 75 శాతం మంది గ్రామీణులు కాగా, 50 శాతం మంది పట్టణ ప్రాంతాలకు చెందినవారు. 80.48 కోట్ల మందికి ప్రధాన మంత్రి గరీబ్ కళ్యాణ్ అన్న యోజన పథకాన్ని వర్తింప చేస్తున్నారని ఈ నెల 15వ తేదీ తర్వాత వెల్లడైంది. కాబట్టి ఇంత మంది పేదలు న్న దేశం జిడిపి వృద్ధిలో ఎంత ఎదిగినా పేదలకు ఉపయోగం ఏమిటి?

వరదాయిని ఉత్థాన ఏకాదశి



(రామ కిష్టయ్య సంగన భట్ల)
94405 95494

కార్తీకశుద్ధ ఏకాదశికే ఉత్థాన ఏకాదశి, భోధన ఏకాదశి, దేవ ప్రబోధిని ఏకాదశి అని పేర్లు. ఆషాడ శుద్ధ ఏకాదశి, అంటే తొలి ఏకాదశి రోజున శయనించిన శ్రీమహావిష్ణువు ఈ ఏకాదశి రోజునే యోగనిద్ర నుండి మేల్కొనే రోజు కాబట్టి ఇది ఉత్థాన ఏకాదశిగా అయ్యింది. దీనినే హరి-భోధిని ఏకాదశి అని కూడా అంటారు. తొలి ఏకాదశి నాడు ప్రారంభమైన చాతుర్మాస్యవ్రతం ఈ ఏకాదశితో ముగుస్తుంది. మహాభారత యుద్ధంలో బీష్ముడు ఈ ఏకాదశినాడే అస్త్ర సన్యాసం చేసి, అంపశయ్య మీద శయనించాడు. యజ్ఞవల్క్య మహర్షి ఈరోజునే జన్మించారు. ఈ రోజున ఉపవాసం ఉండి, విష్ణువును పూజించి, రాత్రి అంతా జాగరణ చేసి, మరునాడు ద్వాదశి ఘడియలు ఉండగానే విష్ణుపూజ చేసి, పారణ చేసి (భోజనం చేసి) వ్రతాన్ని ముగించాలి. ఈ ఏకాదశి మహత్యాన్ని గురించి బ్రహ్మదేవునికి నారద మహర్షికి మధ్య జరిగిన సంభాషణ స్కందపురాణంలో కనిపిస్తుంది. ఉత్థాన ఏకాదశి పాపాలను హరిస్తుంది. 1000 అశ్వమేధ యాగాలు, 100 రాజసూయ యాగాలు చేసిన పుణ్యం లభిస్తుంది. కొండంత పత్తిని ఒక చిన్న నిప్పు రవ్వ ఎలా కాల్చి బూడిద చేస్తుందో అలా ఒక జీవుడు, తన వేల జన్మలలో చేసిన పాపాలను కాల్చి వేస్తుంది ఈనాటి ఏకాదశి ఉపవాస వ్రతం. ఈ రోజు చిన్న మంచిపని (పుణ్య కార్యం) చేసినా, అది మేరు పర్వతానికి సమానమైన పుణ్య ఫలితం ఇస్తుంది. ఈ ఏకాదశి వ్రతం చేసినవారికి సాధించ లేనివి ఏమి ఉండవు. ఈ రోజు ఉపవాసం ఉన్నవారికి ధాన్యం, సంపదలు, ఉన్నతస్థానం కలగడంతో పాటు పాపాపరిహారం జరుగుతుంది. పుణ్యక్షేత్ర దర్శనాలు, యజ్ఞ యాగాలు, వేదం చదవడం వల్ల కలిగిన పుణ్యానికి కోటిరెట్ల పుణ్యం ఒక్కసారైనా, ఈ ఏకాదశి ఉపవాస వ్రతం చేసినవారికి లభిస్తుంది" అని బ్రహ్మదేవుడు నారదునికి వివరించినట్లు పురాణ కథనం. ఈ వ్రతంలో ఒకరికి చేసే అన్నదానం వలన సూర్య గ్రహణ సమయంలో పవిత్ర గంగాతీరాన కోటిమందికి అన్నదానం చేసినంత ఫలితం లబిస్తుంది. వస్త్రదానం



తాంబూలాన్ని పండితులకు ఇవ్వడం వలన ఈ లోకంలోనే గాక మరణానంతరం పరలోకంలో కూడా సర్వసుఖాలు లభిస్తాయి.ఈ రోజున బ్రహ్మాది దేవతలు, యక్షులు, కిన్నెరులు, కింపురుషులు, మహర్షులు, సిద్ధులు, యోగులు అందరూ విష్ణులోకం చేరి కీర్తనలతోనూ, భజనలతోనూ, హారతులతోనూ శ్రీమహావిష్ణువును నిద్రలేపుతారు. అందువల్ల ఉత్థాన ఏకాదశి రోజున ఎవరు శ్రీ మహావిష్ణువుకు హారతి ఇస్తారో వారికి అపమృత్యు దోషం తొలగి పోతుందని ధార్మిక గ్రంధాలు చెప్తున్నాయి. విష్ణుమూర్తికి హరతి ఇవ్వడం సాంప్రదాయం. ఏవైనా కారణాల వల్ల హారతి ఇవ్వడం కూడా కుదరక పోతే దేవాలయానికి వెళ్ళి. అక్కడ స్వామికి ఇచ్చే హారతిని కన్నులారా తిలకించి, వీలైతే స్వామికి హారతి కర్పూరం సమర్పించాలి. అపమృత్యు దోషం పరిహారం జరుగుతుంది. స్వామి అనుగ్రహం కలుగుతుంది.



సాహితీ ప్రేమికులకు ప్రత్యేకం

' ప్రజా మంటలు" తెలంగాణ జాతీయ దినపత్రికలో రేపటి నుండి ప్రతి రోజు, " నేటి కథ" శీర్షికన ఒక కథను ప్రచురించనున్నామని తెలుపుట కు సంతోషిస్తున్నాం. రచయితలు తమ కథలను
mantalukathalu@gmail.com **కు పంపవచ్చు...**
-ఎడిటర్

అసలైన స్నేహం



రేపల్లె అనే గ్రామంలో సీత అనే ఒక అమ్మాయి ఉండేది. చిన్నప్పుడే తల్లిదండ్రులను కోల్పోవడంతో నానమ్మ దగ్గర ఉండి చదువుకుంటుంది సీత. ఆ పాఠశాలలో అప్పుడే కొత్తగా వచ్చిన గీత అనే అమ్మాయి కూడా ఉన్నది. వాళ్ల నాన్న ఆ ఊరికి పెద్ద కావడంతో ఎవరితో ఎక్కువగా కలిసేది కాదు గీత.సీత తెలివైన అమ్మాయి. ఉపాధ్యాయులు మెచ్చుకోవడంతో సీత పైన ద్వేషాన్ని పెంచుకుంటుంది గీత. "మా నాన్న ఊరికి పెద్ద" అని గొప్పలు చెప్పుకుంటూ కొంతమంది స్నేహితులను వెంటవేసుకొని తిరిగేది. అది చూసి సీత బాధపడేది. "గీత కూడా తెలివైన అమ్మాయి. కానీ ఇలా స్నేహితులతో కలిసి తిరుగుతుంది. చదువు మీద శ్రద్ధ పెట్టడం లేదు" అని అనుకునేది. ఒకరోజు గీత తన స్నేహితులతో కలిసి ఈ పాఠశాలకు బయలుదేరుతుంది.ఒక ఇంటిలో విరగ కాసిన జామ చెట్టును చూస్తుంది గీత. వెంటనే ఆ జామ పండ్లను తినాలనిపించి. వెంటనే గోడపైకి ఎక్కి జామ పండ్లను తెంపుతుంది. ఆ ఇంటి యజమాని వచ్చి గీతను కోప్పడతాడు. అది చూసి తన స్నేహితులంతా అక్కడ నుంచి పారిపోతా రు.అప్పుడే వెనక నుండి పాఠశాలకు వస్తున్న సీత ఆ దృశ్యాన్ని చూస్తుంది."అంకుల్ నేనే నా ఫ్రెండ్ ను జామకాయలు తెంపమన్నాను" అని చెప్తుంది."ఓహో! నువ్వా రా.. సీత!. ముందే చెప్పొచ్చు కదమ్మ. నువ్వు సీత ఫ్రెండ్ వా సరే ఎన్ని కావాలో తెంపుకో "అని యజమాని అంటాడు. గీత జొమ్ముకాయలు తెంపుకొని సిగ్గుతో కిందికి దిగుతుంది." నేను సీతను దూరం పెట్టినా తను ఫ్రెండ్ అని చెప్పి నన్ను కాపాడింది "అని అనుకుంటుంది. "సీతా నన్ను క్షమించు .మా నాన్న ఊరికి పెద్ద అని గర్వంతో నీతో పాఠశాలలో అలా ప్రవర్తించాను"అని అంటుంది. "నువ్వు నా స్నేహితురాలివి. ఇకనైనా నీ తప్పును నువ్వు తెలుసుకున్నావు. చదువుపై శ్రద్ధ పెట్టు.నువ్వు చదువు బాగా చవగలవు. నీకు చదువులో ఏ సహాయం కావాలన్నా నేను చేస్తాను" అని అంటుంది. ఆ రోజు నుంచి సీత, గీత మంచి స్నేహితులవుతారు.తరగతి విద్యార్థులంతా చాలా సంతోషిస్తారు.

తమ్మిశెట్టి స్రవంతి
6305393291

కాంగ్రెస్ పాలనలో తాండూరు అధ్వాన్నం

ఇప్పడేమో అభివృద్ధిలో ఆదర్శంగా నిలిచింది

50 ఏళ్ల కాంగ్రెస్ పాలనలో అభివృద్ధి శూన్యం

మంచినీరు, కరెంట్‌కు ధోకా లేకుండా చేశాం

తాండూరు సభలో సిఎం కెసిఆర్ వెల్లడి

తాండూరు,నవంబర్22 : కాంగ్రెస్ పాలనలో తాండూరు వెనుకబడిన ప్రాంతం కాగా...ఇప్పుడు ఆ పరిస్థితి లేకుండా పోయిందని సిఎం కెసిఆర్ అన్నారు. అభివృద్ధి అంటే ఏమిటో చేసి చూపామని అన్నారు. రోడ్లు బాగు చేసుకున్నాం. చెక్ డ్యాంలు కట్టుకున్నాం. మైనర్ ఇరిగేషన్ కింద ఎన్నో చెరువులు మంచిగా చేసుకున్నాం. భూగర్భ జలాలు పెరిగాయి. ఇదంతా మీ కండ్ల ముందే ఉంది. నేనేక్కడిదో అమెరికా కథ చెప్పట్లేదు. మీ తాండూరు కథనే చెప్తున్నా అని సీఎం కేసీఆర్ పేర్కొన్నారు. తాండూరు నియోజకవర్గంలో ఏర్పాటు చేసిన బీఆర్ఎస్ ప్రజా ఆశీర్వాద సభలో కేసీఆర్ పాల్గొని, పైలట్ రోహిత్ రెడ్డికి మద్దతుగా ప్రసంగించారు. ఈ పదేండ్ల బీఆర్ఎస్ పాలనలో ఏం జరిగింది. 50 ఏండ్ల కాంగ్రెస్ పాలనలో ఏం జరిగిందో పోల్చిచూడాలన్నారు. ఉన్న తెలంగాణను ఊడగొట్టిందే కాంగ్రెస్. కనీసం మంచినీళ్లు, సాగునీళ్లు ఇవ్వలేదు. తాండూరు ప్రజలు కాగ్నా నది వద్ద గుంతలు తీసి వడకట్టుకొని నీళ్లు తాగేది కాంగ్రెస్ రాజ్యంలో. కానీ ఈ రోజు మిషన్ భగీరథతో ప్రతి తండాలో, చిన్న ఊరులో కూడా పరిశుద్ధమైన నీరును సరఫరా చేస్తోంది. మంచినీళ్లు కూడా ఇవ్వలేదు కాంగ్రెస్ పాలనలో. పదేండ్ల కాలంలో మారుమూల తండాలకు మంచి నీళ్లు తెచ్చి ఇచ్చాం అని కేసీఆర్ తెలిపారు. తెలంగాణ వచ్చిన కొత్తలో కరెంట్ లేదు, సాగు, మంచినీళ్లు లేవు. ప్రజలంతా బతుకపోవుడు. అర్ధరాత్రి కరెంట్ కోసం పోయి తాండూరులో 40 మంది రైతులు షాకులతో, పాములు కరిచి చనిపోయారు. ఇవన్నీ మీరు ఆలోచించాలి. బీఆర్ఎస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత తెలంగాణను ఏ విధంగా ముందుకు తీసుకెళ్లాలని ఆర్థికనిపుణులతో చర్చించి ఒక లైన్ తీసుకున్నాం.పేదల సంక్షేమాన్ని ముందు తీసుకున్నాం. రూ. 200 ఉన్న పెన్షన్‌ను రూ. 2 వేలు చేశాం. కంటి వెలుగు ద్వారా కండ్లద్దాలు పంపిణీ చేశారు. గర్భిణుల కోసం కేసీఆర్ కిట్, అమ్మ ఒడి వాహనాలు అందుబాటులోకి తెచ్చాం. కల్యాణలక్ష్మి, షాదీముబారక్ వంటి కార్యక్రమాలు అమలు చేశాం అని కేసీఆర్ తెలిపారు.సంక్షేమం తర్వాత వ్యవసాయ రంగం తీసుకున్నాం. వ్యవసాయం బాగుంటే, రైతులు చల్లగా ఉంటే దేశం కూడా బాగుంటది. ప్రాజెక్టుల కింద నీళ్లు పారుతే ఇతర రాష్ట్రాల్లో పన్నులు వసూళ్లు చేస్తరు. మేం నీటి తిరువా రద్దు చేశాం. మేలైన విద్యుత్ 24 గంటలు ఫ్రీ ఇస్తున్నాం. రైతుబంధును పుట్టించిందే కేసీఆర్. అదృష్టం బాగాలేక రైతు ఎవరైనా చనిపోతే దినవారం లోపే 5 లక్షల బీమా ఇస్తున్నాం. 7500కొనుగోలు కేంద్రాల ద్వారా ధాన్యం కొంటున్నాం. ప్రభుత్వానికి నష్టం వచ్చినప్పటికీ రైతులు బాగుండాలని మద్దతు ధరకు కొంటున్నాం. ఆ డబ్బులు కూడా మీ బ్యాంకు ఖాతాలో వేస్తున్నామని కేసీఆర్ గుర్తు చేశారు. కర్ణాటక ప్రజలు, రైతులు కాంగ్రెస్ పార్టీని గెలిపిస్తే.. ఐదు గంటల కరెంటే ఇస్తున్నారు.. తెలంగాణలో కూడా కాంగ్రెస్‌కు ఓటేస్తే మన గతి కూడా అంతే అయితది అని సీఎం కేసీఆర్ హెచ్చరించారు. తాండూరు నియోజకవర్గంలో ఏర్పాటు చేసిన బీఆర్ఎస్ ప్రజా ఆశీర్వాద సభలో కేసీఆర్ పాల్గొని, పైలట్ రోహిత్ రెడ్డికి మద్దతుగా ప్రసంగించారు. రైతుబంధు తప్పకుండా ఉంటది.. ఉండుడే కాదు. రేపు రోహిత్ రెడ్డి గెలిస్తే 10 వేలనుంచి 16 వేలకు పోతది. రోహిత్ గెలిస్తేనే ఉంటది. కత్తి ఒకరికి ఇచ్చియుద్ధం ఇంకొకరిని చేయమంటే ధర్మం కాదు కదా..? రైతుల పక్షాన, ప్రజల పక్షాన ఉండే వారి చేతిలో కత్తి పెడితేనే వాళ్లు మిమ్మల్ని కాపాడుతారు. 24 గంటల కరెంట్ ఉంటది రోహిత్ రెడ్డి గెలిస్తేనే లేదంటే కరెంట్ ఆగమైపోతది. కాబట్టి మీరు రోహిత్‌కు ఓటేయాలన్నారు. ఇంకో డేంజర్ మాట చెబుతున్నారు కాంగ్రెసోళ్లు. వీఆర్వోల రాజ్యం, ప్రభుత్వం చేతిలో రైతుల బతుకు ఉండే. ఇప్పుడు మీ బొటనవేలు పెడితేనే భూ యజమాన్యం మారుతది. ముఖ్యమంత్రికి కూడా ఆ అధికారం లేదు. ప్రభుత్వం మీకు ధారపోసిన ఆ అధికారాన్ని పొడగొట్టు కుంటారా..? కాపాడుకుంటారా..? అనేది మీరే నిర్ణయించుకోవాలి అని కేసీఆర్ సూచించారు. కాంగ్రెసోళ్లు చెప్తున్నారు అధికారంలోకి వస్తే అది వచ్చేది లేదు సచ్చేది లేదు కానీ ధరణిని బంగాళాఖాతంలో వేస్తరట. భూమత పెడుతరట. అది భూమాతనా..? భూ మేతనా..? ధరణి తీసేస్తే రైతుబంధు డబ్బులు ఎలా రావాలి. ఇది తీవ్రమైన సమస్య. రైతాంగానికి జీవన్మరణ సమస్య. కాబట్టి మీరంతా సీరియస్‌గా ఆలోచించాలి. మేం పాత పద్ధతి పెడుతామని చెప్తున్నారు. మళ్లీ పట్వారీలు, పాత కథనే వస్తది. మళ్లీ దళారి రాజ్యమే వస్తది. కాంగ్రెస్ అంటేనే దళారీ, పైరవీకారుల రాజ్యం. మన భూములు మనకు కాకుండా చేసే కుట్ర జరుగుతుంది. చాలా కష్టపడి ధరణి తెచ్చాం. కరెంట్ తెచ్చాం. అవన్నీ కూడా తీసేస్తాం అంటున్నారు. కాబట్టి ఆలోచించి ఓటు వేయాలని కేసీఆర్ కోరారు. తాండూరు బీఆర్ఎస్ అభ్యర్థి పైలట్ రోహిత్ రెడ్డి నిజాయితీపరుడు.. ఆయన కోరిన కోరికలన్నీ తప్పకుండా నెరవేర్చి, ఈ నియోజక వర్గాన్ని మరింత అభివృద్ధి చేస్తామని ముఖ్యమంత్రి కేసీఆర్ స్పష్టం చేశారు. తాండూరు నియోజకవర్గంలో ఏర్పాటు చేసిన బీఆర్ఎస్ ప్రజా ఆశీర్వాద సభలో కేసీఆర్ పాల్గొని, పైలట్ రోహిత్ రెడ్డికి మద్దతుగా ప్రసంగించారు. జినుగుర్తిలో ఇండస్ట్రీయల్ పార్కు కావాలని, లారీలు పట్టణంలో ఎక్కడంటే నిలబడుతు న్నాయని చెప్పారు. మహేందర్ రెడ్డికి ధన్యవాదాలు.. ఈసారి రోహిత్ రెడ్డికి టికెట్ ఇద్దామంటే ఆయన కూడా పెద్ద మనసు చేసుకుని అంగీకరించారు. ఆయన ఆశీస్సులు కూడా మనకు ఉన్నాయి. రోహిత్ రెడ్డి నిజాయితీకి నిలబడ్డ మనిషి. బీజేపీ వాళ్లు వచ్చి మన ప్రభుత్వాన్ని కూలగొట్టాలని కుట్ర చేస్తే వాళ్లను పట్టించి జైల్లో వేయించారు. బ్రహ్మాండమైన పని చేసిండు. నిజాయితీకి నిలబడ్డాడు. ఆయన అడిగింది ఏది కాదనకుండా మంజూరు చేస్తున్నాను. ఆయన వ్యక్తిగతంగా ఏది అడగలేదు. తాండూరు వెనుకబడ్డ ప్రాంతం. బోర్డర్‌లో ఉండే ప్రాంతం. నాకు బాగా తెలుసు. తప్పకుండా పాలిటెక్నిక్ కాలేజీతో పాటు మిగతావి కూడా ఇచ్చేద్దాం. తప్పకుండా మంజూరు చేస్తాను అవేమీ గొంతెమ్మ కోరికలు కావు. ఢిల్లీ నుంచి తెచ్చేటివి కావు. హైదరాబాద్‌లో చేసే పని కాబట్టి నూటికి నూరు శాతం నెరవేరుస్తాను అని కేసీఆర్ హామీ ఇచ్చారు.తండాల్లో లంబాడీ బిడ్డలే రాజ్యమేలుతున్నారు..

కెసిఆర్ పెద్ద కొడుకు సతీష్ అన్న -

భారీ మెజారిటీతో గెలిపించాలి



(మొదటిపేజీ తరువాయి)

హస్తానికి అధికారమిస్తే అంధకారమేనని అన్నారు.

పాలిచ్చే ఆవు కావాలా? పాడిచే దున్నపోతు కావాలా?

కాంగ్రెస్ హయాంలో రైతులు తీవ్ర ఇబ్బందులు పడ్డారని విద్యుత్ సరఫరా పై మాట్లాడే నైతిక హక్కు కాంగ్రెస్ కు లేదని మండిపడ్డారు. తెలంగాణలో రైతులు ఏ పంపుసెట్టు వాడుతున్నారో కూడా టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డికి తెలియదని దుయ్యబట్టారు. 24 గంటలు కరెంటు ఇచ్చే బారాస కావాలో.... మూడు గంటలు కరెంటు ఇచ్చే కాంగ్రెస్ కావాలో ప్రజలే తేల్చుకోవాలని మంత్రి కేటీఆర్ అన్నారు. తెలంగాణ రాకముందు 55 సంవత్సరాలు పరిపాలించిన కాంగ్రెస్ ప్రజలకు ఏం చేసిందో ప్రజలు ఆలోచించుకోవాలని అన్నారు. కాంగ్రెస్ పాలనలో కరెంటు కష్టాలు, ఆడబిడ్డలకు మంచినీటి కష్టాలు తీరలేదని ఆరోపించారు. ఎన్నికల అనగానే అందరూ ఏగేసుకుంటూ వస్తారని వారి మాటలు నమ్మి మోసపోవద్దని ఒక క్షణం ఆలోచించి ఓటు వేయాలని అన్నారు. వ్యవసాయ రంగానికి మూడు గంటల కరెంటు సరిపోతుందని 10 హెచ్పి మోటర్లు వినియోగిస్తున్నారని రేవంత్ చెబుతున్నప్పటికీ, వాస్తవానికి రాష్ట్రంలో ఎక్కడ కూడా ఏ రైతు కూడా 10 హెచ్పి పంపుసెట్లు ఉపయోగించడం లేదని కేటీఆర్ అన్నారు.

కరెంటుపై అనుమానం ఉంటే కాంగ్రెస్ నాయకులు కరెంటు తీగలు ముట్టుకోవాలి

తెలంగాణలో టిఆర్ఎస్ ప్రభుత్వం వచ్చాక కరెంటు మంచినీటి సమస్యలు పరిష్కరించామని తెలిపారు. 24 గంటల కరెంటుపై అనుమానం ఉంటే హుస్నాబాద్ నియోజకవర్గంలో ఏ ఊర్లోనైనా కరెంటు తీగలు పట్టుకుంటే కాంగ్రెస్ నాయకులకు తెలుస్తుందని అన్నారు. కాంగ్రెస్ ఒక్క ఛాన్స్ ఇవ్వాలని కాంగ్రెస్ నేతలు అడుగుతున్నారని ఒకటి కాదు 11 ఛాన్సులు ఇచ్చినా కూడా కాంగ్రెస్ చేసింది ఏమీ లేదని మండిపడ్డారు. పొన్నం ప్రభాకర్ తన సొంత గడ్డ కరీంనగర్లో గెలువలేక చతికిలబడి హుస్నాబాద్ నియోజకవర్గానికి వచ్చాడని అక్కడ అక్కడ గెలువని ఆయన ఇక్కడ గెలుస్తాడా అని ప్రశ్నించారు. క్లబ్బులు పబ్బులు తప్ప రాహుల్ గాంధీకి ఏమీ తెలియదు. రాహుల్ గాంధీకి క్లబ్బులు పబ్బులు తప్ప రైతాంగ పరిస్థితులు ఏమీ తెలియవని రాహుల్ రైతు డిక్లరేషన్ పై వరంగల్ లో మాట్లాడడం హాస్యాస్పదమన్నా రు.ప్రధాని మోడీ తనకు తానుగా ప్రియమైన ప్రధానమంత్రిని అని ప్రచారం చేసుకుంటాడని, కానీ మోడీ ఫిరమైన ప్రధానమంత్రి అని ఎద్దేవా చేశారు. రూ. 1200 ల గ్యాస్ సిలిండర్ పై మోడీ ప్రభుత్వం అదనంగా 800 వేస్తున్నారన్నారు. రేపు భారాస గెలవగానే 500 కే సిలిండర్ ఇస్తామని ప్రకటించారు. ఆడబిడ్డలకు సౌభాగ్య లక్ష్మి అత్తలకు (వృద్ధులకు) పెన్షన్ పెంపు. తెల్ల రేషన్ కార్డు ఉన్న ప్రతి మహిళకు నెలకు 3000 రూపాయలు ఇచ్చే విధంగా కేసీఆర్ ప్రణాళిక చేస్తున్నారని అన్నారు. అలాగే వృద్ధాప్య పింఛన్లు దశలవారీగా 5000 వరకు పొడగిస్తామని అన్నారు.

ఎమ్మెల్యే సతీష్ పై ప్రశంసల జల్లు

హుస్నాబాద్ ఉద్యమాల పురిటి గడ్డ అని, అలాంటి గడ్డపై సతీష్ అన్న హుస్నాబాద్ అభివృద్ధిపై తొమ్మిదిన్నర సంవత్సరాలుగా చేసిన అభివృద్ధి పనులను విద్యార్థికి ఇచ్చే ప్రోగ్రెస్ కార్డు లాగా అభివృద్ధి పనులను వివరించారని కితాబు ఇచ్చారు. ప్రోగ్రెస్ రిపోర్టు చూసి ప్రజలే మార్కులు వేయాలని అన్నారు. మరి 55 సంవత్సరాలు పరిపాలించిన కాంగ్రెస్ వాళ్లకు ఇలా చెప్పే దమ్ముందా అని ప్రశ్నించారు. గౌరవెల్లి ప్రాజెక్టుతో నియోజకవర్గంలోని లక్ష ఎకరాలు సస్యశ్యామలం ఇప్పటికే గౌరవెల్లి ప్రాజెక్టు విజయవంతంగా రెండు ట్రాయల్ రన్స్ చేసిందని, రాబోయే రోజుల్లో లక్ష ఎకరాలకు నీరు అందించి హుస్నాబాద్ నియోజకవర్గం మొత్తం నీటితో సస్యశ్యామలమవుతుందని అన్నారు.

prajamantalau daily pages (22-11)_times of varha main (13-2).qxd 11/23/2023 1:29 AM Page 4

పోలింగ్ నిర్వహణకు కట్టుదిట్టమైన చర్యలు

సీనియర్ డీ.ఈ.సి నీతిష్ వ్యాస్



భూపాలపల్లి,ప్రతినిధి నవంబర్ 22 (ప్రజామంటలు) : ఈ నెల 30న జరిగే అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ సక్రమంగా జరిగేందుకు కట్టు దిట్టమైన చర్యలు తీసుకోవాలని సీనియర్ డీ.ఈ.సి నీతిష్ వ్యాస్ అన్నారు. బుధవారం ఢిల్లీ నుండి సీనియర్ డీ.ఈ.సి నీతిష్ వ్యాస్ , ఇతర ఉన్నతాధికారులతో కలిసి రాష్ట్ర శాసనసభకు జరగబోయే సాధారణ ఎన్నికల ఏర్పాట్లపై జిల్లా ఎన్నికల అధికారులతో వీడియో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతన ఓటర్లకు ఓటర్ గుర్తింపు కార్డుల పంపిణీ సకాలంలో జరిగేలా చర్యలు తీసుకోవాలని ఆ యన పేర్కొన్నారు. ఓటరు గుర్తింపు కార్డుల పంపిణీ నివేదిక వివరాలను సమర్పించాలని అన్నారు. జిల్లాలో ఉన్న చివరి ఓటరు వరకు తప్పనిసరిగా ఓటరు సమాచార స్లిప్పుల పంపిణీ చేయాలని. అన్నారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో పోటి చేసే అభ్యర్థులకు తప్పనిసరిగా ఇంటి నుంచి ఓటు హక్కు వినియోగించుకునే ఓటర్ల జాబితా, అత్యవసర సేవల పోస్టల్ బ్యాలెట్ ఓటర్ల జాబితా వివరా లను అందజేయాలని అన్నారు. ఇంటి వద్ద నుంచి ఓటు సేకరణ వివరాలను ప్రతి రోజూ మీడియా ద్వారా తెలియ జేయాలని అన్నారు. పోలింగ్ రోజు విధులు నిర్వహించే ప్రభుత్వ ఉద్యో గులు, ఇతర సిబ్బంది పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం కల్పించాల న్నారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో ఈవిఎం యంత్రాల ర్యాండమైజేషన్ పూర్తి చేసి, ఈవిఎం కమిషనింగ్ ప్రక్రియ ప్రారంభిం చాలని అన్నారు. పోలింగ్ సిబ్బంది ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తి చేసి, వారికి అవసరమైన శిక్షణ అందించాల న్నారు. ప్రతి అసెంబ్లీ నియోజక వర్గ పరిధిలో ఈవిఎం యంత్రాల డిస్ట్రి బ్యూషన్ కేంద్రాలు, రిసెప్షన్ కేంద్రాల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. ఎన్నికల సమయంలో అక్ర మ డబ్బు మద్యం పంపిణీ జరగకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని, ఎన్నికల తనిఖీలలో భాగంగా నగదు జప్తు చేసే సమయంలో ఎన్నికల కమి షన్ నిర్దేశించిన మార్గదర్శ కాలను తూచా తప్పకుండా పాటించాలన్నారు. సి విజల్ యాప్ వినియోగం పై విస్తృత ప్రచారం కల్పించాలని అన్నా రు. పట్టణ ప్రాంతాల్లోని పోలింగ్ కేం ద్రాల్లో 100 శాతం గ్రామీణ ప్రాంతాల్లోని పోలింగ్ కేంద్రాలో 60శాతం వెబ్ క్యాస్టింగ్ చేయాలని, మిగిలిన పోలింగ్ కేంద్రాల బయట సిసి కె మేరాలు ఏర్పాటు చేయాలని అన్నా రు. ఎన్నికల ప్రచారం సంబంధించి సమావేశాలు, సభలు ని ర్వహించుకునేందుకు రాజకీయ పార్టీల ప్రతినిధుల, అభ్యర్థుల నుంచి వచ్చే ద రఖాస్తులకు ఎప్పటికప్పుడు సకాలంలో అను మతులు మంజూరు చేయాలని అన్నారు. ఎన్నికల కోడ్ ఉ ల్లంఘనల పై వచ్చే ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పరిష్కరించా లన్నారు.ఈ వీడియో సమావేశంలో జిల్లా ఎన్నికల అధికారి భవేష్ మిశ్రా, అదనపు కలెక్టర్ వెంకబే శ్వర్లు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

ఒకరిపై ఒకరు దాడులు తప్ప ప్రజల శ్రేయస్సు అవసరం లేదా

ఇంకెప్పుడూ మంథని నియోజకవర్గం అభివృద్ధి

దాడులు చేసే నాయకులు కావాలా....

దగ్గరుండి పనిచేసే సేవకులు కావాలా

బీఎస్పీ అభ్యర్థి చల్లా నారాయణరెడ్డి



భూపాలపల్లి ప్రతినిధి నవంబర్ 22 (ప్రజామంటలు) : ఒకరిపై ఒకరు దాడులు తప్ప ప్రజల శ్రేయ స్సు అవసరం లేదా, ఇంకెప్పుడూ మంథని నియోజకవర్గం అభివృద్ధి, దాడులు చేసే నాయకులు కావాలా.... దగ్గరుండి పనిచేసే సేవకులు కావాలా అని బీఎస్పీ అభ్యర్థి చల్లా నారాయణ రెడ్డి అన్నారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ గత పాలకుల కాలంలో మంథని నియోజ కవర్గం అభివృద్ధిలో వెనుకబడింది, దాడుల్లో ముందుందని తీవ్ర స్థాయిలో ఆయన విమర్శించారు. మంథని నియో జకవర్గ బాగుపడాలంటే బహుజన స మాజ్ పార్టీ రావాలని ఆయన పిలుపు నిచ్చారు. వచ్చే ఎన్నికల్లో ఒక్కసారి అవకాశం ఇచ్చి చూడండి అభివృద్ధి అంటే ఏంటో చూసి చూపిస్తానని ఆ యన హామీ ఇచ్చారు. ఇక్కడి నాయకు లకు ఒకరిపై ఒకరు దాడి చేసుకునేం దుకే సమయం లేదని, ఇంకా ప్రజల శ్రే. యస్సు ఎప్పుడు పట్టించుకుంటారని ఆయన ఎద్దేవా చేశారు. పరిపాలనంటే దాడులు చేసు కునే తత్వం కాదని, పరి పాలన అంటే అందరిని కలుపుకు పోయే తత్వమని ఆయన సూచించారు. ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ హయాంలో గురుకులాలు ఎలా అభివృద్ధి చెందా యో, బహుజన సమాజ్ పార్టీ ఆ ధ్వర్యంలో తెలంగాణ అలా అభివృద్ధి చెందడం ఖాయమని ఆయన ధీమా వ్యక్తం చేశారు. రానున్న రోజుల్లో మంథ ని నియోజక ప్రజల్ని అభివృద్ధిలో అంబ రాన్ని ఎక్కిస్తానని ఆయన పిలుపుని చ్చారు. రాజకీయంలో దాడులు విరుద్ధ మని, నేతల కోసం ప్రజలు దాడులు చేసుకుంటే ప్రజలకే గాయాలు అవుతు న్నాయి తప్ప నేతలకు ఎలాంటి బాధ లేదని ఆయన తీవ్ర స్థాయిలో మండిప డ్డారు. ఇప్పటికైనా ఇక్కడి ప్రజలు ఆ లోచించి, వచ్చే ఎన్నికల్లో ఏనుగు గుర్తు పై ఓటేసి, ఒక్కసారి అవకాశం కల్పించా లని ఆయన కోరారు.

బీర్పూర్ మండలంలో బిజెపి విస్తృత ప్రచారం



జగిత్యాల నవంబర్ 22 (ప్రజా మంటలు) : బుదవారం బీర్పూర్ మండలం తాళ్ళ ధర్మారం మరియు కమ్మునూర్ మంగేలా గ్రామలలో గడపగడపకు బిజెపి కార్యక్రమంలో భాగంగా అసెంబ్లీ ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించి కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి మరియు సంక్షేమ పథకాల గురించి వివరిస్తూ కమలం పువ్వు గుర్తుకు ఓటేసి గెలిపించాల్సిందిగాబోగ శ్రావణి అభ్యర్థించారు. కార్యక్రమంలో భాగంగా తుంగూర్ గ్రామంలో జనతా పార్టీ బీర్పూర్ మండల నూతన కార్యాలయం ను మండల అధ్యక్షుడు మ్యాద జనార్దన్ ఆధ్వర్యంలో ప్రారంభించారు, అలాగే బిజెపి పనికి ఆకర్షితులైన కందనకుంట గ్రామానికి చెందిన బిఆర్ఎస్ ఉప సర్పంచ్ ఎదుల లావణ్య బిఆర్ఎస్ యూత్ లీడర్స్, కమిటీ మెంబెర్స్ పార్టీ లో చేరగా వారిని పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు పడాల తిరుపతి మండల అధ్యక్షులు మ్యాద జనార్దన్ జెనరల్ సెక్రటరీ ఆడెపు రమేష్,ప్రధాన కార్యదర్శి అప్పల జెలెందర్, జిల్లా కార్యవర్గ సభ్యులు బూట్ల మార్కండేయ, మండల ఉపాధ్యక్షులు దుంపేట మల్లేశం,ఐటి సెల్ జాయింట్ కన్వీనర్ భూమేశ్వర్, దళిత మోర్చ అధ్యక్షులు నారపాక ప్రభాకర్, బానుక నాగేష్,బీజేవైఎం మండల ప్రధాన కార్యదర్శి మంగరపు శ్రీనివాస్హనీనియర్ నాయకులు ఆడెపు నర్సయ్య,మామిడిపెల్లి లింగన్న బూత్ అధ్యక్షులు మాడిశెట్టి శ్రీనివాస్ ఉపాధ్యక్షులు భూపతి నర్సింగ్ బూత్ ప్రధాన కార్యదర్శి పెరిక వెంకటేశం పస రంజిత్,దుర్గం ఎమ్మెస్,బసనవేని మహేందర్,తాటితిరుపతి, గణేష్, కిరణ్, మహేందర్,రాజు,కళ్యాణ్, కార్యకర్తలు, యువకులు నాయకులు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

బోధన్‌లో బీఆర్ఎస్ ఎమ్మెల్యే షకీల్, కార్యకర్తలపై కాంగ్రెస్ గుండాల దాడిని ఖండించిన ఎమ్మెల్సీ కవిత



నిజామాబాద్నవంబర్ 22 (ప్రజామంటలు) : ఓటమికి భయపడే బీఆర్ఎస్ శ్రేణులపై దాడులని, బోధన్ లో బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి ఎమ్మెల్యే షకీల్, బీఆర్ఎస్ కార్యకర్తలపై కాంగ్రెస్ గుండాల దాడిని ఎమ్మెల్సీ కవిత తీవ్రంగా ఖండించారు. దాడి చేసిన వారిపై పోలీసులు కఠిన చర్యలు తీసుకోవాలని, 60 లక్షల గులాబీ సైన్యం ముందు మీరెంతని, సత్తా కలిగిన బీఆర్ఎస్ కార్యకర్తలు దాడులను ప్రజాక్షేత్రంలో దీటుగా ఎదుర్కొంటారని ఎమ్మెల్సీ కవిత అన్నారు. ఇలాంటి దాడులకు తెగబడితే కాంగ్రెస్ పార్టీకి ప్రజలే తగిన బుద్ధి చెబుతారని ఆమె హెచ్చరించారు.

బర్రెలక్కకు సీబీఐ మాజీ జేడీ మద్దతు



కొల్లాపూర్ నవంబర్ 22 (ప్రజా మంటలు) : నాగర్ కర్నూల్ జిల్లా కొల్లాపూర్ నియోజకవర్గంలో ఇండిపెండెంట్‌గా బరిలోకి దిగిన శిరీష (బర్రెలక్క)కు రక్షణ కల్పించాలని సీబీఐ మాజీ జేడీ లక్ష్మీనారాయణ అధికారులను కోరారు. ఆమె సోదరుడిపై దాడి అత్యంత బాధాకరమన్నారు. ఇలాంటి విపత్కర పరిస్థితుల్లో ఆమెకు, ఆమె కుటుంబ సభ్యులకు రక్షణ అవసరమని అభిప్రాయపడుతూ తెలంగాణ డీజీపీ, ఎన్నికల ప్రధాన అధికారికి తన ట్వీట్‌ను ట్యాగ్ చేశారు.

కాంగ్రెస్, బిఆర్ఎస్ నుండి బీఎస్పీలో చేరిన యువకులు



భూపాలపల్లి నవంబర్ 22 (ప్రజామంటలు) : దళిత బహుజనులను మోసం చేస్తున్న పార్టీలకు ఈ ఎన్నికల్లో ఓట్లు వేయమని జగిత్యాల రూరల్ మండలం గుల్లపేటకు చెందిన యువకులు కాంగ్రెస్, టీఆర్ఎస్ పార్టీల నుండి బీఎస్పీ లో చేరగా వారికీ జగిత్యాల జిల్లా అధ్యక్షుడు కాయితి శంకర్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర్యం వచ్చి 75 అవుతున్నా బడుగు బలహీన వర్గాలు ఎలాంటి అభివృద్ధికి నోచుకోలేద న్నారు బిఎస్పీ అధికారంలోకి వచ్చిన తర్వాత పేదలందరికీ న్యాయం జరుగుతుందన్నారు.మోసం చేసిన పార్టీలకు ఏనుగు గుర్తుకు ఓటువేసి బుద్దిచెప్పాలన్నారు.ఈ కార్యక్రమంలో బొల్లారపు సాగర్ , మెడపట్ల చందు ,సాగర్ , దీక్షిత్,చంద్రయ్య,లక్ష్మన్ తదితరులు పాల్గొన్నారు



జగిత్యాల పట్టణాన్ని అభివృద్ధి చేస్తున్న ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ కు మద్దతుగా కారు గుర్తుకు ఓటు వేసి తమ మొదటి ఓటు ను వినియోగిస్తామని ఎమ్మెల్యేను కలిసి మద్దతు తెలిపిన 24 వ వార్డు యువకులు.



సారంగాపూర్ మండల నాగునూరు గ్రామ మాజీ ఎంపీటీసీ రవీందర్రావు ఆధ్వర్యంలో వివిధ పార్టీల నుండి 10 మంది బిఆర్ఎస్ పార్టీ అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలకు ఆకర్షితులై బిఆర్ఎస్ పార్టీలో చేరగా కండువా వేసి ఆహ్వానించిన జగిత్యాల బి ఆర్ ఎస్ అభ్యర్థి డాక్టర్ సంజయ్ కుమార్, వెంట లచ్చక్కపేట సర్పంచ్ రమణారావు, గ్రామ శాఖ అధ్యక్షుడు ఆకుల తిరుపతి, యూత్ అధ్యక్షుడు జంగిలి మహేష్ ,అరకిల శంకర్ ,ఎవుసం గంగులు, బిట్ల రమేష్ ,బాసమళ్ళ ప్రభాకర్,తదితరులు పాల్గొన్నారు.



ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ సింహం గుర్తుపై పోటీ చేస్తున్న గల్ఫ్ సంఘాల నాయకులు బూత్కూరి కాంత (ధర్మపురి), గుగ్గిల్ల రవిగౌడ్ (వేములవాడ), చెన్నమనేని శ్రీనివాస్ రావు (కోరుట్ల), స్వదేశ్ పరికిపండ్ల (నిర్మల్)

తెలంగాణ ఇచ్చిన సోనియమ్మకు ఈసారి కృతజ్ఞత తెలుపుదాం

ప్రజాసంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు పేట భాస్కర్



కోరుట్ల నవంబర్ 22 (ప్రజా మంటలు) : తెలంగాణ ప్రజల ఆకాంక్షలను,ఆమరవీరుల త్యాగాలను గుర్తించి తెలంగాణ ఇచ్చిన సోనియమ్మకు ఈసారి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించి కృతజ్ఞత తెలుపుకుందామని తెలంగాణ ప్రజా సంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు,భారత్ బచావో స్టేట్ కౌన్సిల్ సభ్యులు పేట భాస్కర్ పిలుపు నిచ్చారు. మల్లాపూర్ మండల కేంద్రం తో పాటు ముత్యంపేట గ్రామంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణ రావుతో కలిసి భారత్ బచావో కరపత్రాలను ఆవిష్కరించారు. ఈసందర్భంగా పేట భాస్కర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో రెండు దఫాలుగా ఏర్పడ్డ ప్రభుత్వం ప్రజా వ్యతిరేక నిరంకుశ పాలన కొనసాగించిందని అనగారిన వర్గాల హక్కులను, సంక్షేమ ఫలాలను అందించడం లో విఫలమైందని దళిత బందు పేరిట ఎస్సీ కార్పొరేషన్ ఎత్తివేసిన ఘనత కేసీఆర్ దని దయ్యబట్టారు. అటు కేంద్ర ప్రభుత్వం సైతం ప్రభుత్వ రంగ సంస్థలను నిర్వీర్యం చేసి రాజ్యాంగాన్ని సమూలంగా ఎత్తివేసే కుట్రలు చేస్తున్నారని పేట భాస్కర్ ఆరోపించారు. ఈ కార్యక్రమంలో టిపిఎస్ జేఏసీ జిల్లా ఉపాధ్యక్షుడు షాహిద్ మహ్మద్ షేక్, మల్లాపూర్ అధ్యక్షులు ముద్దం చంద్రశేఖర్, గౌడ సంఘం మండల అధ్యక్షులు కోట గిరి ఆనంద్ గౌడ్.టిపిఎస్ జేఏసీ కార్యదర్శి నూతిపెల్లి రాజం, ఎంపిటిసి 2 మరిపెల్లి మల్లయ్య,చిట్టాపూర్ సర్పంచ్ కడకుంట్ల సాయి, వేంపేట ఉప సర్పంచ్ గోరుమంతుల ప్రవీణ్, రజక సం ఘం మండల కార్యదర్శి కదురుపాకు రాజేందర్, జిల్లా రైతు వేదిక నాయకులు ఇట్టేడి శ్రీదర్ రెడ్డి, అంబేద్కర్ సంఘా ల నాయకులు రామలక్ష్మణ్,మాట్ల రాజేశ్వర్, కాశవత్తుల గంగా రాం, శివరాత్రి నర్సయ్య,అరికుప్పల రాజం, ఆకుతోట భూమ య్య, హుస్సేన్, జటావత్ లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

మార్గదర్శకాలకు అనుగుణంగా ఎన్నికలు నిర్వహించాలి

పరిశీలకులు బసవ. రాజేంద్ర



జగిత్యాల నవంబర్ 22 (ప్రజామంటలు) : ఎలక్షన్ మార్గ దర్శకాలకు అనుగుగుంగా ఎన్నికలు నిర్వహించాలని ఎన్నికల పరిశీలకులు బసవ రాజేంద్ర అన్నారు. ధర్మపురి, జగిత్యాల నియోజకవర్గంలో జరుగుతున్న పోలింగ్ సిబ్బంది శిక్షణ తరగతులు, ఈ వి యం ల కమీషనింగ్ ప్రక్రియను, పోస్టల్ బ్యాలెట్ పోలింగ్ విధానాన్ని ఆయన పరిశీలించారు. అనంతరం ఎన్ ఎస్ఎస్ విద్యార్థినులతో గ్రూప్ ఫోటో దిగి, ఐఏఎస్ లాంటి ఉన్నత విద్యను అభ్యసించి మంచి హోదా లో ఉండాలని, లక్ష్యంతో చదవాలని పరిశీలకులు సూచిం చారు. ఈ కార్యక్రమంలో రిటర్నింగ్ అధికారి, అదనపు కలెక్టర్ దివాకర, తహశీల్దార్‌లు, సిబ్బంది పాల్గొన్నారు.

మౌంట్ కార్మెల్ హైస్కూల్ జగిత్యాలలో షీ టీం టీమ్ ఆధ్వర్యంలో

విద్యార్థినిలకు అవగాహన



జగిత్యాల నవంబర్ 22 (ప్రజా మంటలు) : జిల్లా ఎస్పీ ఆదే శాల మేరకు మౌంట్ కార్మెల్ హైస్కూల్ లో షీ టీం, ఎహెచ్టీ యూ ఆధ్వర్యంలో విద్యార్థినులకు అవగాహన సదస్సు నిర్వహిం చారు. ఈ సందర్భంగా జిల్లాలో మహిళలు హక్కులు , రక్షణకు షీ టీం ప్రత్యేకంగా పనిచేస్తుందన్నారు. అదే విధంగా షీ టీం పని విధానం, వివిధ అంశాలపై అవగాహన కల్పించారు. మహిళలు, యువతులు, విద్యార్థినిలు ఎలాంటి సమస్య ఉన్న నిర్భయంగా షీ టీం నెంబర్ కి 8712670783 సంప్రదిం చాలన్నారు. సామాజిక మధ్యమాలైన ఫేస్ బుక్, వాట్స్ అప్, ఇన్ స్టాగ్రామ్ ల వినియోగంలో చాలా జాగ్రత్తగా ఉండాలని , ఫోటోలు, వీడియోలను పోస్ట్ చేసే సమయంలో, వ్యక్తిగత భద్రతకు సంబంధించిన అన్ని రకాల చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ యొక్క కార్యక్రమంలో షీ టీమ్ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వర్లు, ఎస్ ఐ వేంకటేశ్వర్లు, మహిళా కానిస్టేబుల్స్ మరియు ఉపాధ్యాయులు, విద్యార్థినిలు పాల్గొన్నారు.

మండలంలోని గ్రామాల్లో బొమ్మ శ్రీరామ్ ప్రచారం

బొమ్మ వెంకన్న ఆశయ సాధన కోసం నన్ను ఆశీర్వదించండీ



చిగురుమామిడి నవంబర్ 22 (ప్రజా మంటలు) : అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో హుస్నాబాద్ నియోజకవర్గ బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థిగా మీ ముందుకు వచ్చానని బొమ్మ వెంకన్న ఆశయ సాధన కోసం నేను కృషి చేస్తానని నన్ను ఆశీర్వదించి ఓటు వేయాలని ఓటర్లను అభ్యర్థించాడు చిగురు మామిడి మండలంలోని ఇందుర్తి. ఓగులాపూర్. ముల్కనూర్. పీచుపల్లి, సీతా రాంపూర్, లంబాడి పల్లి గ్రామాలలో బుధవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయా గ్రామ ప్రజలను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమ పేరుతో అధికారంలోకి వచ్చిన టిఆర్ఎస్ పార్టీకి రెండుసార్లు అవకాశం ఇచ్చారు అలాగే కాంగ్రెస్ పార్టీ కూడా అవకాశం ఇచ్చారు ఈసారి బిజెపి పార్టీకి అవకాశం ఇవ్వండి అని ప్రజలను కోరారు టిఆర్ఎస్ ప్రభుత్వం పథకాల పేరుతో ప్రజలను మోసం చేస్తున్నదని పేర్కొన్నారు కాంగ్రెస్ ప్రభుత్వ పాలనను ప్రజలు చూశారు గనుక బిజెపి పార్టీకి అవకాశం ఇచ్చి కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యే గా గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించాడు దేశంలో బిజెపి ప్రభుత్వం 20 రాష్ట్రాల్లో పని చేస్తుందని కేంద్రంలో బిజెపి రాష్ట్రంలో బిజెపి ఉంటే రాష్ట్రం మరింత అభివృద్ధి చెందే అవకాశం ఉన్నదని అందుకే కేంద్రంలో బిజెపి తెలంగాణ రాష్ట్రంలో బిజెపిని గెలిపించినట్లయితే మన రాష్ట్రం అభివృద్ధి పథంలో నడుస్తున్నదని హుస్నాబాద్ బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి బొమ్మ శ్రీరాం చక్రవర్తి అన్నారు. బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వస్తే రైతులు పండించిన పంటలకు మూడు వేల ఒక వంద గిట్టుబాటు ధర కల్పిస్తామని అలాగే ఆడపిల్ల జన్మిస్తే రెండు లక్షల రూపాయల ఇన్సూరెన్స్ చేస్తామని వెల్లడించారు గ్రామాలలో కొన్ని కుటుంబా లలో మద్యపానం వల్ల గొడవలు జరుగుతున్నావని గ్రామాలలో జోరుగా బెల్ట్ షాపులు కొనసాగుతున్నాయని బిజెపి అధికారంలోకి వస్తే బెల్ట్ షాపులను రద్దు చేస్తామని పేర్కొన్నారు బడుగు బలహీన వర్గాల కోసం మా తండ్రిగారు పనిచేశారని మద్యం మాఫియా ఇసుక మాఫియా భూదంద కార్యక్రమాలు విచ్చలవిడిగా జరుగుతున్నవని వాటికి నేను వ్యతిరేకినని పేర్కొన్నారు ఇందుర్తి గ్రామం ఎంతో అభివృద్ధి చెందవలసిన గ్రామమని అసెంబ్లీ నియోజకవర్గంగా పేర్కొన్న ఈ ఇందుర్తి అభివృద్ధిలో వెనక పడటం చాలా బాధాకరమని అన్నారు రానున్న ప్రతి ఒక్కరికి అందుబాటులో ఉంటానని ఈనెల 30వ తేదీన జరిగే అసెంబ్లీ ఎన్ని కల్లో కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు బిజెపి మండల ప్రధాన కార్యదర్శిపైడిపల్లి శ్రీనివాస్, భగవాన్ రెడ్డి, ముద్దుమాణిక్యం ఎంపిటిసి అచ్చ రవీందర్, బిజెపి నాయకులు, వంగర మల్లేశం, పోలోజు సంతోష్, గార్ల దాసు, సతీష్, బూదార్తి మహేందర్, చెప్పాల మురళి మనోహర్, కూన సంతోష్, కోమటిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, ముంజ చంద్రయ్య, పెందోట రఘునాథ్, గట్టు ఎల్లయ్య, వివిధ గ్రామాల బిజెపి జనసేన కార్యకర్తలు పాల్గొన్నారు.

prajamantalau daily pages (22-11)_times of varha main (13-2).qxd 11/23/2023 1:29 AM Page 5

ఎన్నికలు సజావుగా నిర్వహించేందుకు సర్వం సిద్ధం

వీడియో సమావేశంలో జిల్లా కలెక్టర్ వెల్లడి



జగిత్యాల నవంబర్ 22 (ప్రజా మంటలు) : అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ జిల్లాలో సజావుగా నిర్వహించేందుకు సిబ్బందికి అవసరమైన శిక్షణ అందించి సన్నద్ధంగా ఉన్నామని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారిణి షేక్ యాస్మిన్ బాషా అన్నారు. బుధవారం ఢిల్లీ నుండి సీనియర్ డిప్యూటీ ఎలక్షన్ కమిషనర్ నితీష్ వ్యాస్ తెలంగాణ రాష్ట్ర శాసనసభకు జరగబోయే సాధారణ ఎన్నికల ఏర్పాట్లపై జిల్లా ఎన్నికల అధికారులతో నిర్వహించిన వీడియో సమావేశంలో సమీకృత జిల్లా కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి కలెక్టర్, అదనపు కలెక్టర్ లు పాల్గొన్నారు. అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ నిర్వహణ, ఓటరు గుర్తింపు కార్డుల పంపిణీ, ఓటరు సమాచార స్లిప్పుల పంపిణీ, బ్యాలెట్ పత్రాల ముద్రణ, ఈవిఎం యంత్రాల కమిషనింగ్, ఇంటి నుంచి ఓటు సేకరణ, పోలింగ్ సిబ్బంది శిక్షణ, రిసెప్షన్, డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల ఏర్పాటు, తదితర అంశాలపై సీనియర్ డిప్యూటీ ఎలక్షన్ కమిషనర్ నితీష్ వ్యాస్ జిల్లా కలెక్టర్ లకు పలు సూచనలు చేశారు. జిల్లాలో ఓటర్ గుర్తింపు కార్డులు ముద్రణకు 95973 ఆర్డర్ పెట్టామని, ఇప్పటివరకు 66735 కార్డులు పంపిణీ చేశామని అన్నారు. మిగతా 2923 కార్డులు వెండర్ నుండి తెప్పించి పంపిణీ చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. ఓటరు సమాచార స్లిప్పులు ఇప్పటివరకు 81.29 శాతం పంపిణీ చేశామని, వీటితో పాటు సి విజిల్ కరపత్రాలను కూడా పంపిణీ చేస్తున్నామని తెలిపారు. ఇంటి నుంచి ఓటు హక్కు వినియోగించు కొనుటకు జిల్లాలో 1141 ఉన్నాయని, ఈ నెల 24,25 తేదీలలో ఇంటినుండి ఓటుహక్కు వినియోగించు కొనుటకు 72 టీమ్ లను ఏర్పాటు చేశామని తెలిపారు. పోలింగ్ సిబ్బంది ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తి చేసామని, పోలింగ్ సిబ్బందికి అవసరమైన శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, పకడ్బందీగా పోలింగ్ నిర్వహించేందుకు సన్నద్ధమవుతున్నామని అన్నారు. పోలింగ్ నాడు విధులు నిర్వహించే సిబ్బందికి ఓటు హక్కు కల్పించేందుకు రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో పోస్టల్ బ్యాలెట్ ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. జిల్లాలో కౌంటింగ్ నిర్వహణ కోసం అవసరమైన సిబ్బందిని నియమించి వారికి శిక్షణ అందిస్తున్నామని, పకడ్బందీగా కౌంటింగ్ నిర్వహించేందుకు ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నామన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ బి.ఎస్.లత, నోడల్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

అసెంబ్లీ ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకోవాలి

లక్ష్మీనర్సింహా రావును గెలిపించండి

-రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ బోయినపల్లి వినోద్ కుమార్



కోరుట్ల /కథలా పూర్ నవంబర్ 22(ప్రజా మంటలు) : ఇంటింటికి వెళ్లి రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రతి ఓటరుకు మరోసారి గుర్తు చేయాలని, అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో బి.ఆర్.ఎస్. పార్టీ విడుదల చేసిన మేనిఫెస్టోలోని అంశాలను ఓటర్లకు వివరించాలని రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ బోయినపల్లి వినోద్ కుమార్ పార్టీ క్యాడర్ ను కోరారు. కథలపూర్ మండల కేంద్రం లోని ఫంక్షన్ హాల్ లో పార్టీ మండల ప్రజా ప్రతినిధులు ముఖ్య నాయకులు కార్యకర్తలతో మార్క్ ఫెడ్ మాజీ చైర్మెన్ లోక బాపు రెడ్డి గారితో కలిసి ప్రణాళిక సంఘం ఉప అధ్యక్షులు వినోద్ కుమార్ సమావేశమయ్యారు... ఈ సందర్భంగా వినోద్ కుమార్ మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకొని ప్రతి ఓటరును కలిసి బీ.ఆర్.ఎస్. పార్టీ వేములవాడ అసెంబ్లీ నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ లక్ష్మీనరసింహారావును భారీ ఓట్ల మెజారిటీతో గెలుపించుకోవాలని, అందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పార్టీ క్యాడర్ ను కోరారు. అసెంబ్లీ ఎన్నికల్లో పార్టీ నాయకులు, కార్యకర్తలు అనుసరించాల్సిన వ్యూహాలను వినోద్ కుమార్ వివరించారు. ఈ సమావేశంలో మార్క్ ఫెడ్ మాజీ చైర్మెన్ లోక బాపు రెడ్డి,కథలపూర్ జెడ్పిటిసి నాగం భూమయ్య, ఎంపీపీ జవ్వాజి రేవతి, మార్కెట్ కమిటీ చైర్మన్ గుండరపు సౌజన్య గంగాధర్, పార్టీ మండల అధ్యక్షులు గంగా ప్రసాద్ ,సర్పంచులు, ఎంపీటీసీలు,సింగిల్ విండో సభ్యులు,రైతు బంధు సమితి సభ్యులు,పార్టీ నాయకులు,మహిళ నాయకురాలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

రానున్న పార్లమెంట్ సమావేశాల్లో ఎమర్జెన్సీ పోరాట యోధులకు పెన్షన్ బిల్లు పెట్టాలి

-భారత్ సురక్షణ సమితి నాయకులు ఏసిఎస్ రాజు



జగిత్యాల నవంబర్ 22 (ప్రజా మంటలు) : జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో సందర్భంగా ఏసిఎస్ రాజు మాట్లాడుతూ లోకతంత్ర జాతీయ నేతల పిలుపు మేరకు రానున్న పార్లమెంట్ సమావేశాల్లో ఎమర్జెన్సీ పోరాట యోధుల కు పెన్షన్ బిల్లు పెట్టాలని అన్ని జిల్లాల నుండి వినతులు పంపాలని పోరాట యోధుల సమస్యలు వారికీ ఇవ్వవలిసిన వేతన బిల్లు పార్లమెంట్ క్యాబినెట్ సమావేశాలలో పెట్టాలని కోరారు. 1975-77వరకు ఎమర్జెన్సీ లో సత్యాగ్రహాలు ఎన్నో పోరాటాలు చేసి జైలు కు పోయినము ,కుటుంబపరంగా ఎన్నో సమస్యలు ఎదురుకున్నమని. మాలో చాల మంది చనిపొయినారు కూడా దాదాపు 48సం జరిగినది ఒక్కరికి 65 సం లు నుండి 70 సం లు వయస్సు కూడా ఉన్నాయని అందుకుగాను బిజెపి అధికారంలో వచ్చిందని ఎమర్జెన్సీ పోరాడిన వారికీ సేవ చేసిన వారికీ ఉపకార వేతనాలతో కుడిన పెన్షన్ ఇవ్వాలని పెద్దలు మాజీ ప్రధాని వాజ్ పాయి మరియు మాజీ ఉపప్రధాని అద్వాని మరియు పార్టి పెద్దలు చెప్పిన సంధర్భలు తీర్మానాలు చేసినారని తెలిసినదని అన్నారు .స్వతంత్ర సమరయోధులకు ఇచ్చే పెన్షన్ మాదిరిగా భరత్ సురక్ష సమితి సబ్యుల అందరికి పెన్షన్ వచ్చే విధంగా కేంద్ర ప్రభుత్వం ద్వారా మంజురు చేయించగలరని కోరారు . అందుకుగాను మా పోరాట యోధుల బిల్లు ఈ క్యాబినెట్ లో ప్రవేశ పెట్టి మా వృద్ధులను ఆదుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలోమాజీ కౌన్సిలర్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఏసిఎస్ రాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి అక్కినపెల్లి కాశీ నాదం, జిల్లా కార్యదర్శి సింగం గంగాధర్, జిల్లా ఉ పాధ్యక్షులు వేముల పోచమళ్లు , బాషెట్టి దుబ్బరాజం, ఎండీ కుర్షిద్, ఎండీ శమియుద్దిన్, గాధాసు భుమన్న, వేముల దేవరాజు, వనమాల సత్యనారాయన, ఒడ్డపెళ్ళి మురళి, నరెందుల శ్రీనివాస్. తునికి అంజన్న, కొత్తకొండ బాలన్న, బోగ దేవన్న తదితర సభ్యులు పాల్గొన్నారు..

భగవద్గీత శిక్షణ తరగతులు ప్రారంభం



కోరుట్ల నవంబర్ 22(ప్రజా మంటలు)

కోరుట్ల పట్టణం లోని గడిబురుజు వద్ద గల విశ్వ శాంతి ఇంగ్లీష్ మీడియం లో ఈరోజు భగవద్గీత శిక్షణ తరగతులు సీనియర్ పాత్రికేయులు మరియు అంద్రో పన్యాసకులు బట్టు హరికృష్ణ ఆధ్వర్యంలో శిక్షణ తరగతులు ప్రారంభం అయ్యాయి. ముందుగా శ్రీ కృష్ణుని విగ్రహానికి అభిషేకాదులు నిర్వహించి తరగతులు ప్రారంభించారు.ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్, ప్రిన్సిపాల్ బ్రహ్మన్న గారి శంకర్ శర్మ, చీటీ సత్యంరావు లు మాట్లాడుతూ భగవద్గీత నేర్చుకోవడం వల్ల మంచి నడవడిక మరియు భాష పట్ల అవగాహన ఏర్పడి వాక్ శుద్ధి కలుగుతుందని విద్యార్థులు తమ విద్య లో చక్కని ప్రావిన్యాన్ని చూపుతారని తెలిపారు. ఈ కార్యక్రమం లో పాఠశాల ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

ఎల్కతుర్తిలో సర్పంచ్ కుమ్మడి నిరంజన్ రెడ్డి ఆధ్వర్యంలో ఇంటింటా ప్రచారం



ఎల్కతుర్తి నవంబర్ 22(ప్రజా మంటలు) : ఎల్కతుర్తి గ్రామంలో సర్పంచ్ కొమ్మిడి నిరంజన్ రెడ్డి వార్డు సభ్యులతో సహా బిఆర్ఎస్ యువ నాయకుల చే గ్రామం మొత్తం తిరుగుతూ బిఆర్ఎస్ అభ్యర్థి ఒడితల సతీష్ బాబు ను అధిక మెజార్టీతో గెలిపించాలని ఇంటింటా ప్రచారం మొదలుపెట్టారు ప్రతి ఒక్కరికి బి ఆర్ ఎస్ చేసిన పనులన్నీ ఒక్కొక్కటి వివరించి ప్రజలకు తెలియజేశారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు వెంకటేష్ యాదవ్ అల్లకొండ రాజు శ్రీకాంత్ యాదవ్ జంపాల మనోజ్ లోకిని తిరుపతి పైడిపల్లి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

బిజెపి యువ నేతల ఇంటింటా ప్రచారం



ఎల్కతుర్తి నవంబర్ 22 (ప్రజా మంటలు) : ఎల్కతుర్తి మండల పరిధిలోని దామెర గ్రామంలో హుస్నాబాద్ బిజెపి అభ్యర్థి బొమ్మ శ్రీరామ్ చక్రవర్తిని ఎమ్మెల్యేగా గెలిపించాలని ఇంటింటా ప్రచారం చేస్తూ అభివృద్ధి పనులు వివరించారు యువజన మోర్చా మండల అధ్యక్షులు మంతుర్తి శ్రీకాంత్ యాదవ్ ఆధ్వర్యంలో యువకులందరూ ఇంటింటా తిరుగుతూ మోడీ చేసిన అభివృద్ధి పనులు తెలుపుతూ కమలం పువ్వుకి ఓటు వేయాలని ఇంటింటికి తిరిగి ప్రచారం చేశారు బిజెపి అధికారంలోకి వస్తే బీసీ బిడ్డనే సీఎం నీ చేస్తుందని వెల్లడించారు ఈ కార్యక్రమంలో బిజెపి బూతు అధ్యక్షులు ఠాగూర్ శ్యాంసింగ్ రఘోత్తమ రెడ్డి అంజిరెడ్డి తిరుపతి యాదవ్ మధ్య అన్నయ్య పోలు గణేష్ తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల శిక్షణ తరగతులు ప్రారంభం

ఎన్నికల అధికారి సోమ రాజేశ్వర్



కోరుట్ల నవంబర్ 22 (ప్రజా మంటలు) : కోరుట్ల ఎన్నికల అధికారి రాజేశ్వర్ ఆధ్వర్యంలో మాస్టర్ ట్రైనర్స్ కోరుట్ల అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో ఎన్నికలకు విధులు నిర్వహించే పీవో ఏపీవో లకు ప్రభుత్వ జూనియర్ కళాశాల, ఎస్ ఎఫ్ ఎస్ స్కూల్లో మూడు రోజులపాటు ట్రైనింగ్ క్లాస్ లో నిర్వహిస్తున్నామ్మాని కోరుట్ల నియోజకవర్గం ఎన్నికల అధికారి సోమ రాజేశ్వర్ పత్రికా ప్రకటనలో తెలిపారు.

పోగొట్టుకున్న చరవాణిలు అప్పగింత

వెల్గటూర్ నవంబర్.22 (ప్రజా మంటలు) : వెల్గటూర్ మండలం కొండ పూర్ గ్రామానికి చెందిన జల్లెల ప్రభాకర్ యొక్క పది హెడు వే ల రూపాయల విలువ గల చరవాణి,జగదవ్ పేట గ్రామానికి చెందిన తిప్పర్తి శ్రీని వాస్ కు చెందిన పద్నాలుగు వేల విలువ గల చరవాణి పోయినవి అని వెల్గటూర్ పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేయడం జరిగింది.పోలీస్ వారు సీ ఈ ఐ ఆర్ సాంకేతిక పరిజ్ఞానం తో చేదించి భాదితులకి అప్పగించడం జరిగింది.

కోతులనడుమ సూరారంలో ఇంటింటా ప్రచారం చేస్తున్న కాంగ్రెస్ నాయకులు



ఎల్కతుర్తి నవంబర్ 22 (ప్రజా మంటలు) : ఎల్కతుర్తి మండల పరిధిలోని కోతులనడుమ సూరారం గ్రామంలో ఇంటింటా ప్రచారం చేస్తున్న హుస్నాబాద్ కాంగ్రెస్ అభ్యర్థి పొన్నం ప్రభాకర్ గౌడు కు భారీ మెజార్టీతో గెలిపించాలని మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఇంద్రసేనారెడ్డి తెలిపారు కాంగ్రెస్ ఆరు గ్యారెంటీ కార్డులు అభివృద్ధి పనులు వివరించారు గెలిచిన వెంటనే మొదటి సంతకం రైతు రుణమాఫీ అని తెలిపారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు మండల ప్రధాన కార్యదర్శి గొర్రె మహేందర్ గొడిశాల నరేష్ అంబాల రమేష్ అంబాల స్వామి శ్రీకాంత్ పిన్నింటి సుష్మా రెడ్డి దాచారపు పోచయ్య కడారి సుధాకర్ సీనియర్ నాయకులు పాక రమేష్ నవీన్ తదితరులు పాల్గొన్నారు

ధర్మం వైపే ధర్మపురి దివ్యాంగులు

కొప్పుల ఈశ్వర్ గెలుపు కోసం మల్లన్నపేట మల్లిఖార్జున స్వామి వారికి ముడుపు కట్టిన దివ్యాంగులు

గొల్లపల్లి నవంబర్ 22 (ప్రజా మంటలు)



గొల్లపల్లి మండలంలోని మల్లన్నపేట గ్రామంలో గల శ్రీ మల్లిఖార్జున స్వామి వారిని దర్శించుకున్న ధర్మపురి నియోజక వర్గంలోని 6 మండలాల దివ్యాంగులు ఈ సందర్భంగా దివ్యంగులు ధర్మపురి నియోజకవర్గ పార్టీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ ఈ ఎన్నికల్లో గెలవాలని కాంక్షిస్తూ మల్లిఖార్జున స్వామి వారికి ముడుపు కట్టారు. ఈ పత్రిక విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ, ధర్మపురి నియోజకవర్గం నందలి దివ్యాంగులు ధర్మపురి ధర్మరాజు అయిన కొప్పుల ఈశ్వర్ కి పూర్తి మద్దతు తెలియజేస్తున్నట్లు తెలంగాణ దివ్యాంగుల నెట్వర్క్ రాష్ట్ర కోఆర్డినేటర్ బండి సత్యనారాయణ తెలియజేశారు. భారత దేశానికి స్వతంత్రయం వచ్చిన నాటి నుండి తెలంగాణ రాష్ట్రం ఏర్పడేంతవరకు దివ్యాంగులు సామాజికంగా,ఆర్థికంగా, రాజకీయంగా, కుటుంబ పరంగా అనేక రకాలుగా వివక్షతలు ఎదుర్కోవడం జరిగింది, దివ్యాంగులు నాలుగు గోడలకే పరిమితమైన తీవ్ర వైకల్యం గల దివ్యాంగులకు ప్రభుత్వం ఇచ్చే పరికరాలకు సైతం జిల్లా కేంద్రానికి పలుమార్లు వెళ్లి వ్యయ ప్రయాసలకు ఓర్చినప్పటికీ పరికరాలు కూడా అందరికీ అందించలేని దీనస్థితిలో దివ్యాంగుల సంక్షేమ శాఖ ఉండేది, బడ్జెట్ కూడా అర కోరగా మాత్రమే ఉండేది, దివ్యాంగులకు అందించే పెట్రోల్ స్కూటీలు కూడా 30% దివ్యాంగులు వాటా వెచ్చించాల్సిన పరిస్థితి, అయినా కూడా అందరికీ అందలేని దుస్థితిలో ప్రభుత్వాలు ఉండేవి పలు రకాల కారణాలతో గత ప్రభుత్వాలు దివ్యాంగులను కన్న తల్లిదండ్రులు తమ పిల్లలు మా పిల్లలు మా కనుల ముందే చనిపోవాలని ప్రార్థించే వారు కారణం ఏంటంటే సరియైన పథకాలు లేని ఆ రోజులలో తల్లిదండ్రులు ముందే చనిపోతే దివ్యాంగులను కుటుంబంలోని మిగతా అన్నదమ్ములు లేదా అక్క చెల్లెలు సాదరేమోనన్న వైకల్యం బుద్ధిమాంద్యత గల దివ్యాంగులకు వీల్ చైర్లు, కండర క్షీణత మరియు వెన్నుముక ఇబ్బందులు గల దివ్యాంగులకు 70 వేల రూపాయల విలువగల బ్యాటరీ ఆపరేటర్ వీల్ చైర్లు, ట్రై సైకిల్లు, అంధులైన దివ్యాంగ విద్యార్థులకు 50 వేల రూపాయల విలువగల లాప్టాప్ లు, బదిరులైన విద్యార్థులకు పదివేల రూపాయల విలువగల ఫోర్ జి స్మార్ట్ ఫోన్లు, బుద్ధి మాంద్యత గల విద్యార్థుల కోసం పదివేల రూపాయల టీచింగ్ అండ్ లెర్నింగ్ మెటీరియల్, వినికిడి లోపం గల వినికిడి లోపం గల వారికోసం 6000 రూపాయల వినికిడి యంత్రాలు, ఆర్థిక పునరావాస పథకం కింద టిఆర్ఎస్ పథకం ద్వారా 50వేల రూపాయల నుండి 3 లక్షల రూపాయల వరకు సబ్సిడీ రుణాలు, దివ్యాంగులను సకలాంగులు వివాహం చేసుకుంటే ఒక లక్ష రూపాయలతోపాటు కల్యాణ లక్ష్మి పథకం కూడా ఈ రెండు రకాల పథకాలు వర్తించును, అందుల కోసం స్మార్ట్ కేన్స్, బ్రెయిలీ కేన్స్ ,టీవీ సిసి ద్వారా ఉచితంగా కృత్రిమ అవయవాలు ఏర్పాటు చేయడం జరుగుతుంది. అదేవిధంగా తెలంగాణ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ నాయకత్వంలో ఐదు శాతం రిజర్వేషన్లలో అన్ని పథకాలలో వర్తించడం జరుగుతుంది. ఇలా చెప్పకుండా పోతే మరెన్నో దివ్యాంగులకు సంక్షేమ అభివృద్ధి కార్యక్రమం అమలు చేస్తున్న కేసీఆర్ ప్రభుత్వాన్ని వీటన్నింటినీ దగ్గరుండి అమలు చేస్తున్న చేపిస్తున్న ధర్మపురి ధర్మరాజు దివ్యాంగుల సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ కి దివ్యాంగుల పూర్తి మద్దతు తెలియజేయడం జరుగుతుంది. ఈ కార్యక్రమం నందు దివ్యాంగుల సంగం జిల్లా ఉప అధ్యక్షుడు బెదిగం రాజు గొల్లపల్లి మండల అధ్యక్షులు మేడిచెమ్మల శ్రీనివాస్ , ధర్మపురి మండల అధ్యక్షుడు ముత్తునూరు మహేష్, వెల్గటూరు మండల అధ్యక్షుడు బండమీద నరేష్ ధర్మారం మండల అధ్యక్షులు రచమల్ల సత్యనారాయణ ఎండపల్లి మండల అధ్యక్షుడు దేవి శ్రీనివాస్, పెగడపల్లి మండల అధ్యక్షుడు తదితరులు పాల్గొన్నారు.

దిగులు ఉండేది, కానీ అట్టి పరిస్థితులకు పూర్తిగా చరమ గీతం పాడింది కేసీఆర్ సర్కారు కొప్పుల ఈశ్వర్ . ఒకప్పుడు దివ్యాంగుల శాఖ బడ్జెట్ తెలంగాణ రాకముందు కేవలం ఐదు కోట్లు బడ్జెట్ అందులో దివ్యాంగుల సంక్షేమ శాఖ యొక్క ఉద్యోగుల జీతాలు, కార్యాలయాలు నిర్వహణ, సంక్షేమ పథకాలకు నిధులు ఉండేవి. కానీ తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు తర్వాత కొప్పుల ఈశ్వర్ దివ్యాంగుల సంక్షేమ శాఖ మంత్రిగా ఉండి దివ్యాంగుల సాధకబాధకాలను కెసిఆర్ కు వివరించి ఐదు కోట్లు ఉన్న బడ్జెట్ను డెబ్భై కోట్లకు పెంచడం జరిగింది. దీని ద్వారా దివ్యాంగులకు పూర్తిగా పూర్తి ఉచితంగా 1,20,000 గల రెట్రో ఫిట్టేడ్ స్కూటీలు, బ్యాటరీ ఆపరేటర్ సైకిల్ లు, తీవ్ర

ఎల్కతుర్తిలో సర్పంచ్ కుమ్మడి నిరంజన్ రెడ్డి ఆధ్వర్యంలో ఇంటింటా ప్రచారం

ఎల్కతుర్తి నవంబర్ 22(ప్రజా మంటలు) : ఎల్కతుర్తి గ్రామంలో సర్పంచ్ కొమ్మిడి నిరంజన్ రెడ్డి వార్డు సభ్యులతో సహా బిఆర్ఎస్ యువ నాయకుల చే గ్రామం మొత్తం తిరుగుతూ బిఆర్ఎస్ అభ్యర్థి ఒడితల సతీష్ బాబు ను అధిక మెజార్టీతో గెలిపించాలని ఇంటింటా ప్రచారం మొదలుపెట్టారు ప్రతి ఒక్కరికి బి ఆర్ ఎస్ చేసిన పనులన్నీ ఒక్కొక్కటి వివరించి ప్రజలకు తెలియజేశారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు వెంకటేష్ యాదవ్ అల్లకొండ రాజు శ్రీకాంత్ యాదవ్ జంపాల మనోజ్ లోకిని తిరుపతి పైడిపల్లి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

prajamantalau daily pages (22-11)_times of varha main (13-2).qxd 11/23/2023 1:29 AM Page 6

సీనియర్ సిటీజేన్స్ ఆశీస్సులు ఎవరికో..

వయోవృద్ధులకు ఇంటినుంచే ఓటుతో పోలింగ్ శాతం పెంపు..

జిల్లాలో 1.02 లక్షల వృద్ధుల ఓటర్లు



శాసనసభ ఎన్నికల నేపథ్యంలో సీనియర్ సిటీజేన్స్ ఓట్లు కీలకమే. వయోధికులకు ఎన్నోసార్లు పోలింగ్ లో పాల్గొన్న అనుభవం ఉంటుంది. ఆచితూచి ఓటు వేస్తుంటారు. వారి కొడుకులు, కొడళ్లు ,మనుమలు చెబితే వారు ఓటేస్తారనే భ్రమలో సాధారణంగా పార్టీల కార్యకర్తలు ఉన్నారనే ది ప్రచారంలో కొనసాగుతోంది. కానీ ఆ సీనియర్ సిటీజేన్స్ ఆలోచనలు పరిపక్వంగా ఉంటాయనేది వారి మాటల్లో వ్యక్తమవుతోంది. అయితే తమకు మున్ముందు సైతం ప్రయోజనాలు చేకూర్చుతారనుకున్న పార్టీకే తమ సంఘీభావం ఉంటుందనే అభిప్రాయాలను జిల్లాలోని సీనియర్ సిటీజేన్స్ పలువురు వ్యక్తం చేస్తున్నారు. 80 ఏళ్ల సీనియర్ సిటీజేన్స్ కు, అందుకోసం ఈ నెల 7వ తేదీ వరకు సంబంధించిన బి.ఎల్.ఓ .కు, సంబంధించిన తహశీల్దార్ కార్యాలయంలో ఫారం 12 డీ ద్వారా దరఖాస్తు చేసుకునే సౌకర్యం కల్పించడంతో, వారు అధిక సంఖ్యలో దరఖాస్తులు చేసుకోవడం జరిగింది. జిల్లాలో సీనియర్ సిటీజేన్స్ ఓటర్లు 1.02 లక్షలు ఉన్నారు. .సీనియర్ సిటీజేన్స్ 60 ఏళ్ళు దాటిన వయో వృద్ధులు 63 వేల 393 మంది పెన్షన్లు పొందుతున్నారు. 8వేల మంది రిటైర్డ్ ఉద్యోగులు, కుటుంబ పెన్షనర్లకు ప్రభుత్వం నుంచి పెన్షన్ అందుతోంది. జిల్లాలో అన్ని కేటగిరీల కు చెందిన 2,27,944 మందికి పెన్షన్లు వస్తుండగా,వారికి ప్రతి నెలా రూ.47.68 కోట్ల పెన్షన్ పొందుతున్నారు.2018 ఎన్నికల్లో విజయం సాధిం చిన తర్వాత ఎన్నికల హామీల్లో భాగంగా ఆసరా పెన్షన్ దశల వారిగా 5,016 ఇస్తామని ప్రకటించింది. కాంగ్రెస్ కూడా తన ఆరు గ్యారెంటీల్లో వృద్ధులకు,దివ్యంగులకు నెలకు రూ.4 వేలు అందిస్తామని ప్రకటించింది.భాజాపా వృద్ధులకు కాశీ,అయోధ్య లకు ఉచిత ప్రయాణం సౌకర్యం ప్రకటించింది.కాగా అన్ని పార్టీలు సీనియర్ సిటీజేన్స్ కోసమంటూ పెన్షన్లు తప్ప వేరే ప్రత్యేక పథకాలు ప్రకటించక పోవడం శోచనీయమని సీనియర్ సిటీజేన్స్ అంటున్నారు. 80 ఏళ్ళు నిండిన వయోవృద్ధులకు ఇంటి నుంచే ఓటు హక్కు సౌకర్యంపై తమ అసోసియేషన్ ప్రతినిధులు జిల్లాలో కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష సూచనల మేరకు జిల్లా డివిజన్, మండల,గ్రామ కేంద్రాల్లో అవగాహన కల్పించామన్నారు. తమ డిమాండ్ల సాధనకు రాష్ట్ర అధ్యక్షుడు పి.నర్సింహ రావు ఆధ్వర్యంలో రాష్ట్ర కార్యవర్గ నిర్ణయం మేరకు ప్రధాన మంత్రికి,ముఖ్యమంత్రి లకు పోస్ట్ కార్డులు పంపే ఉద్యమాన్ని ఆగస్టులో చేపట్టామన్నారు. ఆర్టీసీ బస్సుల్లో 50 శాతం రాయితీలు ఇవ్వాలని, హైదరాబాద్‌లో అన్ని జిల్లా కేంద్రాల్లో సీనియర్ సిటీజేన్స్‌కు భవనాలు ప్రభుత్వం తరపు న నిర్మించాలని, ప్రభుత్వ,ప్రభుత్వం గ్రాంట్ పొందుతున్న అన్ని ఆసుపత్రుల్లోసీనియర్ సిటీజేన్స్ కు ఉచిత వైద్య సౌకర్యాలు కల్పించాలని, అన్ని జిల్లాల్లోని మున్సిపాలిటీ,గ్రామ పంచాయితీ ల్లో డే కేర్ సెంటర్లు ఏర్పాటు చేయాలని, కోరుతూ పోస్ట్ కార్డులు వంపామన్నారు. ఈ పరిస్థితుల్లో సీనియర్ సిటీజేన్స్ ఆశీస్సులు ఎవరికి? అనే విషయంలో జిల్లా, డివిజన్, మండలాల్లో, గ్రామాల్లోని కూడళ్లలో చర్చలు కొనసాగుతు న్నాయి. ప్రభుత్వం తరపున వృద్ధాశ్రమ నిర్మాణం జరు గుతోంది. సంచార వైద్య సేవలు ప్రభుత్వ సీనియర్ సిటీజేన్స్ శాఖ,సెండ్ క్రాస్ సహకారంతో నిర్వహిస్తున్న సంచార వైద్య వాహనం ద్వారా వయోవృద్ధులకు ఉచిత వైద్య సేవలు అంది స్తున్నారు. జిల్లా కేంద్రంలో డే కేర్ సెంటర్‌కు కూడా ప్రభుత్వం మా అసోసియేషన్ వినతి పై అనుమతి ఇచ్చిందు.పోలింగ్ కేంద్రాల్లో సీనియర్ సిటిజెన్లకు ప్రత్యేక క్యూ సౌకర్యం కల్పించాలని కోరుతున్నాం.


హరి ఆశోక్ కుమార్


బొల్లం విజయ్


ఎం.డి.సైఫోద్దీన్


ఒజ్జల బుచ్చిరెడ్డి

హరి ఆశోక్ కుమార్,రాష్ట్ర కార్యదర్శి, జిల్లా అధ్యక్షుడు ,తెలంగాణ ఆల్ సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్, జగిత్యాల జిల్లా.

పోలీసులు స్పందించాలి

బొల్లం విజయ్,జిల్లా ఉపాధ్యక్షుడు, సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్,జగిత్యాల

వయోవృద్ధుల చట్టము 2007 సెక్షన్ 21, నియమావళి 21(2) ప్రకారం వృద్ధుల ప్రాణ రక్షణ, ఆస్తి సంరక్షణ బాధ్యత పోలీసులదే. నియమావళి21(2)(5)ప్రకారం వయోవృద్ధుల నుండి ఫిర్యాదులు అందిన వెంటనే సంబంధించిన పోలీసు అధికారులు సత్వరమే స్పందించి చర్యలు తీసుకోవాలని కోరుతున్నాం.. వయోవృద్ధుల రక్షణ చట్టం 2019 సవరణల ను పార్లమెంట్ లో పెట్టి ఆమోదింప జేయాలని కోరుతున్నాం. పెన్షన్లను పెంచుతాం అంటున్న పార్టీలు సీనియర్ సిటీజేన్స్ కు ఏ ప్రయోజనాలు కల్పిస్తారో ప్రకటించడం లేదు.

ఓటు హక్కు వినియోగంపై అవగాహన కల్పించాం

ఎం.డి.సైఫోద్దీన్,ఉపాధ్యక్షుడు, కోరుట్ల డివిజన్ .సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్

రాష్ట్రములో జిల్లాలో మా తెలంగాణ ఆల్ సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ ఒక్కటే ప్రభుత్వం గుర్తింపు పొందిన అసోసియేషన్. మా అస్సోసియేషన్ ప్రతినిధులు ఇంటిటికీ తిరుగుతూ ఓటు హక్కును ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని మా జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ ఆధ్వర్యంలో విస్తృతంగా అవగాహన కల్పించి,ఇంటింటికి తిరిగాం.సీనియర్ సిటీజేన్స్ అందరికీ ఆర్టీసీ బస్సుల్లో 50 శాతం రాయితీ కల్పించాలని, పెన్షనర్స్ కు ప్రతి నెలా ప్రభుత్వం ఇచ్చే గౌరవ భృతి పెన్షన్ అని అట్టి పెన్షన్ పై ఆదాయపు పన్ను రద్దు చేయాలని, వయోవృద్ధుల సంరక్షణ చట్టంలో 2019 లో పార్లమెంట్ లో పెట్టిన సవరణ బిల్లును ఇంకా కేంద్రం పెండింగ్ లో పెట్టడం శోచనీయం. మా రాష్ట్ర అధ్యక్షుడు పి.నర్సింహ రావు,జిల్లా అధ్యక్షుడు హరి అశోక్ కుమార్ ,కోరుట్ల డివిజన్ అధ్యక్షుడు పబ్బా శివానందంల ఆధ్వర్యంలో కేంద్రాన్ని కోరుతూ గత ఆగస్టులో పోస్ట్ కార్డుల ద్వారా ప్రధాన మంత్రికి పంపినా, ఢిల్లీ వెళ్లి ధర్నాలు చేసిన కేంద్రం స్పందించక పోవడం శోచనీయం.

సీనియర్ సిటీజేన్స్ సమస్యలు పరిష్కరించాలి.

ఒజ్జల బుచ్చిరెడ్డి,మెట్ పల్లి డివిజన్ సీనియర్ సిటీజేన్స్ అధ్యక్షుడు

మా తెలంగాణ ఆల్ సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు పి.నర్సింహ రావు పిలుపు మేరకు ప్రధాన మంత్రి,ముఖ్యమంత్రి లకు పోస్ట్ కార్డుల ద్వారా మా జగిత్యాల జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ ఆధ్వర్యంలో పెన్షనర్స్ కు ఆదాయపు పన్ను మినహాయింపు చేయాలని ,వయోవృద్ధుల చట్టం 2019 సవరణ బిల్లును పార్లమెంటులో ప్రవేశపెట్టి అమలు చేయాలని, తదితర వినతులు చేశాం.జిల్లాలో అన్నివర్గాల వారు ఓటింగ్ లో పాల్గొనాలని అవగాహన కల్పిస్తున్నాం.80 ఏళ్ల వయోవృద్ధులకి ఇంటి నుంచే పోస్టల్ బ్యాలెట్ పై అవగాహన కల్పించాము. ప్రభుత్వం తరపున మేము చేసే సేవల కోసం అసోసియేషన్ పేరిట మెట్ పల్లి డివిజన్ కేంద్రంలో సీనియర్ సిటీజేన్స్ భవన్ నిర్మించాలని కోరుతున్నాం.

తెలంగాణ ఉద్యమంలో కీలకపాత్ర పోషించిన

కమలాదేవి మృతి బిఆర్ఎస్‌కి తీరనిలోటు..

ఘనంగా నివాళులర్పించిన ఎమ్మెల్యే సతీష్ కుమార్



చిగురుమామిడి నవంబర్ 22 (ప్రజా మంటలు) : చిగురుమామిడి మండలం ఇందుర్తి గ్రామానికి చెందిన తెలంగాణ ఉద్యమ నాయకురాలు చిట్టంపల్లి కమలాదేవి శతాధిక వృద్ధురాలు మంగళవారం రాత్రి వారి స్వగృహంలో మృతి చెందగా సోమవారం ఉదయం వారి స్వగ్రామంలో కమలాదేవి అంతక్రియలను ఘనంగా నిర్వహించారు స్థానిక ఎమ్మెల్యే వోడితెల సతీష్ కుమార్ హాజరై కమలాదేవి మృతదేహం పై గులాబీ జెండా కప్పి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో ఈ ప్రాంతంలో నుండి చురుకైన పాత్ర పోషిస్తూ సీఎం కేసీఆర్ తో కలిసి ఉద్యమంలో పనిచేసిన ఘనత కమలాదేవి ఉందన్నారు తెలంగాణ ఏర్పాటు అయిన ధర్మంలో సైతం మొన్నటివరకు సీఎం కేసీఆర్కు ప్రాంత అభివృద్ధికై ఉత్తరాల ద్వారా ఎప్పటికప్పుడు తెలుపుతూ ఈ ప్రాంత అభివృద్ధికి తనవంతు కృషి చేశారన్నారు ఆమె మృతి ఈ ప్రాంత ప్రజలతో పాటు టిఆర్ఎస్ పార్టీకి సైతం తీరని లోటు అన్నారు కమలాదేవికి ముగ్గురు కుమారులు ఏడుగురు కూతుర్లు ఉండగా ముగ్గురులో ఒకరు చిట్టెంపెల్లి వెంకటేశ్వరరావు రిటైర్డ్ డిఎస్పీగా మరొకరు చిట్టెంపెల్లి గోపాల్రావు రిటైర్డ్ వీఆర్వోగా చిట్టంపల్లి రాజా రామచందర్రావు రెవెన్యూ సీనియర్ అసిస్టెంట్ గా విధులు నిర్వహించి రిటైర్ అయ్యారు గ్రామంలోని అతిపెద్ద ఉమ్మడి కుటుంబం కావడంతో అంతక్రియలకు పెద్ద ఎత్తున కుటుంబ సభ్యులు హాజరయ్యారు ఎంపీపీ కొత్త వినిత శ్రీనివాస్ రెడ్డి , గ్రామ సర్పంచ్ అందే స్వరూప ,మాజీ జెడ్పిటిసి స్వామి, వార్డు సభ్యులు చిలువూరి విష్ణుమాచారి డాక్టర్ శ్రీను, కంది శ్రీలత ఆకుల శ్రీను రైతు సమన్వయ సమితి జిల్లా సభ్యులు సాంబారి కో%శీ%రయ్య, గ్రామ కన్వీనర్ చింతపూల అంజయ్య, ఓగులాపూర్ సర్పంచ్ బోయిన్ శ్రీనివాస్ ,మాజీ సర్పంచ్ కోమటిరెడ్డి జైపాల్ రెడ్డి ,మాజీ ఎంపీటీసీలు ఆకుల మొగిలి, అందే సుజాత ,నాయకులు రామోజీ కృష్ణమాచారి, కంది రాజశేఖర్ రెడ్డి, వీరితో పాటు అన్ని పార్టీ రాజకీయ పార్టీల నాయకులు ప్రజాపతినిధులు తదితరులు అంతక్రియ లో పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

గడపగడపకు కాంగ్రెస్ ప్రచారంలో కటారి బల్గం



గొల్లపల్లి నవంబర్ 22 (ప్రజా మంటలు) : గొల్లపల్లి మండలం చందోలి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో డీసీసీ జిల్లా అధ్యక్షుడు, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ గెలుపుకై నిర్వహించిన గడపగడపకి కాంగ్రెస్ పార్టీ ప్రచారంలో మాజీ గ్రంధాలయ చైర్మన్, జిల్లా సీనియర్ నాయకులు కటారి చంద్రశేఖర్ రావు పాల్గొన్నారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ ప్రవేశ పెట్టిన ఆరు గ్యారెంటీలను ఇంటింటికి వివరించారు. ఇట్టి కార్యక్రమం లో మాజీ సర్పంచ్ నారాయణ, మాజీ ఉపసర్పంచ్ జక్కుల దస్తగిర, వార్డు సభ్యులు చేని రాములు, కటారి బలగం, నాయకులు రమేశ్ రెడ్డి,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు..

కమలా దేవి మృతదేహాన్ని

నివాళులర్పించినా జడ్పిటిసి గీకురు రవీందర్



చిగురుమామిడి నవంబర్ 22 (ప్రజా మంటలు) : ఇందుర్తి గ్రామానికి చెందినా చిట్టంపెల్లి కమలాదేవి మృతి చెందగా స్థానిక జెడ్పీటీసీ సభ్యులు గీకురు రవీందర్ పార్థివ దేహాన్ని సందర్శించి పుష్ప గుచ్ఛముంచి, నివాళు లర్పించారు. మృతురాలి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి ప్రకటిస్తూ, మృతురాలి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థించారు. ఉప సర్పంచ్ తోట సతీష్, మాజీ సర్పంచ్ పుల్లూరు రాజు, చెల్పూరి విష్ణుమా చారి, ఆకుల మొగిలి, డా. రాజేందర్, చెప్యాల సంతోష్ ,తదితరులు పాల్గొన్నారు.

ఆ అగ్రనటుడు

నన్ను రూమ్‌కు రమ్మన్నాడు

తమిళ బిగ్ బాస్ షోలో

నటి విచిత్ర వెల్లడి



చిత్ర పరిశ్రమలో కాస్టింగ్ కౌచ్ అనే మాట మళ్ళీ వినిపిస్తోంది. తమిళ నటి విచిత్ర తమిళ బిగ్ బాస్ హౌస్ లో వుంది. ఆమె పరిశ్రమలో కాస్టింగ్ కౌచ్ గురించి మాట్లాడుతూ ఒక తెలుగు అగ్ర నటుడు అతని రూమ్ కి రమ్మని చెప్పాడని, ఆమె తిరస్కరించడంతో ఆ సినిమా షూటింగ్ లో ఎటువంటి ప్రాబ్లెమ్స్ ఆమె ఎదుర్కొంది అనే విషయాలు ఇప్పుడు బయట పెట్టింది. ఆమె ఈ విషయాలని హౌస్ లో వున్న మిగతా సభ్యులతో పంచుకుంటూ ఈ సంఘటన 2001 లో జరిగిందని చెప్పింది. విచిత్ర 2001 లో ఒక సినిమా షూటింగ్ లో పాల్గొంది అని చెప్పింది. ఈ షూటింగ్ కేరళ దగ్గర అవుట్ డోర్ లో జరిగింది. త్రి స్టార్ హోటల్ ఇచ్చారని, షూటింగ్ అయినా తరువాత పార్టీ కి వెళితే, అప్పుడు ఆ సినిమాలో మెయిన్ హీరో కలిసాడని, అతను నేరుగా విచిత్ర దగ్గరకి వచ్చి 'రాత్రికి నా రూమ్ కి వచ్చేయి' అని చెప్పాడని విచిత్ర షాకింగ్ విషయం బయటపెట్టింది. అతను తన పేరు కూడా కనీసం అడగలేదు అని, నేరుగా ' చెప్పాడని చెప్పింది విచిత్ర. అయితే విచిత్ర అతని రూమ్ కి పోకుండా, నేరుగా తన రూమ్ కి వెళ్ళిపోయింది. ఆమె వెళ్లకపోవడంతో రోజూ ఆమెని ఆ అగ్ర నటుడు వేధించాడు అని కూడా విచిత్ర ఇంకో షాకింగ్ విషయం బయటపెట్టింది. అప్పుడే వివాహం కూడా చేసుకున్నానని, కానీ వివాహం అయ్యాక సినిమాలు మానేసాను అని అందరూ అనుకున్నారని, కానీ తనకి ఆ అగ్రనటుడు వలన జరిగిన ఆ సంఘటనతో సినిమాలు చెయ్యకూడదు అని నిర్ణయించుకున్నాను అని చెప్పింది విచిత్ర. చాలా సంవత్సరాల తరువాత విచిత్ర తమిళ బిగ్ బాస్ హౌస్ లోకి సభ్యురాలిగా వచ్చింది. హౌస్ లో జరిగిన ఒక చర్చలో భాగంగా విచిత్ర తనకి జరిగిన ఈ షాకింగ్ సంఘటనని బయట పెట్టింది. అప్పుడు ఆ హోటల్ మేనేజర్ తనని ఆదుకున్నాడని, తరువాత అతనే తనకి భర్త అయ్యాడని చెప్పుకొచ్చింది విచిత్ర. తెలుగు అగ్ర నటుడు తనని రూమ్ కి రమ్మన్న విషయం, తాను వెళ్లకపోవటంతో అతను రోజూ తాగి ఎలా వేధించాడు, మిగతా యూనిట్ సభ్యులు కూడా ఆ నటుడికి పత్తాసు పలికిన విషయం నడిగర్ సంఘం కి ఫిర్యాదు చేస్తే సంఘం అధ్యక్షుడు 'లైట్ తీసుకో' అని చెప్పాడన్న విషయం కూడా బయటపెట్టింది విచిత్ర. ఆ సంఘటన తరువాత తాను సినిమాలు చెయ్యకూడదు అని నిర్ణయించుకున్నట్టుగా చెప్పింది విచిత్ర.

హిట్టు కోసం నాగచైతన్య ఎదురుచూపు



చందుబొండేటితో కొత్త చిత్రానికి ప్లాన్

అక్కినేని నాగ చైతన్య తదుపి ప్రాజెక్టకు నుంచి అదిరిపోయే అప్డేట్ వచ్చింది. కస్టడీ సినిమా అనంతరం నాగ చైతన్య,సాయిపల్లవి జంటగా కార్తికేయ2 వంటి బ్లాక్‌బస్టర్ హిట్ తర్వాత చందు మొండేటి (ఇరజీనిటనీనీ పనీనిటబితి) దర్శకత్వంలో గీతా ఆర్ట్స్2 బ్యానర్‌లో ఓ చిత్రాన్ని ప్రకటించిన విషయం తెలిసిందే. అయితే రేపు నాగా చైతన్య జన్మదినం సందర్భంగా నిర్మాతలు ఈ సినిమా టైటిల్‌ను రివీల్ చేశారు. సినిమాకు తండేల్ (ఱరజీనిటబి) అని పేరు పెట్టారు. సమయాన్ని, ప్రజల కోసం ఇబ్బందులకు వ్యతిరేఖంగా పోరడడానికి ఓ నాయకుడు పుట్టాడు అంటూ ట్యాగ్ లైన్‌ను జత చేశారు. ఇప్పుడు ఈ పోస్టు సోషల్ మీడియాలో బాగా వైరల్‌గా మారింది. గతకొంతకాలంగా అక్కినేని నాగ చైతన్య ప్రస్తుతం ఒక సాలిడ్ హిట్ కోసం ఎదురుచూస్తున్నాడు. ఈ ఏడాది కస్టడీ సినిమాతో ప్రేక్షకుల ముందుకురాగా అది ఆశించిన ఫలితాన్ని మాత్రం అందుకోలేకపోయింది. ఇక ప్రస్తుతం నాగ చైతన్య చందు మొండేటి దర్శకత్వంలో ఒక సినిమా చేస్తున్నాడు. గీతా ఆర్ట్స్ బ్యానర్‌పై దీన్ని నిర్మిస్తున్నారు. బతుకుతెరువు కోసం గుజరాత్‌లోని వీరవల్‌కు వెళ్లి సముద్రవేట చేస్తూ పాకిస్థాన్ కోస్టుగార్డులకు చిక్కిన మత్స్యకారుల ఇతివృత్తం ఆధారంగా ఔఅ23 సినిమా రానుంది. ఇదిలా ఉంటే.. ఈ సినిమాకు సంబంధించి ఒక సాలిడ్ అప్‌డేట్ వచ్చింది.

లక్నో సూపర్ జెయింట్స్‌కు గౌతమ్ గంభీర్ గుడ్‌బై

భారత మాజీ క్రికెటర్, బీజేపీ ఎంపీ గౌతమ్ గంభీర్ ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) ఫ్రాంచైజీ లక్నో సూపర్ జెయింట్స్‌కు గుడ్‌బై చెప్పారు. మళ్లీ కోల్‌కతా నైట్ రైడర్స్ (కేకేఆర్)లో తిరిగి చేరుతున్నాని అధికారికంగా ప్రకటించారు. గంభీర్ నిర్ణయాన్ని కేకేఆర్ ఓనర్ షారుక్ ఖాన్ స్వాగతించారు. ఐపీఎల్ 2024లో తమ జట్టుకు మెంటార్‌గా సేవలు అందిస్తారని కేకేఆర్ సీఈవో వెంకీ మైసూర్ బుధవారం ప్రకటించారు. లక్నో జట్టుకు రెండేళ్ల పాటు గౌతీ మెంటర్‌గా పని చేశారు. లక్నో సూపర్ జెయింట్స్‌ను వీడుతున్న సందర్భంగా గౌతమ్ గంభీర్ ఓ భావోద్వేగ పోస్ట్ చేశారు. 'లక్నో సూపర్ జెయింట్స్‌తో నా అద్భుతమైన ప్రయాణం ముగిసింది. ఈ ప్రయాణాన్ని చిరస్మరణీయం చేసిన ఆటగాళ్లు, కోచ్‌లు, సపోర్టింగ్ స్టాఫ్, ప్రతి ఒక్కరికి మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు. నా ప్రయత్నాలన్నింటికీ మద్దతుగా నిలిచిన ఫ్రాంచైజీ యాజమాని డా సంజీవ్ గోయెంకాకు ప్రత్యేక ధన్యవాదాలు. లక్నో జట్టు భవిష్యత్తులో అద్భుతాలు చేస్తుందని, ప్రతి ఎల్ఎస్‌జీ అభిమానిని గర్వించేలా చేస్తుందని అనుకుంటున్నాను. ఆల్ ది వెరీ బెస్ట్ ఎల్ఎస్‌జీ బ్రిగేడ్' అని గౌతీ పేర్కొన్నారు. ఐపీఎల్ 2024లో కోల్‌కతా నైట్ రైడర్స్ (కేకేఆర్)తో చేరుతున్నట్లు గౌతమ్ గంభీర్ మరో పోస్ట్ చేశారు. 'నేను తిరిగొచ్చేశాను. నాకు ఆకలిగా ఉంది. నేను నంబర్ 23. నేను కేకేఆర్‌ను ప్రేమిస్తున్నా' అని గంభీర్ ట్వీట్ చేశారు. 2012, 2014 సీజన్లలో కేకేఆర్‌ను గౌతీ ఛాంపియన్‌గా నిలిపారు. రిటైర్మెంట్ అనంతరం కేకేఆర్‌కు మెంటార్‌గా పనిచేశారు. రెండేళ్ల కిందట కేకేఆర్‌ని వదిలి లక్నోకు మెంటార్‌గా నియమితుడయ్యారు. ఇప్పుడు తిరిగి కోల్‌కతాకు మెంటార్‌గా వ్యవహరించనున్నారు. గంభీర్ మార్గనిర్దేశంలో లక్నో 2022లో ఫైనల్‌కు చేరగా.. 2023లో పాయింట్ల పట్టికలో మూడో స్థానంలో నిలిచింది.

prajamantalau daily pages (22-11)_times of varha main (13-2).qxd 11/23/2023 1:29 AM Page 7

జమ్మికుంటలో జరగనున్న రేవంత్ రెడ్డి సభకు భారీ ఏర్పాట్లు...

- హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వొడితల ప్రణవ్



జమ్మికుంట నవంబర్ 22 (ప్రజా మంటలు) : జమ్మికుంట మున్సిపల్ పరిధిలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో గురువారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జరగనున్న సభకు భారీ ఏర్పాట్లు పూర్తి చేసినట్లు హుజూరాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ఒడితల ప్రణవ్ తెలిపారు. ఈ సందర్భంగా సభ ఏర్పాట్లను పరిశీలిస్తూ ఈ సభకు లక్ష మంది వచ్చే అవకాశం ఉన్నందున లక్ష మందికి సరిపడా ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు. ఈ సభలో ప్రధానంగా టీపిసిసి చీఫ్ రేవంత్ రెడ్డి పాల్గొంటున్న నేపథ్యంలో అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొనే పరిస్థితి ఉన్నందున వారికి సరిపడా ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. ఈ సభ ద్వారా హుజురాబాద్ లో కాంగ్రెస్ జెండా ఎగరవేస్తామని ఆశాభావం వ్యక్తం చేశారు. నియోజకవర్గం లోని ఐదు మండలాల ప్రజలకు జమ్మికుంట, హుజురాబాద్ మునిసిపల్ ప్రజలు స్వచ్ఛందంగా పాల్గొని రేవంత్ రెడ్డి సందేశాన్ని విని ప్రతి ఒక్కరూ కాంగ్రెస్ పార్టీ కి తోడుగా నిలబడాలని నియోజకవర్గ ప్రజలకు ప్రణవ్ వేడుకున్నారు. అభ్యర్థి వెంట ఏఐసీసీ అబ్జర్వర్ నాగ మధు, సీనియర్ నాయకులు తుమ్మేటి సమ్మిరెడ్డి, పత్తి కృష్ణారెడ్డి, ఎర్రబెల్లి రాజేశ్వరరావు, కసు బొజ్జల వెంకన్న, మహమ్మద్ సజ్జు, అన్నం ప్రవీణ్, పర్లపల్లి నాగరాజు తదితరులు ఉన్నారు.

స్వతంత్ర అభ్యర్థి శ్రీనివాస్ రావు ప్రచారం

మల్లాపూర్ నవంబర్ 22(ప్రజా మంటలు) : మల్లాపూర్ లో ఇండిపెండెంట్ అభ్యర్థి చెన్నమనేని శ్రీనివాసరావు మల్లాపూర్ మండల కేంద్రంలో నంది విగ్రహం నుండి మహిళలతో భారీగా ర్యాలీగా వెళ్లి భరతమాత విగ్రహం దగ్గర మహిళలను ఉద్దేశించి మాట్లాడారు. నేను ఒక బీడీ కార్మికురాలు కొడుకుని నాకు బీడీ కార్మికుల కష్టాలు తెలుసు చిన్నప్పటినుండి కష్టాలలో పెరిగాను పేరుకే దొర కుటుంబం పుట్టాను కానీ నాది అత్యంత పేద కుటుంబం, కష్టపడి ఎదిగాను మీ కొరకు ఈ కోరుట్ల నియోజకవర్గ ప్రజల కొరకు నియోజకవర్గంలో ఇండిపెండెంట్ అభ్యర్థిగా ఎమ్మెల్యేకు పోటీ చేస్తున్నానని అన్నారు. కోరుట్ల నియోజకవర్గంలో మూతపడ్డ నిజాం చెక్కెర కర్మాగారాన్ని తెరిపించడానికి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడానికి ఎన్నో కార్యక్రమాలు నిర్వహించాను. కానీ ఇప్పటికి ఏ ఒక్క నాయకుడు చక్కెర కర్మాగారంపై మాట ఇవ్వకపోవడంతో నేను ఎమ్మెల్యేగా పోటీ చేస్తున్నాను. ఇటీవల ముఖ్యమంత్రి కేసీఆర్ కోరుట్ల భారీ బహిరంగ సభకు వచ్చినప్పుడు కోరుట్ల నియోజకవర్గంలో ఉన్న గల్ఫ్ బాధితుల గురించి గల్ఫ్ బోర్డ్ ప్రకటిస్తారేమో అని చక్కెర కర్మాగారం గురించి మాట్లాడతారనీ, బీడీ కార్మికుల గురించి మాట్లాడతారని ఎదురు చూశాను. కేసీఆర్ ముఖ్యమంత్రి వాటిపై ఎటువంటి ప్రసంగం చేయకపోవడంతో ఎమ్మెల్యేగా పోటీ చేయడానికి ముందుకు వచ్చానని అన్నారు. మీరు ఆశీర్వదించి నన్ను ఎమ్మెల్యే చేస్తే కోరుట్ల నియోజకవర్గ అభివృద్ధిని తెలంగాణలో నెంబర్ వన్ గా ఉంచుతానని మాట ఇస్తున్నాను. మాటతో కాకుండా 46 అంశాలతో కూడిన బాండ్ పేపర్ ని రాసి ఇస్తున్నాను ఇందులో ఏ ఒక్క పని చేయకుండా నన్ను మీరు కచ్చితంగా అడగొచ్చు నేను మీలో ఒక్కడినే మీతో ఉంటాను మీ కొరకు పనిచేస్తాను మీరే నా సైన్యం, మీరు కచ్చితంగా కోరుట్ల నియోజకవర్గంలో ఈ వారసత్వ రాజకీయాలకు స్వస్తి పలికి నవంబర్ 30 తారీఖున జరిగే అసెంబ్లీ ఎలక్షన్లో నా సింహం గుర్తుపై ఓటు వేస్తే నన్ను ఎమ్మెల్యేగా గెలిపిస్తే కోరుట్ల నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తానని ఈ కనక సోమేశ్వర కొండ సాక్షిగా తెలిపారు.

ఇందుర్తి వారసంతలో ఎంపీపీ కొత్త వినిత శ్రీనివాస్ రెడ్డి ప్రచారం



చిగురుమామిడి నవంబర్ 22 (ప్రజా మంటలు) : హుస్నాబాద్ నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత వోడితాలా సతీష్ కుమార్ ఎలక్షన్లో ఇంటింటి ప్రచారంలో భాగంగా ఎంపీపీ కొత్త వినిత శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో సతీష్ కుమార్ గారి గెలుపే లక్ష్యంగా ఇందుర్తి వార సంతలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహిళా అధ్యక్షురాలు అందే సుజాత, ఇందుర్తి గ్రామ శాఖ అధ్యక్షులు ఎస్ కే సిరాజ్,ఇందుర్తి ఉపసర్పంచ్ తోట సతీష్, మాజీ ఎంపీపీ ఆకవరం భవాని శివప్రసాద్, చిగురుమామిడి ఉప సర్పంచ్ ముక్కెర పద్మ మహిళా కార్యదర్శి గొల్లపల్లి అరుణ మరియు వార్డ్ మెంబర్లు చెల్పూరి విష్ణుమా చారి, డాక్టర్ శీను, ఇందుర్తి బిఆర్ఎస్ భీమర లక్ష్మణ్, ఆకుల మొగిలి, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

శ్రీ సత్య సాయి బాబా 98వ జయంతి వేడుకలు



జమ్మికుంట నవంబర్ 22 (ప్రజా మంటలు) : జమ్మికుంట మున్సిపల్ పరిధిలో భగవాన్ శ్రీ సత్య సాయి బాబా వారి 98వ జయంతి వేడుకల సందర్భంగా సత్యసాయి సేవ సమితి ఆధ్వర్యంలో మున్సిపల్ పారిశుధ్య కార్మికులకు ప్రతిరోజు ఆహార పదార్థాలను తీసుకెళ్లడానికి ఉ పయోగపడే టిఫిన్ బాక్స్ మరియు వాటర్ బాటిల్ విత్ బ్యాగ్ తో సహా మున్సిపల్ చైర్మన్ తక్కళ్ళపల్లి రాజేశ్వర్ రావు , వైస్ చైర్మన్ దేశిని స్వప్న,- కోటి చేతుల మీదుగా పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో సత్య సాయి సేవ సమితి కన్వీనర్ గన్ను సతీష్ కుమార్ సాయి సీనియర్ సేవాదళ్ సభ్యులు డాక్టర్ సత్యం సావిత్రి గౌరిశెట్టి సత్యనారాయణ , గన్ను ఉపేందర్, మురికి మహేందర్, చంద శివకుమార్, సాయి సేవకులు తదితరులు పాల్గొన్నారు.

మాట నిలబెట్టుకోలేని ఎమ్మెల్యే విద్యాసాగర్ రావు

జువ్వాడి విమర్శ

మెట్ పల్లి నవంబర్ 22 (ప్రజామంటలు)



చక్కెర ఫ్యాక్టరీ ప్రారంభించక పోతే ఫ్యాక్టరీ గేటుకు ఉరి వేసుకుంటానని చెప్పిన విద్యాసాగర్ రావు రిటైర్ పోయిన ఫ్యాక్టరీ మాత్రం తెరిపించలేకపోయాడని కాంగ్రెస్ అభ్యర్థి నర్సింగరావు అన్నారు. 2014లో జరిగిన ఎన్నికల్లో ముత్యం పేట నిజం చక్కెర ఫ్యాక్టరీని టిఆర్ఎస్ ప్రభుత్వం పూర్తిగా స్వాధీనం చేసుకొని ప్రభుత్వ రంగంలో నడిపిస్తామని కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పిస్తామని లేనిపక్షంలో ఫ్యాక్టరీ గేటుకు ఉరివేసుకుంటానని కోరుట్ల ప్రస్తుత ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు ఆరోజు షుగర్ ఫ్యాక్టరీ ముందు హామీ ఇచ్చి శాసనసభ్యుడిగా ఎన్నికయ్యారని, ఇప్పుడు ఆయన రిటైర్ కూడా ఆ పని చేయలేక పోయారని కోరుట్ల నియోజక వర్గం కాంగ్రెస్ అభ్యర్థి జువ్వాడి నర్సింగ్ రావు విమర్శించారు. కోరుట్ల నియోజకవర్గం ముత్యంపేటలోని నిజాం షుగర్ ఫ్యాక్టరీని తెరిపించాలని, మెట్పల్లి మండల్ వేంపేట్ నుండి ముత్యంపే ట్ షుగర్ ఫ్యాక్టరీ వరకు పాదయాత్ర నిర్వహించిన నరసింగ రావు మాట్లాడుతూ, ఒకప్పుడు ఈ ప్రాంతంలో ఎంతో సారవంతమైన నేల ఉన్నప్పటికీని నీటి వసతి సరిగా లేని కారణంగా భూములన్ని బిల్లుగా ఉండేవని దీనివల్ల ఈ ప్రాంత రైతాంగం తీవ్ర ఇబ్బందులకు గురయ్యేవారని దీనిని దృష్టిలో పెట్టుకొని అప్పటి కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం నిజామాబాద్ జిల్లా పోచంపాడు వద్ద శ్రీరాంసాగర్ ప్రాజెక్టు నిర్మించిందని అన్నారు. దాని ప్రధాన కాలువ కాకతీయ కాలువ మన ప్రాంతం నుండి వెళ్లే విధంగా నిర్మాణాలు చేశారని అంతేకాకుండాఈ ప్రాంతంలో నిజాం షుగర్ ఫ్యాక్టరీ ఏర్పాటు చేసిందని స్వర్గీయ వర్దినే ని వెంకటేశ్వరరావు ది నికోసం కృషి చేశారని అన్నారుఈ ఫ్యాక్టరీ వల్ల రైతులు కార్మికులు ఉ ద్యోగులు అందరు కూడా ఎంతో అభివృద్ధి చెందారని ఈ ఫ్యాక్టరీ ఇలాగే నడిస్తే కాంగ్రెస్ పార్టీ కి పేరు వస్తుందని ఉ ద్దేశంతో బిజెపి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఈ ఫ్యాక్టరీని పూర్తిగా నిర్వీర్యం చేసి ఇక్కడ ఫ్యాక్టరీని పూర్తిగా లేకుండా చేయాలని కుట్రపన్నా రని జువ్వడి నరసిగ రావు అన్నారు 203 ఎకరాల విస్తీర్ణంలో ఏర్పాటు చేసిన ఈ ఫ్యాక్టరీ స్థానంలో రియల్ ఎస్టేట్ వెంచర్లేసి అమ్ముకోవాలని దురుద్దేశంతో బిజెపి అభ్యర్థి ధర్మపురి అరవింద్ ప్రస్తుత కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావులు కుట్రపన్నా రన్నారు. రానున్న శాసనసభ ఎన్నికల్లో తనకు ఓటు వేసి అఖండ మెజారిటీతో గెలిపిస్తే రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పడుతుందని తద్వారా కాంగ్రెస్ పార్టీ తన ఆరు గ్యారంటీల స్కీమ్లో భాగంగా ముత్యంపేట నిజాం చెక్కర ఫ్యాక్టరీ పునరుద్ధరిస్తామని హామీ ఇచ్చారు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పడిన ఆరు నెలల్లోపు ఈ ఫ్యాక్టరీ తిరిగి పున ప్రారంభిస్తామని నరసింగ రావు ఈ సందర్భంగా రైతులకు హామీ ఇచ్చారు ఈ ఎన్నికల్లో మీరందరూ కూడా కాంగ్రెస్ పార్టీ చేతి గుర్తుకు ఓటేసి గెలిపించినట్లయితే ఆరు మాసాల్లో ఈ ఫ్యాక్టరీ ప్రారంభిస్తామని జువాడి కృష్ణారావు, అన్నారు ఈ కార్యక్రమంలో మెట్పల్లి మండల పరిషత్ మాజీ అధ్యక్షురాలు మెట్పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఏనుగు భూలక్ష్మి బూచిరెడ్డి రైతులు కాంగ్రెస్ పార్టీ జిల్లా సేవాదళ్ అధ్యక్షులు అధ్యక్షుడు మారుతి కొంతం రాజం రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

కారు గుర్తుకు ఓటేసి కల్వకుంట్ల సంజయ్ని గెలిపించలి

మెట్ పల్లి నవంబర్ 22 (ప్రజా మంటలు) : కోరుట్ల నియోజకవర్గ గౌడ సంఘం ఆత్మీయ సమ్మేళనం మెట్ పల్లి లో వెంకట్ రెడ్డి గార్డెన్లో ఘనంగా జరిగింది. ఆత్మీయ గౌడ సంఘ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు పార్టీ అభ్యర్థి కల్వకుంట్ల సంజయ్ పాల్గొనగా గ్రంథాలయ చైర్మన్ జిల్లా అధ్య గౌడ సంఘం చంద్రశేఖర్ గౌడ్ పట్టణ గౌడ సంఘం అధ్యక్షులు పూదారి సుధాకర్ గౌడ్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన ఆత్మీయ సమ్మేళ కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ గత పాలకులు చేయనిది తెలంగాణ ప్రభుత్వం వచ్చాక గీతా కార్మిక పింఛను అలాగే గీత కార్మికులు ప్రమాదవశత్తు బీమా ఐదు లక్షలు ప్రమాదవశత్తు చెట్టు మీదికి వెళ్లి కింద పడితే ఆర్థిక నష్టపరిహారము ఇస్తుందని తెలిపారు. అలాగే నీరా వంటి హైదరాబాదులో సెంటర్లు ఏర్పాటు చేయడం జరిగిందని గీత కార్మికులకు చెట్లు పెంపకానికి స్థల సేకరణ చేసి ఇవ్వడం జరిగిందని అందులో ఈత తాటి మొక్కలు నాటించడం హరితహారం లో భాగంగా జరిగిందని దీని ద్వారా గీత కార్మికులకు ఉ పాధి కార్యక్రమాలు చేసిందని మీరు తెలంగాణ ప్రభుత్వానికి మద్దతు తెలిపి ఇక్కడ కోరుట్ల నియోజకవర్గంలో కారు గుర్తుకు ఓటేసి తనయుడు కల్వకుంట్ల సంజయ్ ని గెలిపించవలసిం దిగా కోరారు. ఈ కార్యక్రమంలో గ్రంధాలయ చైర్మన్ గౌడ సంఘ జిల్లా అధ్యక్షులు గొల్లపల్లి చంద్రశేఖర్ గౌడ్ మెట్పల్లి పట్టణ అధ్యక్షులు పూదారి సుధాకర్ గౌడ్, చర్లపల్లి ఆనంద గౌడ్ రాజేశ్వర్ గౌడ్ చెట్లపల్లి సత్యనారాయణ గౌడ్ నరేందర్ గౌడ్ ఎనుగందుల శ్రీనివాస్ గౌడ్ అన్నం అనిల్ రాజా గౌడ్ జుంగుల మారుతి గౌడ్ ఏపూరి శ్రీనివాస్ గౌడ్ గొల్లపల్లి శ్రీనివాస్ గౌడ్ సాయిరాం బుద్ధం శరత్ గుగ్గిళ్ళ సురేష్ సత్యనారాయణ పొన్నం శ్రీనివాస్ గౌడ్ వన్నెల శ్రీనివాస్ నియోజకవర్గ గ్రామ గ్రామ సంఘ అధ్యక్షులు సభ్యులు గీతా కార్మికులు పాల్గొన్నారు.

సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను సందర్శించిన ఎస్పీ సన్ ప్రీత్ సింగ్



ఇబ్రహీంపట్నం నవంబర్ 22 (ప్రజా మంటలు) : వారం రోజుల్లో జరగనున్న తెలంగాణ రాష్ట్ర సాధారణ అసెంబ్లీ ఎలక్షన్స్ 2023 సన్నద్ధతలో భాగంగా జగిత్యాల ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ ఐపీఎస్ ఇబ్రహీంపట్నం జిల్లా ప్రజా పరిషత్ హై స్కూల్ మరియు వర్షకొండ జిల్లా ప్రజా పరిషత్ హై స్కూల్ లలోని సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను సందర్శించారు. పోలింగ్ రోజున తీసుకోవాల్సిన అన్ని జాగ్రత్తలు గురించి వివరించడం జరిగింది. గ్రామస్తులతో మాట్లాడుతూ అందరూ ఓటు హక్కును వినియోగించుకోవాలని, ఎలాంటి ప్రలోభాలకు గురికాకుండా స్వేచ్ఛాయుత వాతావరణంలో ఓటును వేయాలని సూచించారు. అంతకుముందు ఇబ్రహీం పట్నం పోలీస్ స్టేషన్ ని సందర్శించి పోలీస్ స్టేషన్ పరిసరాలను గమనించి, అలాగే మండలం లో ఉన్న లా అండ్ ఆర్డర్ పరిస్థితిని మరియు రానున్న అసెంబ్లీ ఎలక్షన్స్ దృష్ట్యా పోలీస్ స్టేషన్ లెవెల్ లో తీసుకున్న ఎన్నికల సన్నద్ధతను గురించి అడిగి తెలుసుకున్నారు. పోలింగ్ రోజున తీసుకోవాల్సినలి అన్ని జాగ్రత్తల గురించి వివరించారు. మెట్పల్లి ఎస్ ది పి వో వి.రవీంద్రారెడ్డి, సి ఐ కె. లక్ష్మీనారాయణ ఎస్సై లు ఉమాసాగర్, చిరంజీవి వెంట ఉన్నారు.

బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థిని ఓటు అడిగిన బీజేపీ అభ్యర్థి



సనత్ నగర్, నవంబర్ 22 (ప్రజామంటలు) : ఆయన బీఆర్ఎస్ పార్టీకి చెందిన ప్రస్తుత ఎమ్మెల్యే, పైగా ఇప్పుడు పోటీలో ఉన్నారు. ఆయన నివాసం ఉంటున్న మరో నియోజక వర్గం నుంచి బీజేపీ నుంచి పోటీ చేస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థి ఆయన నివాసానికి వెళ్ళి కమలం గుర్తుకు ఓటు వేయమని అభ్యర్థించిన ఎన్నికల చి(సి)త్రం ఇది..సికింద్రాబాద్ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ అభ్యర్థి తీగుళ్ళ పద్మారావుగౌడ్ నివాసం ఉంటున్న సనత్ నగర్నియోజకవర్గ పరిధిలోని టకారబస్తీలో బుధవారం బీజేపీ అభ్యర్థి మర్రి శశిధర్ రెడ్డి ప్రచారం నిర్వహించారు. ఈక్రమంలో బీఆర్ఎస్ ఎమ్మెల్యే పద్మారావుగౌడ్ ఇంటికి వెళ్ళిన మర్రి శశిధర్ రెడ్డి ఆయనను కలసి , తనకు ఓటు వేయాల్సిందిగా అభ్యర్థించారు. ఆయన వెంట మోండా మార్కెట్ కార్పొరేటర్ కొంతం దీపిక, నాయకులు దయానంద్ ఉన్నారు.

అప్పుల బాధ భరించలేక ఆత్మహత్య చేసుకున్న యువకుడు



ఇబ్రహీంపట్నం నవంబర్ 22 (ప్రజా మంటలు) : కోమటి కొండాపూర్ గ్రామానికి చెందిన 30 సంవత్సరాల రాయిడి గంగారెడ్డి అప్పులబాధ్యతో ఆత్మహత్య చేసుకొన్నట్లు పోలీసులు తెలిపారు. అతడు బ్రతుకుతెరువు నిమిత్తం సౌదీ అరేబియా వెళ్ళిన గంగారెడ్డి, ఆరోగ్యం బాగా లేనందున మూడు నెలల క్రితం ఇంటికి తిరిగి వచ్చాడని, అయితే సౌదీ వెళ్ళుటకు చేసిన అప్పులు తీరకపోవడం వల్ల మరియు ఇంటిదగ్గర ఆయన అప్పులు తీరకపోవడం వల్ల ఏ విధంగా అప్పులు కట్టాలని ప్రతిరోజు తన తల్లిదండ్రులతో చెప్పుకొని బాధపడేవాడు అప్పులు ఏ విధంగా తీర్చాలి అని మానసికంగా బాధపడేవాడని తెలిపారు. ఈనెల 18 వ తేదీన గంగారెడ్డి ఏదో పురుగుల మందు తాగి కింద పడిపోగా, దారిన పోయే %జ%ఆరు చూసి, అతన్ని మెట్పల్లిలోని లక్ష్మీనివాస ఆసుపత్రికి తరలించగా పరిస్థితి విషమంగా ఉన్నందున మెరుగైన చికిత్స నిమిత్తం కరీంనగర్లోని చలిమేడ ఆనందరావు హాస్పిటల్ కి తరలించగా అక్కడ చికిత్స పొందుతూ బుదవారం రోజున ఉదయం 11 గంటల సమయంలో చనిపోయినట్టు తెలుస్తుంది. తండ్రి రాయిడి పెద్ద రాజేశ్వర్ దరఖాస్తు ఇవ్వగా ఇబ్రహీంపట్నం ఎస్ఐ ఉమాసాగర్ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు ప్రారంభించారు.

24 న హుస్నాబాద్ కు ప్రియాంక గాంధీ



హుస్నాబాద్ 22 నవంబర్ (ప్రజా మంటలు)

కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకురాలు ప్రియాంక గాంధీ హుస్నాబాద్ నియోజక వర్గ కేంద్రానికి విచ్చేయనున్నట్లు కాంగ్రెస్ పార్టీ నాయకులు తెలిపారు. హుస్నాబాద్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఏఐసిసి సెక్రటరీ,, పార్లమెంటు పరిశీలకులు క్రిస్టోఫర్ తిలక్ కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి పాల్గొనీ మాట్లాడారు. 24 న మధ్యాహ్నం 1 గం.కు విచ్చేస్తుందని తెలిపారు. ఆమె తో పాటుగా పలువురు కాంగ్రెస్ పార్టీ జాతీయ, రాష్ట్ర నాయకులు పాల్గొననున్నారనీ చెప్పారు. హుస్నాబాద్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి, మాజీ ఎంపి పొన్నం ప్రభాకర్ తరపున ప్రచార కార్యక్రమంలో భాగంగా హుస్నాబాద్ నిర్వహించ బోయే ప్రియాంక గాంధీ సభను పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొని, విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశం లో అసెంబ్లి ఇంచార్జి గోపీ నాథ్ పలని అప్పన్, ఏఐసిసి నాయకులు సెల్వ కుమార్, రాష్ట్ర అధికార ప్రతినిధి మెన్నేని రోహిత్ రావు, టౌన్ కౌన్సిలర్ చిత్తారి పద్మ, హుస్నాబాద్ మండల అధ్యక్షులు బంక చందు, చిగురు మామిడి మండల అధ్యక్షులు కంది తిరుపతి రెడ్డి, కోహెడ మండల అధ్యక్షులు మంద ధర్మయ్య, అక్కన్న పేట్ మండల అధ్యక్షులు జంగపల్లి ఆయిలయ్య, బూర్గు కిష్ట స్వామి, బందేల బాల కిషన్, యాదవ రెడ్డి, బోయిని నరేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ అభ్యర్థి జువ్వాడి నర్సింగ్ రావు ప్రచారం



మెట్ పల్లి నవంబర్ 22 (ప్రజా మంటలు) : మెట్ పల్లి పట్టణంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మెట్ పల్లి పట్టణంలో 15 వ వార్డ్ చావడి 21వార్డ్ పూజిత ఛానల్ 8వ వార్డ్ క్లబ్ ఏరియ 7వ వార్డ్ పొట్టి శ్రీరాములు ఏరియా కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి జువ్వాడి నర్సింగ్ రావు ప్రచారం చేశారు. ఇందులో భాగంగా కాంగ్రెస్ నాయకులు కొమిరెడ్డి కరం ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు . కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి జువ్వాడి నరసింహారావు మాట్లాడుతూ ఇక్కడ నాలుగు సార్లు గెలుపొందిన ఎమ్మెల్యే చేసిన అభివృద్ధి లేదు కానీ నేనే చేశాను అంటాడు కరోనాలో సేవ చేశాను అంటున్నా వీరు ఏం చేశారో ప్రజలకు చెప్పాలని చేసింది ఏమీ లేదని కొమిరెడ్డి హాయంలోనే మున్సిపాలిటీ అయ్యిందని అత్యధిక నిధులు తెచ్చారని దానిని మేమే తెచ్చాము అన్నట్టుగా ఉందని నాలుగు సార్లు గెలిచిన ఎమ్మెల్యే మరోసారి కొడుకును తర్వాత మనమని కూడా ఎమ్మెల్యేగా కోరుట్ల నియోజకవర్గం కుటుంబ పాలనగా గెలిపించాలని అంటున్నారని దీని ప్రజలు గ్రహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కొమిరెడ్డి కరం పట్టణ అధ్యక్షులు జెట్టి లింగం కౌన్సిలర్స్ యమ రాజయ్య ఎండి షాకీర్ నర్సాగౌడ్ తుమ్మల పెళ్లి రాంప్రసాద్ ప్రేమ్ జెట్టి లక్ష్మణ్ ఎర్రోళ్ల హనుమాన్లు సంతోష్ రెడ్డి రైస్ తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

PRINTED AND PUBLISHED BY V.NARSINGAM, ON BEHALF OF CH.V. PRABHAKAR RAO AND PRINTED AT SRI SHARADHA OFFSET PRINTERS. H.NO.9-14/8/3, BUGGARAM VILLAGE AND MANDAL, BUGGARAM GRAMAPANCHAYATH- 505454, JAGTIAL DISTRICT, TELANGANA STATE.. PUBLISHED AT 6-6-206,PADMA NAGAR, JAGTIAL - 505327, JAGTIAL DISTRICT, TELANGANA STATE. EDITOR : CH V. PRABHAKAR RAO, RNI T.C. TELTEL 2021/81092, PHONE : 9391533339 EMAIL: prajamantalu@gmail.com